జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం, 23 మార్చి 2025 | సంపుటి: 18 | సంచిక: 15 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఫాల్గుణ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:20 AM , సూర్యాస్తమయం : 06:31 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## తయారీ రంగం పూర్తిగా నిర్వీర్యం

- మేకిన్ ఇండియాతో ఊదరగొట్టిన మోడీ
- ఎక్స్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శలు

న్యూఢిల్లీ,మార్చి22(ప్రజాజ్యోతి: మేక్ ఇన్ ఇండియా పథకం కేవలం పబ్లిసిటీ కోసమేనని మోడీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్

మిగతా12లో..

## హిందీ రచయిత వికె శుక్లాకు జ్ఞానపీఠ్

### తొలిసారి ఛత్తీస్‌ఘడ్ రచయితకు అవార్డు

న్యూఢిల్లీ,మార్చి22(ప్రజాజ్యోతి: ప్రముఖ హిందీ రచయిత వినోద్ కుమార్ శుక్లాకు శనివారం భారతదేశపు అత్యున్నత సాహిత్య గౌరవం జ్ఞానపీఠ్ అవార్డుకు ఎంపికయ్యారు. 59వ జ్ఞానపీఠ్ అవార్డు శుక్లాని

మిగతా 2లో..



## స్టాలింగ్ మీటింగ్‌లో పాల్గొన్న అందరికీ అవినీతి చరిత్ర

### బీజేపీ అధ్యక్షుడి రేసులో నేను లేను : బండిసంజయ్

హైదరాబాద్,మార్చి22(ప్రజాజ్యోతి): స్టాలిన్ మీటింగ్‌లో అందరూ దొంగలేనని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ అంటూ గత కొద్దిరోజులుగా ప్రచారం జోరుగా సాగుతున్న క్రమంలో 'నేను రాష్ట్ర అధ్యక్ష రేసులో లేను, నాకే రావాలని కోరుకోవడం లేదు' అని తేల్చి చెప్పేశారు. అలాగే సోషల్ మీడియా, మీడియాలో వచ్చే పేర్లపై, ప్రచారం చేసుకునే నేతలపై అధిష్టానం సీరియస్‌గా ఉందని వెల్లడించారు. డీలిమిటేషన్ పై చెన్నైలో తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన జరుగుతున్న దక్షిణాది



మిగతా 12లో..

# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

## సీట్లు తగ్గితే మన వాయిస్ కూడా తగ్గుతుంది

- మన అభిప్రాయ వ్యక్తీకరణ బలం కోల్పోతాం
- సొంత దేశంలోనే అధికారం కోల్పోయిన పౌరులమవుతాం
- డీలిమిటేషన్‌పై చర్చలో తమిళనాడు సీఎం స్టాలిన్
- కేంద్రం దక్షిణదిని దెబ్బతీసే కుట్ర
- ఆమోదయోగ్యం కాని డీలిమిటేషన్ వద్దు
- సీట్ల పెంపు లేకుండా డీలిమిటేషన్ చేయాలి
- ఆర్థికంగానూ దక్షిణాదికి కేంద్రం మొండిచేయి
- చెన్నై సమావేశంలో సీఎం రేవంత్ విమర్శలు
- మందబలంతో ప్రజాస్వామ్యాన్ని నడపలేరు
- డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం
- కావాలనే కేంద్రం దక్షిణాది రాష్ట్రాలపై తీవ్ర వివక్ష
- చెన్నై సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్



**జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుందని తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్ ఆరోపించారు. సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం శనివారం ప్రారంభమైంది. ఇందులో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడారు. డీలిమిటేషన్‌పై ఈ అఖిలపక్ష భేటీ చరిత్రాత్మకంగా నిలిచిపోతుందని స్టాలిన్ అన్నారు. ప్రస్తుతం ఉన్న జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదు. దీన్ని మనమంతా వ్యతిరేకించాలని సూచించారు. పార్లమెంట్‌లో మన ప్రాతినిధ్యం పడిపోతే.. అభిప్రాయాలను వ్యక్తీకరించే బలం తగ్గుతుందని గుర్తించాలని అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల కోసం మనం పోరాటం చేయాల్సి వస్తుంది. మన సమ్మతితో సంబంధం లేకుండానే చట్టాలు రూపొందుతాయి. ఆ నిర్ణయాలు మన ప్రజలపై ప్రభావం చూపుతాయి. విద్యార్థులు అవకాశాలు కోల్పోవాల్సి వస్తుంది. రైతులకు మద్దతు కొరవడుతుంది. మన సంప్రదాయాలు, వృద్ధి ప్రమాదంలో పడతాయి. సామాజిక న్యాయం దెబ్బతింటుంది. ఈ పరిణామాలన్నింటితో మన సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని స్టాలిన్ వ్యాఖ్యానించారు.**

చెన్నై,మార్చి22(ప్రజాజ్యోతి): తమ నిరసన పునర్విభజనకు వ్యతిరేకంగా కాదని స్టాలిన్ ఈ సందర్భంగా వెల్లడించారు. న్యాయ బద్ధంగా, పారదర్శంగా డీలిమిటేషన్ చేయాలనే తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందు తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. జనాభా పెరుగుదలను అరికట్టేందుకు కొన్ని దశాబ్దాలుగా పలు దక్షిణాది రాష్ట్రాలు కీలక చర్యలు చేపడుతున్నాయని అన్నారు. ఇందుకోసం అనేక విధానాలు కూడా తీసుకొచ్చాం. కానీ, కొన్ని రాష్ట్రాల్లో మాత్రం జనాభా వృద్ధి విపరీతంగా ఉంది. జనాభా నియంత్రణపై మన చర్యలకు ఎలాంటి రివార్డ్ లభించ లేదు సరికదా.. ఇప్పుడు రాజకీయ ప్రాతినిధ్యం కోల్పోయే ప్రమాదంలో పడ్డామని అన్నారు. ఈ సమావేశంలో తమిళనాడు, ఏపీ, తెలంగాణ, కర్నాటక, కేరళ, పంజాబ్, ఒడిశా రాష్ట్రాలకు సంబంధించిన నేతలంతా హాజరయ్యారు. తెలంగాణ కాంగ్రెస్ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, బిఆర్ఎస్ తరపున కేటీఆర్, మాజీ ఎంపీ వినోద్, రాజ్యసభ ఎంపీలు పాల్గొన్నారు. ఇక కేరళ నుంచి ముఖ్యమంత్రి విజయన్, పంజాబ్ నుంచి ముఖ్యమంత్రి భగవంత్ మాన్, కర్ణాటక నుంచి డిప్యూటీ సీఎం డీకే.శివకుమార్ హాజరయ్యారు. ఏపీ నుంచి పార్టీల ప్రతినిధులు ఈ సమావేశానికి డుమ్మా కొట్టారు. అలాగే బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కూడా గైర్హాజరయ్యారు. డీలిమిటేషన్.. ఇప్పుడు

మిగతా 2లో..

## రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

### నిధులకు కొరత లేదన్న డిప్యూటీ సీఎం రంజాన్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశం



హైదరాబాద్,మార్చి22(ప్రజాజ్యోతి: దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని డిప్యూటీ– సీఎం తెలిపారు. లా అండ్ ఆర్డర్, ఎలక్ట్రిసిటీ–, మంచినీరు వాటి అంశాలు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. ఏర్పాట్లలో ఎలాంటి

మిగతా 12లో..

## మెట్రోరైల్ సమయం పొడిగింపు

### ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా నిర్ణయం

హైదరాబాద్,మార్చి22(ప్రజాజ్యోతి): హైదరాబాద్ మెట్రో రైలులో ప్రయాణించే పాసింజర్స్‌కు సమయాన్ని పొడిగిస్తూ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు లాస్ట్ మెట్రో రైలు నైట్ 11 గంటలకు బయలుదేరి 12 గంటలకు గమ్యస్థానానికి రీచ్ అవుతుంది. ఇకపై చివరి మెట్రో రైలు 12 గంటల 15 నిమిషాలకు

మిగతా 12లో..

## తెలంగాణలో మళ్లీ అధికారం బీఆర్ఎస్‌దే

### ఒంటరిగానే పోటీచేసి గెలుస్తాం

- ఏపీలో కూటమి వల్లనే బాబు విజయం
- కోరుకంటి చందర్ బృందంతో కేసీఆర్
- చందర్ యాత్ర అభినందనీయం
- గోదావరి గోసకు ఎమ్మెల్సీ కవిత సంఘీభావం

గజ్వేల్,మార్చి22(ప్రజాజ్యోతి: రాబోయే రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్ఎస్‌దే అని పార్టీ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు . 'గోదావరి కన్నీటి గోస' పేరుతో గోదావరి నది నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర నిర్వహించి.. శనివారం మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో కోరుకంటి చందర్ పాదయాత్ర

మిగతా 2లో..



## మంత్రి కోమటిరెడ్డిపై బీఆర్ఎస్ హక్కుల నోటీస్

హైదరాబాద్,మార్చి22(ప్రజాజ్యోతి: తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రిగా ఉండి అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నాడని

మిగతా 12లో..

## అమెరికా చట్టాలకు కట్టుబడి ఉండండి

### విద్యార్థులకు భారత ప్రభుత్వం సూచన

న్యూఢిల్లీ,మార్చి22(ప్రజాజ్యోతి): రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న విషయం తెలిసిందే. ఎలాంటి అనుమానాలు వచ్చినా దేశం నుంచి బహిష్కరిస్తున్నారు. హమాస్‌తో సంబంధాలు ఉన్నాయన్న అనుమానంతో ఇటీ-వలే భారతీయ పరిశోధకుడు బాదర్ ఖాన్ సూరిపై

మిగతా 12లో..


అక్షరానికి సామాజిక ప్రయోజనం కలిగించే

పాత్రికేయ వృత్తిలో

చేరాలనుకుంటున్నారా?

సమాజాభివృద్ధి పట్ల ఆకాంక్ష, భాష మీద పట్టు మీకు ఉంటే ఈ ప్రకటన కచ్చితంగా మీ కోసమే



ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను

జాతీయ తెలుగు దిన పత్రిక ప్రజాజ్యోతి ప్రతి అక్షరం ప్రజల కోసం

సంప్రదించండి

9440231967

7989694528

# సంపాదకీయం

## ఇంధన విధానంపై సమీక్షించాలి!

కరోనా తరవాత సొంత వాహనాల వాడుకం పెరిగింది. బ్యాంకులు సులువుగా రుణాలు ఇవ్వడంతో పాటు, వాహనం అన్నది వ్యక్తిగత అవసరంగా మారడంతో ఇప్పుడు ప్రతి ఒక్కరూ టూవీలర్, ఫోర్ వీలర్లను కొనుగోలు చేస్తున్నారు. ఉన్నంతలో తమ ఖర్చులను తగ్గించి ఇందుకు సాహిస్తున్నారు. ఈ క్రమంలో మధ్యతరగతి వారిపై వాహన, పెట్రో,డీజిల్ ఖర్చులు అదనం అవుతున్నాయి. అదే క్రమంలో రిజిస్ట్రేషన్ ధరలు ఇతరత్రా ఖర్చులు పెరుగుతున్నాయి. నిజానికి ప్రభుత్వం సొంతంగా ఇళ్లు కొనుక్కోవాలనుకునే వారికి, కట్టుకునే వారికి అనుగుణంగా రుణాలు ఇచ్చేలా నిబంధనలు సడలించాలి. వాహనాలు, ఇంటి రుణాలపై వడ్డీలు, రిజిస్ట్రేషన్లు తగ్గించాలి. ఇది ఓరకంగా ప్రోత్సాహకరంగానూ ఉంటుంది. వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. అలాగే పెట్రో,డీజిల్ ధరలు కూఆ అందుబాటులోకి రావాలి. పెట్రో ధరలకే ఇవి వాహనాలు అందుబాటులోకి వస్ఆయిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ చేసిన వ్యాఖ్యలు కొంత ఉత్సాహాన్ని ఇచ్చేదే. అయితే దేశీయంగా ఇందన రంగాన్ని ప్రోత్సహించాల్సి ఉంది. సోలార్ పవర్ పెద్ద ఎత్తున అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలి. దీంతో విద్యుత్ ఖర్చులు, ఇంధన ఖర్చులు తగ్గుతాయి. బయోడీజిల్ ఉత్పత్తికి అవసరమైన కానుగ చెట్ల పెంపకం అంటూ దివంతగ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎంగా ఉన్న సమయంలో హడావిడి జరిగింది. కానుగ చెట్ల పెంపకానికి ప్రోత్సాహకాలు ఇచ్చారు. అయితే ఆ తరవాత ఏమయ్యిందో ఏమో గానీ దీని ఊసేలేకుండా పోయింది. ప్రత్యామ్నాయ ఇంధన వనరుల గురించి పరిశోధనలు ఏ మేరకు జరుగుతున్నాయో కానీ.. ఇంధన వనరుల కోసం మనం విదేశాలపై ఆధారపడుతున్నాం. లాటిన్ అమెరికా దేశం భారీ పరిమాణంలో చెరకు దిగుబడులను సాధిస్తోంది. ఆ చెరుకు నుంచి నేరుగా బయోడీజిల్‌ను ఉత్పత్తి చేస్తోంది. నేల, నీరు అపారంగా ఉన్న కారణంగా, ఆహార భద్రతపై ఎటువంటి ప్రభావం లేకుండా ఆ సహజ వనరులలో గణనీయమైన భాగాన్ని బయోడీజిల్ ఉత్పత్తికి వినియోగించుకునే వెసులుబాటును పరిశీలించాలి. ఆహారోత్పత్తికి భంగం వాటిల్ల కుండా.. బయోడీజిల్ ఉత్పత్తికి నిరుపయెగంగా ఉన్న భూముల ను వినియోగిస్తే ఫలితం ఉంటంది. బయోడీజిల్ ఉత్పత్తికి చెరుకును మరింతగా ఉత్పత్తి చేయడం వల్ల అధికాదాయం లభిస్తుంది. ఇకపోతే చక్కెర ఉత్పత్తికి వినియోగించుకున్న అనంతరం మిగిలే చెరుకు పిప్పిని విద్యుదుత్పత్తికి వినియోగించు కోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వరి, గోధుమ పంటల సాగుతో కూడా మనకు ఎండుగడ్డి అపారంగా సమకూరుతుంది. దానిని పశుగ్రాసంగా మాత్రమే కాకుండా విద్యుదుత్పత్తికి కూడా బాగా వినియోగించు కోవచ్చు. అలాగే కాగితాల తయారీ మొదలైన ఇతర ప్రయోజనాలు కూడా ఎండుగడ్డితో సమకూరుతాయి. కనుక వివిధ ఉపయోగాలు ఉన్న కారణంగా ఎండుగడ్డిని ఉత్పత్తి చేసుకోవడమే మనకు అనేక విధాలుగా లాభకరమైన వ్యవహారం. ప్రస్తుత ఇంధన సంక్షోభ సమయంలో మనం పలురకాల ప్రత్యామ్నాయాలను ఆలోచనచేయాలి. సమస్యను అధిగమించేందుకు ఇంధన వినియోగాన్ని మరింతగా తగ్గించే విషయమై ప్రభుత్వం దృష్టిపెట్టాలి. సంపన్నులు, సామాన్యులను అందుకు అనుగుణంగా ప్రోత్సహించాలి. దీంతో పర్యావరణం కూడా పరిరక్షించుకోగలం. మన అవసరాల మేరకు...మనకున్న భూమిని,నీటిని ఉపయోగించు కుని ఉత్పత్తులు పెంచుకోకుంటే భవిష్యత్‌లో ఇంతకన్నా దుర్భర పరిస్థితులను ఎదుర్కోవాల్సి రావచ్చు. బయోడీజిల్ ఉత్పత్తికి భారీ పరిమాణంలో నీరు అవసర మవుతుందన్న వాదనా ఉంది. ఒక హెక్టారు భూమిలో చెరకుసాగుకు, గోధుమసాగు కంటే 20రెట్లు అధికంగా నీరు అవసరమవుతుంది. మరి మన జలవనరులు ఇప్పటికే బాగా తగ్గిపోతున్నాయి. ముఖ్యంగా దేశవ్యాప్తంగా భూగర్భ జలాలు ఏయేటి కాయేడు తగ్గిపోతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో చెరుకు సాగుకు మరింతగా భూగర్భ జలాలలను వాడు కుంటే భూగర్భ జలమట్టం మరింతగా పడిపోతుందన్న వాదనా ఉంది. ఈ పరిస్థితి తప్పకుండా మన ఆహార భద్రతకు ముప్పుగా పరిణమిస్తుందని కొందరు హెచ్చరిస్తున్నారు. జీవ ఇంధనాలను ప్రోత్సహించడం అవసరమన్న ఆలోచనచేయడం లేదు. ఇక తాజా పరిస్థితులను పరిశీలిస్తే ఉక్రెయిన్‌లో యుద్ధం ఇంధన చమురు ధర పెరుగుదలకు దారితీసింది. యుద్ధం కొనసాగిన పక్షంలో చమురు ధరలు మరింతగా పెరిగే ప్రమాదం ఎంతైనా ఉంది. తాజాగా పెరిగిన ధరల తీరు చూస్తుంటే ఈ ధరల మోత ఇక ముందు కూడా ఆగదని స్పష్టం అవుతోంది. ప్రత్యామ్నాయ మార్గాలలో ఇంధన భద్రతను సమకూర్చుకోవల్సిన అగత్యాన్ని హెచ్చరిస్తోంది. ఈ పరిణామాల క్రమంలో దేశంలోని పాలకులు ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి సారించాలి. మూడు ప్రధాన ఇంధన వనరులు చమురు, బొగ్గు, యురేనియం దిగుమతులపై మన ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉంది. జీవ ఇంధనాలను ప్రోత్సహించడం ఒక ప్రత్యామ్నాయ మార్గమని పలువురు సూచిస్తున్నారు. చెరుకు నుంచి, సారహీన నేలల్లో పెరిగే జట్రోఫా మొక్కల విత్తనాల నుంచి జీవ ఇంధనాలను ఉత్పత్తి చేసుకోవచ్చని కూడా అంటున్నారు. సారహీన అంటే చౌడు నేలలను ఉపయోగించు కోవడం ద్వారా జీవ ఇంధనాల ఉత్పత్తిని ఇతోధికంగా పెంచుకోవడం సాధ్యమవుతుంది. అలాగే సోలార్ పవర్‌పై మరింత విస్తృతంగా పరిశోధనలు జరగగాలి. విద్యుత్ ఉత్పత్తిని పెంచుకుని, వాహనాలకు విద్యుత్ వాడకాన్ని ఉపయోగించేలా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. దేశ శ్రేయస్సు దృష్ట్యా మాత్రమే బయోడీజిల్ మొదలైన జీవ ఇంధనాలను ప్రోత్సహించాలి. అందుకు అవసరమైన పరిశోధనలు జరగాలి. దీని ఉత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వాలి.

# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం



మొదటిపేజీ తరువాయి..

దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. ఎక్కడ విన్నా డీలిమిటేషన్ గురించే చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే.స్టాలిన్ సారథ్యంలో డీలిమిటేషన్‌పై చెన్నైలోని ఐటీసీ ఛోళా హోటల్‌లో దక్షిణాది రాష్ట్రాల సీఎంలు, విపక్షనేతలు సమావేశం అయ్యారు. దీంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు వాటిల్లే నష్టంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డీ డీలిమిటేషన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం రూపాయికి రూ.6.06 పొందుతోంది. యూపీకి రూ.2.03, మధ్యప్రదేశ్‌కు రూ.1.73 మేర లభిస్తోందని రేవంత్‌రెడ్డి వివరించారు. ఆర్థికంగా,రాజకీయంగా రాణిస్తున్న రాష్ట్రాలకు రాజకీయ పరిమితులు విఘాతం సృష్టిస్తాయి. డీలిమిటేషన్.. రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానత్వం తీసుకువస్తుంది. పారదర్శకంగా లేని ఈ విధానంపై భాజపాను కట్టడి చేయాల్సి ఉందని హెచ్చరించారు లోక్‌సభ సీట్లు పెంచవద్దు.. రాష్ట్రాల్లో అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలి. 1976లో లోక్‌సభ సీట్లు పెంచకుండానే డీలిమిటేషన్ చేపట్టారు. ప్రధాని మోదీ కూడా లోక్‌సభ సీట్లు పెంచకుండా దీనిని చేపట్టాలని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. చెన్నైలో జరిగిన దక్షిణ భారతదేశ రాష్ట్రాల పార్టీల సమావేశానికి కేటీఆర్ హాజరై మాట్లాడారు. కేసీఆర్ ఆధ్వర్యంలో 14ఏండ్ల పాటు తెలంగాణ ఉద్యమం నడిపించారని గుర్తుచేశారు. 14 సంవత్సరాల అనంతరం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుకున్నామని పేర్కొన్నారు. తమిళనాడు ప్రజలనుంచి అనేక అంశాలు స్ఫూర్తి తీసుకుంటామని తెలిపారు. అస్తిత్వం, హక్కుల కోసం కొట్లాడడంలో తమిళనాడు స్ఫూర్తినిచ్చిందన్నారు. ద్రవిడ ఉద్యమం సమైక్య దేశంలో తమ హక్కులు సాధించడానికి రాష్ట్రాలకు ఒక



అన్నారు. జనాభాప్రాతిపదికన ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గించే ప్రయత్నాలను అడ్డుకోవాల్సి ఉందన్నారు.

పన్నుల రూపంలో కేంద్రానికి రాష్ట్రాలు భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలోనే తిరిగి పొందుతున్నామని పేర్కొన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి రేవంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణలో వేగవంతమైన ఆర్థిక అభివృద్ధిని సాధించాం. జీఎస్‌డీపీ, తలసరి ఆదాయంలోనూ వృద్ధి సాధించాం. తెలంగాణలో సుపరిపాలనతోపాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. పన్నుల రూపంలో కేంద్రానికి భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలో తిరిగి పొందుతున్నాం. రూపాయి చెల్లిస్తే.. తమిళనాడుకు 26 పైసలు తిరిగొస్తున్నాయి. కర్ణాటకకు 16 పైసలు, తెలంగాణకు 42 పైసలు, కేరళకు 49 పైసలు మాత్రమే లభిస్తున్నాయి. కానీ, బిహార్ రేవంత్ కోరారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దీనివల్ల కలిగే విపరిణామాలను చర్చించాల్సి ఉందన్నారు. న్యాయబద్ధం కానీ డీలిమిటేషన్ పై మనం బీజేపీని అడ్డుకోవాలి.. ఇది రాజకీయ అసమానతలకు దారి తీస్తుంది.. వాజ్ పేయి కూడా లోక్ సభ సీట్లు- పెంచకుండానే డీలిమిటేషన్ చేశారు.. నరేంద్ర మోడీ కూడా అదే పని చేయాలి.. లోక్ సభ సీట్లు పెంచకూడదు.. జనాభా ప్రతిపదికన నియోజకవర్గ పునర్విభజన దక్షిణాది అంగీకరించదు.. దక్షిణాదిలో కుటుంబ నియంత్రణను సమర్థంగా అమలు చేశామని అన్నారు.ఉత్తరాది రాష్ట్రాల్లో కుటుంబ నియంత్రణ అమలు కాలేదు.. ఆర్థిక అభివృద్ధి, జీడీపీ, ఉద్యోగ కల్పనలో దక్షిణాది ముందుంది.. దేశానికి దక్షిణాది ఇచ్చేది ఎక్కువ.. మనకు తిరిగి వచ్చేది తక్కువ..డీలిమిటేషన్ రాజకీయంగా దక్షిణాదిని పరిమితం చేస్తుంది.. బాగా పని చేసిన మనకు శిక్ష వేస్తారా అని సీఎం రేవంత్ కేంద్రాన్ని ప్రశ్నించారు. కేంద్రం ప్రభుత్వం ఎప్పటి నుంచో కక్షపూరిత ధోరణితో దక్షిణాది రాష్ట్రాలపై అవలంబిస్తుందని దిక్కూచీ లెక్క పని చేస్తుందన్నారు. డీలిమిటేషన్ వల్ల అనేక నష్టాలు, కేంద్ర ప్రభుత్వ వివక్షపూరిత విధానాలతో దక్షిణాది రాష్ట్రాలకు అనేక నష్టాలు కలుగుతాయని స్పష్టంచేశారు. మనమంతా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నా మని, ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. దేశానికి 36 శాతం జీడీపీలో భాగస్వామ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. డీలిమిటేషన్ కేవలం పార్లమెంట్ ప్రాతినిధ్యం తగ్గడమే కాదు.. ఆర్థికపరమైన నిధుల కేటాయింపుల్లో తీవ్రమైన నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. మొదటి నుంచి దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతుందన్నారు. ఎన్డీఏ పాలనలో దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష మరింత పెరిగిందన్నారు. వివక్షను కొనసాగించేందుకు డీలిమిటేషన్ అంశాన్ని ముందుకు తీసుకొస్తుందన్నారు. బుల్లెట్ రైలు వంటి ప్రాజెక్టులను ఉత్తరాదికే పరిమితం చేయడం ఒక ఉదాహరణ అని.. జనాభా దామాషా ప్రకారం డీలిమిటేషన్ జరిగితేనే దేశ సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలుగుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై కేంద్రం కొరడా

### 2400 బ్యాంక్ ఖాతాలు సీజ్‌చేసిన డీజీజీఐ రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసినట్లు వెల్లడి

న్యూఢిల్లీ,మార్చి22(ప్రజాజ్యోతి: ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై కేంద్రం కొరడా ఝుళిపించింది. అక్రమంగా నిర్వహిస్తోన్న 357 వెబ్‌సైట్లను ఆర్థికశాఖ పరిధిలోని డీజీజీఐ బ్లాక్ చేసింది. ఆ గేమింగ్ సంస్థలకు చెందిన 2400 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసి, రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసింది. అలాగే మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌ల పట్ల అప్రమత్తం ఉండాలని, వాటిని ఎవరూ వాడొద్దని డీజీజీఐ హెచ్చరించింది. సంస్థలను నమోదు చేయకుండా, ఆదాయాలను దాచిపెడుతూ జీఎస్టీ ఎగవేతలకు పాల్పడుతోన్న చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లపై చర్యలు తీసుకున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఐటీశాఖ సమన్వయంతో 357 వెబ్‌సైట్‌లను బ్లాక్ చేశామని తెలిపింది. వీటితో పాటు బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌కు పాల్పడుతోన్న సుమారు 700 సంస్థలపై నిఘా ఉంచింది. దేశం వెలుపల ఈ తరహా సంస్థలు నడుపుతోన్న పలువురు భారతీయులపై డీజీజీఐ మరో ఆపరేషన్ చేపట్టింది. వారికి చెందిన 166 ఖాతాలను బ్లాక్ చేసింది. అలాగే ముగ్గురిని అదుపులోకి తీసుకుంది.

సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో పాటు బాలీవుడ్ సెలబ్రిటీలు, క్రికెటర్లు ఈ సంస్థల ప్రచారంలో పాల్గొంటున్నారని గుర్తించామని తెలియచేసింది. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ.. వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించింది. ఆ ప్లాట్‌ఫామ్‌లు వ్యక్తుల ఆర్థిక భద్రతను దెబ్బతీయవచ్చు. దేశ భద్రతను దెబ్బతీసే కార్యకలాపాలకు అవి పరోక్షంగా మద్దతు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని ఆర్థిక శాఖ హెచ్చరించింది.

## హిందీ రచయిత వికె శుక్లాకు జ్ఞానపీఠ్

మొదటిపేజీ తరువాయి..

వరించింది. ఛత్తీస్‌గఢ్ నుంచి తొలిసారిగా ఈ అవార్డునను అందుకున్న వ్యక్తిగా నిలిచారు. 88 ఏళ్ల శుక్లా కథా రచయిత, కవి, వ్యాసకర్తగా ప్రసిద్ధి చెందారు. ఈ అవార్డును అందుకున్న 12వ హిందీ రచయితగా శుక్లా నిలిచారు. ఈ అవార్డుతో పాటు రూ. 11 లక్షల



నగదు బహుమతి, సరస్వతి కాంస్య విగ్రహం, ప్రశంసా పత్రాన్ని ఇస్తారు. ప్రముఖ కథకురాలు, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత ప్రతిభా రే అధ్యక్షతన జరిగిన జ్ఞానపీఠ్ ఎంపిక కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నునంచి ఈ అవార్డు అందుకున్న మొదటి రచయిత వినోద్ కుమార్ శుక్లా. హిందీ సాహిత్యం, సృజనాత్మక, విలక్షణమైన రచనా శైలికి ఆయన చేసిన అత్యుత్తమ కృషికి ఈ గౌరవాన్ని ప్రదానం చేస్తున్నాము' అని కమిటీ- ఓ ప్రకటనలో తెలిపింది. విలక్షణమైన భాషా నిర్మాణం, భావోద్వేగ రచనలకు పేరుగాంచిన శుక్లా 1999లో తన 'దీవార్ మే ఏక్ ఖిర్కీ రహతి థి' పుస్తకానికి సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు. 1961లో స్థాపించబడిన జ్ఞానపీఠ్ అవార్డును మొదట మలయాళ కవి జి. శంకర కురుప్‌కు 1965లో 'ఓడక్కుళల్' అనే కవితా సంకలనం కోసం ఇచ్చారు.

## తయారీ రంగం పూర్తిగా నిర్వీర్యం

మొదటిపేజీ తరువాయి..


అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. భారత్‌ని ప్రపంచ తయారీ కేంద్రంగా మారుస్తామన్న హామీ బిజెపి ఇప్పటికీ నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. '2014లో భారత్‌ని గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తయారుచేస్తానని 10 హామీలిచ్చింది. వాటిల్లో బిజెపి ఏవీ నెరవేర్చలేదు. బిజెపి మేక్ ఇన్ ఇండియా అనే స్కీమ్‌ని డెలివరీ కంటే ప్రచారానికే ప్రాధాన్యతనిస్తుందనడానికి ఒక క్లాసిక్ ఉదాహరణ' అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మోడీ హయాంలోనే భారత్ తయారీ రంగంలో ఉపాధి, తయారీ వాటా మరింత దిగజారిందని ఖర్గే విమర్శించారు. పిఎస్‌యులు అమ్ముడవుతున్నాయి. ఎంఎస్‌ఎంఇలు ఇబ్బందులెదుర్కొంటున్నాయి. అధికార యంత్రాంగంలో అడ్డంకులు నిత్యకృత్యంగా మారాయి. భారతీయ ఎంటర్‌ప్రెన్యూర్స్ విదేశాలకు వెళ్లి అక్కడ కంపెనీలు ఏర్పాటు- చేస్తున్నారు. దీంతో ఎగుమతులు పతనమవుతున్నాయి అని ఖర్గే ఆరోపించారు. గుర్తించిన 14 ప్రభుత్వ రంగాల్ని ప్రయివేటీకరణ చేసిన తర్వాత 12 రంగాలు ముందుకు సాగడంలో విఫలమైన తర్వాత కూడా.. 1.97 లక్షల కోట్ల విలువైన పిఎల్‌ఐ (పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్)ని ప్రయివేటీ-కరణకే ప్రభుత్వం మొగ్గుచూపుతుందా? దీనికి సంబంధించి ఫేజ్ 1 ముగించిందా? గత 50 ఏళ్లలో లేనంతగా భారత్ ఎగుమతుల వాటా ఇప్పుడెందుకు కనిష్టస్థాయికి పడిపోయింది? అని ఖర్గే మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యుపిఎ హయాంలో చరిత్రలో గుర్తుండిపోయే విధంగా భారత్ వేగంగా అభివృద్ధి చెందిదనేది వాస్తవం. నిజమైన ఆత్మనిర్భర్ భారత్ కాంగ్రెస్ హయాంలోనే ఉందని మోడీ గ్రహించొచ్చు అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు మీడియా నివేదికలను కూడా పోస్టుకు జత చేశారు.

# తెలంగాణలో మళ్లీ అధికారం బీఆర్ఎస్‌దే



మొదటిపేజీ తరువాయి..

బృందంతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయి. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. పదేళ్ల తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు వైఫల్యాలను ఎండగట్టాలి అని కేసీఆర్ సూచించారు. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడు కాదు. బలవంతంగా మనల్ని ఆంధ్రాలో కలిపారు. ఈ నేలపై ఎవరు శాశ్వతం కాదు. ఆనాడు మోడీ నా మెడపై కత్తి పెట్టినా.. తెలంగాణ కోసం నేను ఎక్కడ వెనకడుగు వేయలేదు. తెలంగాణ కోసం ఎప్పటికైనా కేసీఆర్‌ల తయారు కావాలన్నారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. గోదావరి గోస పేరుతో గోదావరిఖని నుంచి ఎర్రవెల్లి వరకు పాదయాత్ర చేపట్టిన రామగుండం మాజీ ఎమ్మెల్యే మేడిగడ్డపై దుష్ప్రచారం చేశారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. బ్యారేజీకి పర్రె పట్టిందని కాంగ్రెస్ పార్టీ ఆరోపించడం, ఆ మరుసటి నాడే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్డీఎస్ఏను పంపించడం వంటివి జరిగాయని గుర్తు చేశారు. మరి ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం జరిగి నెల రోజులు గడుస్తున్నా... ఎన్డీఎస్ఏ జెండా ఎత్తుకొని కోరుకంటి చందర్ వచ్చారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీపై పోరాటం చేస్తేనే తెలంగాణ వచ్చిందని, ఇప్పుడు కూడా కాంగ్రెస్‌పై పిడికిలి ఎత్తి పోరాటం చేస్తేనే పొలాలకు నీళ్లు వస్తాయని ఎమ్మెల్సీ కవిత అన్నారు. నీటి కోసం పాదయాత్ర చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి



లేవు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుంది. తెలంగాణ కోసం ఎప్పటి-కై-నా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో పెట్టనున్న రైతుబంధు, కల్యాణ లక్ష్మీ ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే. కాంగ్రెస్ ప్రభుత్వ పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. రామగుండం లో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి. తెలంగాణని ఆనాడు ఇందిరాగాంధీ మోసం చేసింది అని కేసీఆర్ ధ్వజమెత్తారు.తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. పదేళ్ల పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేవని.. ఇప్పుడు రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది భారాస మాత్రమేనని పేర్కొన్నారు. అందరూ ఒక్కో కోరుకంటి చందర్‌కు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంఘీభావం ప్రకటించారు. శనివారం నాడు ప్రజ్ఞాపూర్‌కు చేరుకున్న పాదయాత్ర వద్దకు వచ్చిన కల్వకుంట్ల కవిత గోదావరి గోస పాదయాత్రకు స్వాగతం పలికి ఈ సందర్భంగా కోరుకంటి చందర్‌ను అభినందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ బ్యారేజీ విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి కుట్ర చేశాయని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలు కలిసి వాళ్లు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న కుట్రను ప్రజలు గమనించాలని కోరారు. కాళేశ్వరం నీళ్లు వినియోగించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పొలాలను ఎండబెడుతూ రైతుల నోట్లల్లో మట్టికొడుతున్నదని ధ్వజమెత్తారు. లక్షలది ఎకరాలు ఎండిపోతున్నా సిగ్గులేకుండా కాంగ్రెస్ నాయకులు చూస్తూ కూర్చున్నారు తప్పా రైతుల కష్టాలను చూడడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ కళ్లు తెరిపించడానికి రామగుండం నుంచి చందర్ కృషి అభినందనీయ మని కొనియాడారు. ఒకప్పుడు తలాపున పారేటీ- గోదారి... మన బతుకులు ఎడారి అని పాడుకున్న తెలంగాణను కేసీఆర్ గోదావరి నీటితో చెరువును నింపి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారు. ఎండాకాలంలో కూడా చెరువులు మత్తడి దుంకేలా గోదావరి నీటిని కేసీఆర్ సద్వినియోగం చేశారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించడం వల్లనే గోదావరి జలాలను ప్రతీ ఇంటికి చేరాయని స్పష్టం చేశారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

టెండరు ప్రకటన నం.: 16_DRM_W_HYB_25 dt. 20/03/2025
PUB/0290

భారత రాష్ట్రపతి తరపున, డివిజనల్ రైల్వే మేనేజర్/వర్క్స్, హైదరాబాద్ డివిజన్, **దక్షిణ మధ్య రైల్వే**, సికింద్రాబాద్ వారు కింది పనుల కోసం 14/04/2025 సాయంత్రం 3.00 గంటల వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఓపెన్ టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

టెండర్ నం.: 16_DRM_W_HYB_25
పని పేరు: HYB Div:- KMC, NZB & DAB వద్ద ఉన్న స్టేషన్ ప్రాంగణాలకు దగ్గరగా లేదా కండిషన్ ప్రాతిపదికన ట్యాంకులను మార్చడం.
**సుమారు విలువ (రూ): 1,74,62,820, ఇఎండి (రూ): 2,37,300**

Sr. DEN/Co-ord/
హైదరాబాద్

టెండరు ప్రకటన నం.:.03-GS-SC-II-25-OT Dated 21.03.2025
PUB/0291

భారత రాష్ట్రపతి తరపున CAO/C/RSP/ SCR-ఇంజనీరింగ్/ సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ వారు కింది పనుల కోసం 17.04.2025 సాయంత్రం 3 గంటల వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఓపెన్ టెండర్లను ఆహ్వానిస్తుంది.

టెండర్ నం.: 03-GS-SC-II-25-OT
పని పేరు: దక్షిణ మధ్య రైల్వే మీదుగా హైదరాబాద్ డివిజన్‌లోని సికింద్రాబాద్ - ముద్‌ఖేడ్ సెక్షన్‌లోని వాడియారామ్ మరియు మాసాయిపేట్ స్టేషన్ల మధ్య KM-0/04-06 వద్ద చేగుంట-మెదక్ రోడ్డుపై రెండు లేన్ల ట్రాఫిక్ కోసం LC నంబర్: 228T స్థానంలో Km.555/03-04 వద్ద ప్రతిపాదిత వంతెన నెం.636A (ROB) నిర్మాణం. **ప్రకటించబడిన విలువ (రూ):** : 425230727.20 EMD ((రూ): 2276200.00

డిప్యూటీ చీఫ్ ఇంజినీర్/గతిశక్తి/
హైదరాబాద్
A0369

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్
www.ireps.gov.in లేదా
http://www.scr.indianrailways.gov.in దర్శించండి

## జనహిత అన్నపూర్ణ 322వ సారి అన్నదాన కార్యక్రమం

• పెళ్లిరోజు సందర్భంగా అన్నదానం





బెల్లంపల్లి, మార్చి 22 (ప్రజాజ్యోతి) : జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్న దాన కార్యక్రమం 322వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్య క్షుడు ఆడెపు సతీష్ మాట్లా డుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని నేటికీ 322 వ సారి దాతల కోరిక మేరకు దాత పెద్దనపల్లి, రైల్వే స్టేషన్ వాస్తవ్యులు పొట్ట నాగమణి-శేఖర్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు పొట్ట నాగమణి-శేఖర్ దంపతులు మరియు కుటుంబ సభ్యులు జనహిత సేవా సమితి గౌరవ సలహాదారులు సేవా రత్న మురుకూరి బాలాజీ, కందుల రాజన్న, కార్యవర్గ సభ్యులు సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేరస్థులకు శిక్ష పడితేనే నేరాలు తగ్గుతాయి : పోలీస్ కమిషనర్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 22 (ప్రజా జ్యోతి) : నేరస్థులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుందని, బాధితులకు న్యా యం జరిగే విధంగా కోర్టు కానిస్టేబుళ్లు కృషి చేయాలని అంతే కాకుండా దోషులకు శిక్ష పడడం లో కోర్టు కానిస్టేబుళ్లు బాధ్యతగా వ్యవహరించాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. రామగుండము కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ అధికా రులు, లైజనింగ్ అధికారులతో సీపీ సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈసందర్భంగా సిపి మాట్లా డుతూ నేరస్థులకు శిక్షపడే విధంగా సాక్షులను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగేలా చూడాలని సీపీ సూచించారు. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా మానవత్వం తో మెదలాలి, దోషులకు శిక్ష పడడంలో కోర్టు కానిస్టేబుళ్ల బాధ్యత చాలా కీలకమైదని, నేరస్థులకు వారెంట్స్, సమాన్లు సత్వరమే ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు ప్రాసిక్యూషన్‌కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు తెలియజేయాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు, సూచనలు పాటించాలని, కోర్టులో పెండింగ్‌లో ఉన్న ట్రయల్ కేసులు, వారెంట్లు, సమాన్లు సీసీటీఎన్ఎస్‌లో డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటే బాధితులకు మనపై నమ్మకం పెరుగుతుందన్నారు. ఏదైనా నేరం చేసిన వారికీ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు తప్పకుండా శిక్షపడేలా కృషి చేయాలి అని అన్నారు. కోర్ట్ డ్యూటీ విధుల్లో క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేస్తూ హత్య, హత్య యత్నం, చీటింగ్ కేసు లలో నిందితులకు శిక్షలు పడే విధంగా కృషిచేసిన, లోక్ అదాలత్ కేసులలో ప్రతిభ చూపిన కోర్టు డ్యూటీ ఆఫీసర్స్‌కి సిపి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేయ డం జరిగింది. సమీక్ష సమావేశంలో అదనపు డీసీపీ(అడ్మిన్) రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లా రెడ్డి, లీగల్ సెల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, సీసీఆర్‌బీసీ ఇన్‌స్పెక్టర్ సతీష్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సిసి హరీష్ తో పాటు పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల కోర్టు డ్యూటీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ప్రతి పల్లెలో బీసీ జెండా ఎగురవేస్తాం



మందమర్రి, మార్చి 22 ప్రజాజ్యోతి : మందమర్రి గ్రామ గ్రామాన బీసీల ఉద్యమ పోరాటాన్ని బలోపేతం చేస్తామని, ప్రతి పల్లెలో బీసీ జెండాను ఎగురవేస్తామని బీసీ ఆజాది ఫెడరేషన్ కార్యనిర్వాక అధ్యక్షులు కుడికాల భాస్కర్ పత్రిక సమావేశంలో పేర్కొన్నారు. బీసీ ఆజాది ఫెడరేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా మందమర్రి మండలనికి చెందిన చిదురాల సతీష్‌ను నియమిస్తూనట్లు తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ గ్రామ గ్రామాన బీసీలను సంఘటితం చేస్తూ సంస్థాగతంగా నిర్మాణం చేస్తామని సంస్థాగత నిర్మాణంతో బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని అన్నారు. జనాభాలో 52% శతంకు పైగ ఉన్న బీసీలు విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారని వారిని అభివృద్ధి చేయడమే దేశ అభివృద్ధి అవుతుందని అన్నారు. బీసీలకు విద్య, ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాల్లో జనాభా ప్రాతిపదికన వాటకోసం, చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్ల కోసం, దేశ వ్యాప్త కుల గణన కోసం, బీసీ అట్రాసిటీ చట్టం కోసం నిరంతరం పోరాడుతామని రాజీలేని ఉద్యమాల వలన బీసీల హక్కుల సాధనే తమ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి సాగర్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి జినుకల లక్ష్మణరావు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గజవెల్లి మనోహర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుకమరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వివాదంలో వున్నా అసైన్మెంట్ భూమిని ప్రభుత్వ అధీనంలో తీసుకోవడం జరిగింది

• తాండూర్ తాసిల్దార్ ఇమ్రాన్ ఖాన్



బెల్లంపల్లి,మార్చి 22(ప్రజాజ్యోతి) : జిల్లా కలెక్టర్ మంచిర్యాల ఆదేశానుసారం, తాండూర్ మండలం అచ్చులాపూర్ గ్రామ శివారు లోని సర్వే నంబర్ 1295లోని పూర్తి విస్తీర్ణం 3.00 ఎకరములు వివాదంలో ఉన్న అసైన్మెంట్ స్థలము తహసీల్దార్ తాండూర్ ఆధ్వర్యంలో మండల టీమ్, శాంతి భద్రతలకు విఘాతం కలుగుతున్నందున ప్రభుత్వ ఆదినంలో తీసుకోవడం జరిగింది. వివరాలకు వెళ్తే తాండూర్ మండలం అచ్చులాపూర్ గ్రామ శివారులో పైన పేర్కొన్న స్థలము గతములో లో కేశెట్టి మల్లమ్మ వై ఆఫ్ జానయ్య పేరిట ప్రభుత్వం నుండి అసైన్మెంట్ పట్టా ఇవ్వబడింది. తర్వాత ఇట్టి స్థలం తమదని రత్నం తార వై ఆఫ్ పోశం గ తమదని ఇరువురు తమదని ప్రజావాణి లో దరఖాస్తు చేసినారు. అదేవిధంగా ఇరువురు మొఖ పై గొడవ పడుచు "" శాంతి - భద్రతల "" సమస్య సృష్టిస్తున్నారు. ఇట్టి విషయం లో తహసీల్దార్ తాండూర్ మరియు ఎస్సై తాండూర్ ఆధ్వర్యంలో మండల టీమ్ సర్వే నెంబర్ 1295 ఎ: 3-00 గుం ల మొఖ పై వెళ్లి పరిశీలన చేయగా పైన పేర్కొన్న స్థలము ""ప్రభుత్వ అసైన్మెంట్"" అయినందున ఇట్టి స్థలం ప్రభుత్వ స్వాధీనం లో తీసుకొని తదుపరి ఉత్తర్వులు వచ్చు వరకు ఎవరుకూడా ఇట్టి స్థలం లో వెళ్ళవద్దని ఇరు వర్గాల వారిని వివరించడం జరిగింది. "" అసైన్మెంట్ రూల్స్ ఉల్లాంఘన""జరిగినందున శాంతి-భద్రత ల సమస్య ఎదురు కాకుండా ఇట్టి ఎ: 3-00 గుం లను ప్రభుత్వ స్వదినంలో తీసుకొని తదుపరి చర్యలు గైకొనుటకి రాజస్వ మండలాధికారి( ఆర్డిఓ) బెల్లంపల్లి నివేదిక పంపడం జరిగినది.

## దాబా హోటళ్లపై ఎస్పీ సీరియస్

• దాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకూడదు
• మద్యం సేవించి వాహనాలున డపకూడదు • జాతీయ రహదారిపై రోడ్డు ప్ర మాదాలను నియంత్రించాలి
• ఇచ్చోడా, నేరడిగొండ, సిరికొండ పోలీస్ స్టేషన్లను సందర్శించి న జిల్లా ఎస్పీ
• గంజాయి, మత్తు పదార్థాలను పూర్తిస్థాయిలో అరికట్టాలి
• జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్









ఆదిలాబాద్ బ్యూరో మార్చి 22, (ప్రజా జ్యోతి) : కొత్తగా ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన అ ఖిల్ మహజాన్ ఎస్పీగా జిల్లా లో తనదంటూ ఒక మార్క్ వే సుకుంటున్నారు. జిల్లాలోని అ న్ని పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేస్తూ పోలీసులకు విధి నిర్వహణలో అప్రమత్తం చేస్తున్నారు. విది నిర్వాహణలో పాటించాల్సిన నిబంధనలు, తీసుకోవాలసిన చర్యలు తదిత రాంశాలపై వివ రిస్తున్నారు. జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదాలను పూర్తిగా అరికట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచించా రు. దాబా హోటల్ల నిర్వహణ పై ఒక్కసారిగా ఎస్పీ సీరియస్ అయ్యారు. ఇచ్చోడ, నేర డి గొండా, సిరికొండ మండలాల పోలీస్ స్టేషన్ లను శనివారం సందర్శించిన జిల్లా ఎస్పీ, మొ దటగా సిబ్బంది ద్వారా గౌరవ వందనాన్ని స్వీకరించి, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలిం చారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న వాహనాల పై కేసుల వివరాల ను అడిగి తెలుసు కున్నారు. మండలాల పరిధిలో జాతీయ రహదారి ఉన్నందున ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడు తూ ఎక్కువగా డ్రంక్ అండ్ డ్రై వ్ టెస్ట్ లు నిర్వ హిస్తూ, రోడ్డు ఇంజనీరింగ్ తప్పిదం ఉన్న ప్ర దేశాలలో సైన్ బోర్డులు, రంబు ల్ స్ట్రిప్స్, జిగ్జాగ్ పద్ధతిని ఆవ లంబిస్తూ ప్రమాదాలను అరిక ట్టాలని తెలిపారు. మండలాల పరిధిలో ఎలాంటి మత్తు పదా ర్థాలను, గంజాయి పండించ డం, సేవించడం లాంటివి జర గకుండా పటిష్ట మైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఇ చ్చోడ మండల కేంద్రంలో ఎ లాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతూ అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ముందస్తు మీటింగ్‌లు నిర్వహిస్తూ పర్య వేక్షిస్తుం డాలని తెలిపారు. ముఖ్యంగా రహదారిలో దాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, మద్యం సేవించడం లాంటి వాటిని ఉపేక్షించకుండా నిరంతరం ఆకస్మిక తనిఖీలు నిర్వహి స్తూ అప్రమత్తమై విధులు నిర్వర్తించాలని సూచించారు. ఆది వాసి ప్రజలకు చట్టాలపై అవ గాహన కల్పిస్తూ గంజాయి వల్ల ప్రభుత్వ పథకాలను నష్ట పోతారు అనే విషయాన్ని తెలి య జేస్తూ చైతన్య పరచాలని సూచించారు. ప్రస్తుత సమా జంలో ఉన్న సైబర్ క్రైమ్, చైల్డ్ మ్యారేజ్, యువతకు చదువు పట్ల ఉన్న లబ్ధి పై అవగాహన కల్పించి చైతన్య పరచాలని సూచించారు. స్టేషన్ లో పరిధి లో రికార్డులను ఎప్పటి కప్పు డు నవీకరిస్తూ ఎలాంటి పెండె న్సీ లేకుండా ఉండాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో ఉ ట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐ పీఎస్, ఇచ్చోడ సిఐ భీ మేష్, ఎస్సైలు తిరుపతి, శ్రీకాంత్, శి వరాం ప్రసాద్ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## భ్రూణ హత్యకు పాల్పడిన పి.ఎం.పి డాక్టర్ అరెస్ట్

• అరతకుమించి వైద్యం చేసి బాధితురాలిని అస్వస్థతకు గురి చేసిన పిఎంపి
• గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు, విచారణ • ఐదు నెలల గర్భస్థ శిశువుల భ్రూంతో కేసు వెలుగులోకి




ఆదిలాబాద్ బ్యూరో మార్చి 22, (ప్రజా జ్యోతి) : హద్దులు మీరి ప్రవర్తిస్తున్న ఆ ర్. ఎం.పి, పిఎంపి డాక్టర్ల పై ఇక పోలీసులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఉమ్మడి ఆది లాబాద్ జిల్లాలో గత కొంత కాలం నుంచి భ్రూణ హత్యలు పెరిగిపోతున్నాయి. ఈ నేప థ్యంలో, ఈ బ్రూనా హత్యల వెనుక ఆర్ఎంపీ, పిఎం పి డాక్టర్ల పాత్ర కీలకంగా మార డంతో పోలీసులు అటువైపు దృష్టిసారించారు. ఇటీవల గుడిహత్నూర్ మండలంలోని ఓ గ్రామీణ ప్రాంతంలో ఐదు నెలల పసికందును గర్భంలోనే మా త్ర లతోహత్య చేసి పడేసిన ఘ టనపై పోలీసులు సీరియస్ గా తీసుకొని విచారణ చేపట్టి విజ యం సాధించారు. ఓ ఆర్ ఎం పీ, పిఎంపి డాక్టర్ చేసిన ఈ భ్రూణ హత్యను వెలుగులోకి తెచ్చారు. గుడిహత్నూర్ మండలానికి సంబంధించిన ఒక బాధితురాలు ఐదు నెలలగ ర్భవతిగా ఉన్నప్పుడు తన ఆ రతకు మించి వైద్యం అందించి బాధితురాలని అస్వస్థతకు గు రికావడానికి కారణమైన పిఎం పీ డాక్టర్ సూర్యవంశీ దిలీప్ %రీ/ళి% శేషారావు, గుడిహత్నూర్ ను శనివారం మెడికల్ కౌన్సిల్ ద్వారా సరైన నిర్ధారణ చేసు కొని గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశా రు. అంతేకాదు ఆ ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్ ని అరెస్టు చేయ దం జరిగిందని ఉట్నూర్ ఎ ఎ స్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ తెలి పారు. బాధితురాలికి గర్భం దా ల్చిన ఐదునెలల సమయంలో గర్భం పోవడానికి కావలసిన మాత్రలు (టాబ్లెట్ లను) ను చట్ట వ్యతిరేకంగా ఇ చ్చినందు కుగాను డాక్టర్ పై ఎంపీపీ ఆక్ట్ తో కేసు నమోదు చేయడం జ రిగిందని తెలిపారు. డాక్టర్ ను శనివారం అరెస్టు చేయడం జరి గిందని తెలిపారు. జిల్లా వైద్య శాఖ వారు అందించిన సమా చారం మేరకు డాక్టర్ కు అరత లేదని తెలిసిన వెంటనే డాక్టర్ పై కేసు నమోదు చేయడం జరి గిందని తెలిపారు. అదేవిధంగా ఇలాంటి చట్టవ్యతిరేక చర్యల కు పాల్పడే వారిపై నిఘా ఏర్పాటు చేసి ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అవినీతికి పాల్పడుతున్న జైనథ్ మార్కెట్ చైర్మన్‌ను సస్పెండ్ చేయాలి

జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన బిఆర్ ఎస్ పార్టీ నాయకులు





ఆదిలాబాద్ బ్యూరో మార్చి 22, (ప్రజా జ్యోతి) : నీకు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న జైనథ్ మార్కె ట్ కమిటీ చైర్మన్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభు త్వంలో రైతు సంక్షేమమే ల క్ష్యంగా పనిచేయడమే తప్ప, అవినీతికి పాల్పడ్డ దాఖలు లేకుండా కట్టుదిట్టమైన చర్య లు తీసుకోవడం జరిగిందని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు లకు తీవ్ర అన్యాయం చేస్తూ అ క్రమాలకు పాల్పడటం జరుగు తుందని అన్నారు. అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న జై నథ్ మార్కెట్ కమిటి చైర్మన్ ను వెంటనే పదవి నుండి తొల గించాలని, రైతులకు న్యాయం జరిగేలా వారి తరపున పెద్ద ఎ త్తున ఆందోళనలు చేపడతా మని బీ.ఆర్.ఎస్ పార్టీ జైనథ్ మండల ప్రధాన కార్యదర్శి గణే ష్ యాదవ్ స్పష్టం చేశారు. జి ల్లా అడిషనల్ కలెక్టర్ శ్యామ లాదేవికి కార్యాలయంలో విన తి పత్రాన్ని అందజేశారు. జైన థ్ మార్కెట్లో అవినీతికి పాల్ప డ్డ మార్కెట్ చైర్మన్ పై చర్య లు తీసుకోవాలని డిమాండ్ చే శారు. పట్టణంలోని పార్టీ కా ర్యాలయంలో శనివారం ఏర్పా టు చేసిన మీడియా సమావే శంలో ఆయన పాల్గొని జైనథ్ మార్కెట్ కమిటి చైర్మన్ వైఖరిని తీవ్రంగా ఖండించారు. శనగ కొనుగోళ్ళలో అమాయక ము ఖద్దముల నుండి జైనథ్ మార్కె ట్ చైర్మన్ డబ్బులు వసూలు చేశారని, సాక్ష్యాలతో సహా అవి బయటకు వచ్చాయని, ఈ సందర్భంగా గణేష్ యాదవ్ అన్నారు. వీరి కారణంగా కొనుగోళ్ల సమయంలో రైతులు ఇబ్బం దులు పడుతున్నారని పేర్కొన్నారు. అవినీతికి పాల్పడిన సదరు చైర్మన్ ను వెంటనే పదవి నుండి తొలగించాలని, ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ ఇం చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి స్పందించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతికి పెట్టింది పేరన్న విష యాన్నీ మరోసారి రుజువు చే శారని ధ్వజమెత్తారు. ఈ కార్య క్రమంలో గణేష్ యాదవ్, దు మ్మాల దేవన్న, లచ్చారెడ్డి, మే డిపట్ల స్వామి, జక్కుల అడె ల్లు, గొడుగుల ఆడేళ్లు, తదిత రులు పాల్గొన్నారు.

## లీగల్ నోటీసులు సరికాదు - మందమర్రి ప్రెస్ క్లబ్



మందమర్రి, మార్చి 22 ప్రజాజ్యోతి : మందమర్రి జర్నలిస్టులకు లీగల్ నోటీసులు పంపించడం భావ్యం కాదని పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గండ్ల సంజీవ్, ప్రధానకర్యదర్శి కడారి శ్రీధర్, బి.రాజ్ కుమార్ లు ప్రెస్ క్లబ్ వేదికగా శనివారం పేర్కొన్నారు. పట్టణంలోని అంగడి బజార్ ప్రాంతానికి చెందిన నస్పూరి వినయ్ గత నెలలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న విషయం గుర్తు చేశారు. మృతుడి భార్య భాగ్యలక్ష్మి మూడు రోజుల కిందట పట్టణ ప్రెస్ క్లబ్ వేదికగా పత్రిక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారని అన్నారు. వినయ్ మృతికి అంగడి బజార్ ప్రాంతానికి చెందిన శ్రీనివాస్, తన భార్య తోపాటు మరో నలుగురు కారణం అంటూ ఆరోపించారు. తన భర్త పై అనుమానంతో శ్రీనివాస్ తో పాటు మరో నలుగురు వ్యక్తులు దాడి చేశారని అన్నారు. ఇట్టి వార్తను ప్రెస్ క్లబ్ పత్రిక మీడియా సభ్యులు తమ విధినిర్వహణలో భాగంగా ప్రచురించడం జరిగిందని అన్నారు. వార్తలను ప్రచురించిన క్లబ్ సభ్యులు వజీర్ హుస్సేన్, పాత్రికేయులు గుడికందుల రమేష్ లకు న్యాయవాది సదన్ కుమార్ ద్వారా శ్రీనివాస్ లీగల్ నోటీసులు పంపించడం జరిగిందని అన్నారు. వార్తలను ప్రచురించిన పాత్రికేయులకు నోటీసులు పంపించడం పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించడం తప్ప మరొక్కటి కాదని తీవ్రంగా ఖండిస్తున్నామని సదరు న్యామవాది, క్లయింట్ శ్రీనివాస్ పునః సమీక్షించాలని అన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో గెట్ టుగెదర్

• విద్యార్థుల ఆటపాటలతో అంబరాన్నంటిన సంబరాలు
• విద్యార్థులు బాగా చదువుకుని మంచి భవిష్యత్తు పొందాలి
• ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్






బెల్లంపల్లి, మార్చి 22 (ప్రజా జ్యోతి) : బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో శని వారం గెట్ టుగెదర్ కార్యక్రమ సంబరం అంబరాన్నంటింది. విద్యార్థుల ఆటపాటలతో అధ్యా పకుల స్ఫూర్తి మాటలతో ఆకట్టు కుంది. విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం కోసం కళాశాల మైదానంలో షామియానా, సౌండ్ సిస్టం ఏర్పాటుచేసి గెట్ టుగెదర్‌ను ఘనంగా నిర్వహించారు.

**విద్యార్థులు మంచి భవిష్యత్తు పొందాలి :** డిగ్రీ చదువు పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులు మంచి భవిష్యత్తును పొందే విధంగా కష్టపడాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ సూచించారు. డిగ్రీ పై చదువులు కూడా చదివి మంచి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షిం చారు. కాగా, ఇటీవల కళాశాల నుంచి అవార్డు అందుకున్న గజెల్లి మోహన్, తెలుగు సదస్సులో పాల్గొన్న టి రేణుబాబు గౌడ్ లను ప్రిన్సిపాల్ సత్కరించారు.

**ధ్రువీకరణ పత్రాలు అందజేత :** నెహ్రూ యువ కేంద్రం-మానవ వనరుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రగతి యూత్ అసోసియేషన్ సమన్వయంతో క్లస్టర్ లెవెల్ లో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ లో గెలుపొందిన బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఆ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్, ప్రతినిధి సంజీవ్ మరియు ప్రిన్సిపల్ శంకర్ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలు మరియు మెడల్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం : పోలీస్ కమీషనర్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 22 (ప్రజా జ్యోతి) : రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ కె. నాగరాజు హెచ్ సి.444 ఆకస్మాత్తుగా గుండెపోటుతో మరణించగా ఆయన భార్య విజయ కుమారి కి భద్రత ఎక్స్ గ్రేషియా క్రింద ఏడు లక్షల ఎనభై నాలుగు వేల ఏడు వందల అరవై రెండు రూపాయల చెక్ ను రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తన కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను సీపీ అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని తెలియజేశారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడంతో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని సీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, ఏఓ శ్రీనివాస్, సూపరిండెంట్ సంధ్య, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగం తదితరులు పాల్గొన్నారు.

## అదనపు గదుల నిధుల మంజూరి కోసం శ్రీహరి రావుకు వినతిపత్రం



లక్ష్మణ చాంద, మార్చి 22 (ప్రజా జ్యోతి) : మండలంలోని చామన పల్లి గ్రామంలో గల రామాలయం గుడికి అదనపు గదుల నిర్మాణానికి నిధుల కోసం శనివారం రోజున గ్రామ వీడిసి సభ్యులు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావుకు వినతి పత్రాన్ని అందించారు. శ్రీహరి రావు సానుకూలంగా స్పందించి అదనపు గదుల నిర్మాణం కోసం నిధులను మంజూరి చేయిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్, చామన పల్లి మాజీ సర్పంచ్ గంగాధర్ గ్రామ వి డి సి సభ్యులు సుదర్శన్, గంగారెడ్డి, సాగర్ రెడ్డి, శ్రీనివాస్, రాజేందర్, సాయన్న, రమేష్, వినోద్, వెంకట్ రెడ్డి, రవి, రాజేశ్వర్, ఆశన్న తదితరులు ఉన్నారు.

## పదవ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో రాధా రాథోడ్



లక్ష్మణ చాంద, మార్చి 22 (ప్రజా జ్యోతి) : మండల కేంద్రంలో గల 10వ తరగతి పరీక్షా కేంద్రాలను ఎంపీడీవో రాధా రాథోడ్ శనివారం రోజున పరిశీలించారు. లక్ష్మణ చాంద ఉన్నత పాఠశాలలో 174/174 మంది విద్యార్థులు మొత్తం హాజరై పరీక్షలు వ్రాయగా వడ్యాల్ ఉన్నత పాఠశాలలో 168/168 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు వ్రాశారని తెలిపారు. అనంతరం పొట్టపల్లి (కే) గ్రామ పంచాయితీ నర్సరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అమీర్ ఖాన్ పాఠశాల సిబ్బంది ఉన్నారు.

## తాండూర్ జమ మసీద్‌లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



బెల్లంపల్లి, మార్చి 22(ప్రజాజ్యోతి) : మంచిర్యాల జిల్లా : బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలం తాండూర్ మసీద్ లో ఘనంగా ఇఫ్తార్ విందు బి ఆర్ ఎస్ సినియర్ నాయకులు ఎలుక రాంచేందర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది ఈ సందర్బంగా మాట్లాడతూ హిందూ, ముస్లిం భాహి, భాహి కలిసి మెలసి ఉండలి మరియు దేశ ప్రజలు ఆయురారోగ్యాలతో, ఆనందం తో ఉండాలని దువా చేసారు ఈ కార్యక్రమం లో బెల్లంపల్లి మాజీ శశానసభ్యులు దుర్గం చిన్నయ్య,పురుషోత్తం గౌడ్, దత్తు మూర్తి, దత్తాత్త రావు, చంద్రశేఖర్, సంతోష్, శ్రీనివాస్,అబూ షాద్, కలిమ్ ఖాన్,అబ్దుల్ రాహుఫ్, అబ్దుల్ లతీఫ్ మరియు తాండూర్ యూత్,తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా కొనసాగుతున్న పది పరీక్షలు

– జిల్లా వ్యాప్తంగా 99.77 హాజరు నమోదు
– జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్, (టౌన్ ) మార్చ్ 22 ప్రజా జ్యోతి** జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు సజావుగా కొనసాగుతున్నాయని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం సి ఎస్,డి ఓ లతో వైర్ లెస్ సేట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండవ రోజు సెకండ్ లాంగ్వేజ్ హిందీ పరీక్ష 60 కేంద్రాల్లో సాఫీగా జరిగిందని,నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా నేటి పరీక్షకు 10,551 మంది విద్యార్థుల హాజరు కావాల్సి ఉండగా 10,527 మంది విద్యార్థుల హాజరయ్యారని 24 మంది విద్యార్థులు పరీక్షకు గైర్ హాజరు అయ్యారని,జిల్లా వ్యాప్తంగా 99.75 శాతం హాజరు నమోదైనట్లు డిఈ వో తెలిపారు. పరీక్ష విధి నిర్వహణలో పోలీస్టేషన్ నుండి ప్రశ్న పత్రాలు తరలింపు ప్రక్రియలో ఏ రోజు పరీక్ష ఆ రోజు నిర్వహించే ప్రశ్న పత్రాలని తరలించాలని ప్రశ్నపత్రం తరలింపు చేసే సందర్భంలో డబ్బాలపై కోడ్ నెంబర్లను ఒకటికి రెండుసార్లు చూసుకొని తరలించాలన్నారు. విద్యార్థులను ఎలాంటి అసౌకర్యాలకు గురి చేయకుండా సబ్జెక్టుల వారిగా పరీక్షల నిర్వహణ చేపట్టాలని,పరీక్షా కేంద్రాల్లోకి సెల్ఫోన్ తీసుకొని రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## భర్తను హతమార్చిన భార్య రిమాండ్

మరికల్ సిఐ రాజేందర్ రెడ్డి మీడియా సమావేశం



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 22 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని నర్వ మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని లంకాల గ్రామానికి చెందిన పాలెం అంజన్న అనే వ్యక్తి మృతికి కారణమైన నిందితురాలు,భార్య పాలెం రంగమ్మ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి శనివారం మరికల్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో నిందితురాలి వివరాలు వెల్లడించారు. కేసు వివరాలు :- నర్వ మండలం లంకాల గ్రామనికి చెందిన పాలెం అంజన్న తండ్రి సవరన్న అనే వ్యక్తి చిట్టెం నర్సిరెడ్డి డిగ్రీ కళాశాలలో అటెండర్ గా పనిచేసేవాడు తేది: 20.03.2025 నాడు రాత్రి ఏడు గంటల తర్వాత నేరస్తురాలైన భార్య పాలెం రంగమ్మ భర్త పాలెం అంజన్న (35) మృతుడైన అంజన్నతో పొలం విషయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. మృతుడైన అంజన్న పేరు మీద ఉన్న 5 ఎకరాల భూమిని తన పేరు మీద చేయకుండా పాలివారికి చేయడంపై మరియు భూమి రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా వచ్చిన డబ్బులు తనకు ఇవ్వలేదనీ కోపంతో భర్త తాగిన మైకంలో ఉన్న సమయంలో భర్త ఎదలపై కూర్చొని పొడవాటి తగ్గి తాడుతో భర్త మెడకు గట్టిగా బిగించి ఊపిరాడకుండా చేసి చంపినాదని అట్టి మృతికి కారణమైన నిందితురాలును అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని సిఐ రాజేందర్ రెడ్డి తెలిపారు. ఇట్టి మీడియా సమావేశంలో నర్వ ఎస్ఐ కుర్మయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు

– యువత క్రికెట్ బెట్టింగుల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే
– మక్తల్ ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి




**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 22 (ప్రజా జ్యోతి):** ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నడుస్తున్నందున చాలామంది యువత ఈజీగా డబ్బులు సంపాదించడం కోసం క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడటం జరుగుతుంది అని అలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎస్ఐ భాగ్యలక్ష్మీ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. క్రికెట్ బెట్టింగ్ వల్ల యువత ఆర్థికంగా దెబ్బతిని సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని కావున యువత అలాంటి వాటికి దూరంగా ఉండాలని ఎస్ఐ కోరారు. ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని అంతేకాక బెట్టింగ్ నిర్వహించే వారిపై కూడా పోలీస్ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని ఎస్ఐ తెలిపారు. యువకులు క్రికెట్ బెట్టింగ్ ఆడే వారి సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. యువత క్రికెట్ బెట్టింగ్ మాయలో పడవద్దని జీవితాలు నాశనం చేసుకోవద్దని కోరారు,చాలామంది యువకులు సులువుగా డబ్బులు సంపాదించాలని బెట్టింగ్ పాల్పడి ఆర్థికంగా అప్పులపాలై ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పుకోలేక ఆత్మహత్యలు చేసుకునే అవకాశం ఉంటుంది కావున అలాంటి వాటికి యువత దూరంగా ఉండాలనితెలిపారు,క్రికెట్ బెట్టింగ్ పాల్పడం కూడా అత్యంత ప్రమాదకరం అని వినోదం కొరకు ఆడే ఆటను వినోదముగానే చూడాలనీ,అంతే కాని ఇలాంటి వాటిలో ఇరుక్కొని యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. క్రికెట్ బెట్టింగ్,ప్లేయింగ్ కార్డ్స్,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# కులగణన తీర్మానం చరిత్రాత్మకం

– వాల్మీకులను ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలని కేంద్రంపై ఒత్తిడి తేవాలి
– కొత్తగా సమీకృత గురుకులాలకు మహర్షి వాల్మీకి పేరు పెట్టాలి
– వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్ననాయుడు



**వనపర్తి ప్రతినిధి, మార్చి 22(ప్రజా జ్యోతి):** బీసీ కులాల గణన చేపట్టాలని అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించడం చరిత్రాత్మక ఘట్టం అని వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా బీసీ వర్గాలకు సరైన న్యాయం జరగడం లేదని, ఇందుకు బీసీ కులగణన. బీసీలు సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ రంగాల్లో వెనకబడ్డారని, గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం దిశగా పనిచేస్తుందని అన్నారు. అలాగే బిసి కులగణన ఆధారంగా వాల్మీకి బోయలను ఎస్టిజాబితాలో పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్రంలో వాల్మీకిల జనాభా ఐదు లక్షల 50 వేల జనాభా గలదు వీరిలో నూటికి విద్యావంతులు 2% శాతం ఉద్యోగులు 1% శాతం మిగతా నోటికి 97% బోయలు సామాజికంగా కర్షకులుగా బతుకుతున్నారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం చట్టం 1951 జీ. ఓ. ఎం. 1527/1951 ప్రకారం వాల్మీకి బోధిలను హిస్టరీగా గుర్తించింది 1968 వరకు బోయలు ఎస్టీలుగానే ఉన్నామని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణలోని ఏజెన్సీ ప్రాంతాల్లో మినహా భారతదేశంలోని 94% రాష్ట్రాలలో వాల్మీకి బోయలను ఎస్సీ లేదా ఎస్టీ జాబితాలో ఉన్నారని,ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో బీసీ జాబితాలో ఉన్నారన్నార వాపోయారు. అన్ని రంగాలలో వెనుకబడిన వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చి వారి అభివృద్ధికి ప్రోత్సాహం అందించాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తూతూ మంత్రంగా అసెంబ్లీలో తీర్మానం చేసి ఒకసారి మైనార్టీ బిల్లు వాల్మీకుల బిల్లు కలిపి మరోసారి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న మాలి వర్గానికి కూడా ఎస్టీ జాబితాలో కలపాలని మరోసారి కేంద్రానికి పంపిందని, బీ ఆర్ఎస్ బిజెపి మధ్యలో వాల్మీకులు బలైపోయారు ఆవేదనపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వాల్మీకులపై తన అభిమానం చాటుతూ వనపర్తి పట్టణంలో వివేకానంద చౌరస్తాలో వాల్మీకి విగ్రహ ఆవిష్కరణ చేసి గుడి నిర్మాణానికి శ్రీకారం చుట్టి వాల్మీకి బోయ సామాజిక వర్గానికి అండగా నిలిచాడని మండ్ల దేవన్న నాయుడు ఎమ్మెల్యేగా కృతజ్ఞతలు తెలిపారు. వాల్మీకి బోయలపై దయవుంచి సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడి పెంచి ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలని దేవన్న నాయుడు ప్రభుత్వాన్ని కోరారు.

# భూ కబ్జాదారుల భరతం పట్టాలి

– హైడ్రాను వనపర్తి వైపు పంపించాలి
– అసెంబ్లీలో భూ కబ్జాలపై మాట్లాడిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మార్చి 22(ప్రజా జ్యోతి):** పెబ్బేరు సంత, వనపర్తి లో దేవాలయ భూములు, అల్లంపూర్ మానవ-పాడులో కృష్ణానదిని కబ్జా చేసిన కబ్జాదారుల భరతం పట్టేందుకు హైడ్రాను వనపర్తి వైపు పంపించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి శనివారం శాసనసభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కోరారు. ఈ సందర్భంగా మార్చ్ నెల కావడంతో ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఉండే ఇన్కమ్ టాక్స్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎల్ఆర్ఎస్ చెల్లింపులను ఏప్రిల్ నెల వరకు పొడిగించాలని కోరారు. హైదరాబాద్ మహానగరంలో ఇచ్చినటువంటి ఓటీఎస్ పద్ధతిని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాలు అన్ని మున్సిపాలిటీలకు కూడా వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. నీటిపారుదలకు సంబంధించి డి8, డి5, బుద్ధారం రైట్ కెనాల్, లెఫ్ట్ కెనాలలో చివరి ఆయకట్టు వరకు నీరు చేరడం లేదని, దీనిని దృష్టిలో ఉంచుకొని కాలువలలో పేరుకుపోయిన సిల్టును తొలగించాలని ఆయన కోరారు. పెబ్బేరు మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ గా మారుస్తూ మరికొన్ని కొత్త మండలాలను ఏర్పాటు చేయాలని కోరిన విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గంలో బైపాస్ రోడ్డుకు, ఖాన్ చెరువు కెనాల్ నిర్మాణాలకు సంబంధించి అటవీశాఖ అనుమతుల సమస్య ఉందని సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. జేఎన్టీయూ యూనివర్సిటీతో పాటు నియోజకవర్గంలోని పలు ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ వసతి గృహాలు కళాశాలలు అద్దె భవనాలలో ఉన్నాయని వాటికి సొంత భవనాలను ఏర్పాటు చేయాలన్నారు.

## రాజాపూర్ కస్తూర్బా పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం...

– ఉపాధ్యాయుల వేధింపులు సీనియర్ విద్యార్థులు కొట్టడంతో టాబ్లెట్స్ మింగి ఆత్మహత్యాయత్నం
– పాత కక్షలతో విద్యార్థిని టార్గెట్ చేసిన పడకల సిబ్బంది – జడ్చర్ల ప్రభుత్వాసుపత్రిలో చికిత్స





**జడ్చర్ల : మార్చి 22 (ప్రజా జ్యోతి)** రాజాపూర్ కస్తూరిభా పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న వైష్ణవి అనే విద్యార్థిని టాబ్లెట్స్ మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది సీనియర్ విద్యార్థులైన 9వ తరగతి విద్యార్థులు కొట్టడంతో పాటు పాఠశాల సిబ్బంది అసభ్యకర పదజాలంతో దూషించడంతోపాటు పాఠశాలలో ఉండకూడదని హుకుం జారీ చేయడంతోనే మణస్థాపంతో తన వద్ద ఉన్న టాబ్లెట్స్ మింగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది విద్యార్థిని. ఈ విషయాన్ని పాఠశాల సిబ్బంది ఉన్నతాధికారులకు తెలియ జేయకుండా గోప్యంగా జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పాఠశాలలో ఎనిమిదో తరగతి వైష్ణవి పాఠశాల పై భవనంలో వంటగదిలోకి వెళ్లి అక్కడ ఉన్న కొన్ని మురమురాలు చేత పట్టుకొని తినడాన్ని చూసిన తొమ్మిదో తరగతి విద్యార్థులు ఎందుకు తింటున్నామని దూషిస్తూ వైష్ణవి పై దాడి చేసి కొట్టారని ఈ విషయాన్ని అక్కడే విధులు నిర్వహిస్తున్న మరో టీచర్కు తెలపడంతో ఆమె విద్యార్థిని దూషిస్తూ విద్యార్థిని తల్లికి ఫోన్ చేసి మీ కూతుర్ని పాఠశాల నుండి వెంబడే తీసుకువెళ్లాలని పాఠశాలలో ఉండాల్సిన అవసరం లేదని హుకుం జారీ చేసిందని విద్యార్థిని తెలిపింది. ఈ విషయం జిల్లా అధికారులు పాఠశాల సిబ్బంది తెలపకపోవడంతో విద్యార్థి సంఘం నాయకులు రాష్ట్ర విద్యాశాఖ అధికారులకు సమాచారం అందించడంతో రాష్ట్ర విద్యాశాఖ అధికారులు జిల్లా అధికారులకు పురమాయించడంతో ఎట్టకేలకు జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి జి సి డి ఓ రాధా చేరుకొని విద్యార్థిని వద్ద ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసు కున్నారు. ఇంత జరిగినా జిల్లా విద్యాశాఖ అధికారి ఏ ఇతర అధికారులు స్పందించకపోవడంపై పలు సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా రాజాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో గత కొంతకాలంగా సమస్యలు తలెత్తాయి ఈ విషయమై పాఠశాల పరిశీలనకు వచ్చిన అధికారులకు పాఠశాలలోని సమస్యలను వివరించారు దీంతో విచారించిన సిబ్బంది అప్పట్లో పాఠశాల ఎస్ ఓ తో పాటు మరో ముగ్గురిని విధుల నుండి తప్పించారు. ఈ విషయంపై అధికారులకు పాఠశాలలోని సమస్యలను వివరించిన విద్యార్థులను పాఠశాల సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని నోటికొచ్చినట్లు దూషిస్తున్నారని గతంలో విధుల నుండి తొలగించిన సిబ్బందిని మరల తిరిగి పాఠశాలకు వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఇందులో భాగంగానే అప్పట్లో పాఠశాలలోని సమస్యలపై గల మెత్తిన విద్యార్థులను టార్గెట్ చేసి హింసించి కొంతమంది విద్యార్థులను వారిపై దాడికి దింపుతున్నట్లు పలు సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. నెల రోజులు నుండి పాఠశాలకు ప్రత్యేక అధికారిని నియమించకపోగా ఎవరికి కూడా ఇంచార్జ్ బాధ్యతలు ఇవ్వకపోవడం జిల్లా విద్యాశాఖ అధికారి ఈ ఘటనకు పూర్తిగా జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ బాధ్యత వహించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## కడ నిధులతో చేపట్టిన పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి22:** కడ కింద మంజూరైన నిధులతో నారాయణపేట జిల్లాలో చేపట్టాల్సిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లాలోని మద్దూరు, గుండుమల్, కొత్తపల్లి, కోస్గి మండలాల అభివృద్ధికి సంబంధించి మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులపై నారాయణపేట్,వికారాబాద్ జిల్లాల అధికారులతో వేర్వేరుగా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు తమ శాఖలకు నిర్దేశించిన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. మంజూరు అయిన పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నారాయణ పేట జిల్లాలోని కోస్గి, మద్దూర్ మండలాలలో ఇంకా చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనుల గురించి సంబంధిత అధికారుల నుంచి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మద్దూరు,కోస్గి మండలాల పరిధిలో మద్దూరు నుంచి లింగాల్ చేడ్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణ%శీ%,నారాయణ పేట నుంచి మద్దూర్ వరకు రోడ్డు విస్తరణ,కోటకొండ నుంచి మద్దూరు వరకు, రావుల్ పల్లి నుంచి మద్దూరు వరకు బీటీ రోడ్ల నిర్మాణాలు ఏ ఏ దశలో ఉన్నాయని ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గుండుమల్, కొత్త పల్లి మండల కాంప్లెక్స్ పనులు ప్రారంభమయ్యాయా లేదా అని సంబంధిత శాఖ అధికారులతో ఆరా తీశారు. ఆయా మండలాలలో విద్యుత్ శాఖ పరంగా ఏర్పాటు చేయాల్సిన సబ్ స్టేషన్లు,రోడ్డు విస్తరణ సందర్భంగా రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ స్తంభాల ఏర్పాట్ల గురించి విద్యుత్ శాఖ అధికారులతో చర్చించారు. మద్దూరు,గుండు మాల్, కొత్త పల్లి, కోస్గి మండలాల పరిధిలో మిగిలిన అర్హులను గుర్తించి వారికి గృహజ్యోతిని అమలు చేయాలని ఆమె ఆదేశించారు. కోస్గి మున్సిపాలిటీ పరిధిలో పట్టణ ప్రధాన రహదారి విస్తరణ. అంతర్గత రహదారుల నిర్మాణాల గురించి అడిగారు. పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. మద్దూరు, కోస్గి మండలాల్లో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రోడ్ల విస్తరణ పనుల విషయంలో పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి శాఖల ఇంజనీయర్లు ప్రత్యేక దృష్టి సారించి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో పంచాయత్ రాజ్ శాఖ ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ వసంత్ నాయక్, ఈ ఈ శ్రీధర్ రెడ్డి, డి ఈ రాములు, విద్యుత్ శాఖ డి.ఈ. నరసింహారెడ్డి, పీ ఆర్, ఆర్ అండ్ బి ఏఈలు, టీజీ ఎం ఐ డి సి అధికారి పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఉద్యమాలను ఆపలేవు




**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 22 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాలలో అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ధర్నాలు ఆందోళనలు నిర్వహిస్తున్నది సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్, సిపిఎం మండల నాయకులు ఎల్లప్పను అక్రమంగా శనివారం ఉదయం నారాయణపేట జిల్లా మక్తల్ మండలం దాసరి దొడ్డి గ్రామంలో మక్తల్ పోలీసులు ముందస్తు హౌస్ అరెస్ట్ చేశారు. నిరంకుశ పాలనకు నిదర్శనమని విమర్శించారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గ సమస్యలు పరిష్కరించకుండా కార్మిక నేతలను అరెస్టు చేయడం దారుణమని విమర్శించారు. ఈ రోజు మక్తల్ మండలంలోని దాసరి దొడ్డి గ్రామంలో సిఐటి సిపిఎం నేతలను పోలీసులు వచ్చి హౌస్ అరెస్ట్ చేయడం హేయమైన చర్యని విమర్శించారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక నేతలను అరెస్టు పైన ప్రభుత్వం దృష్టిపెట్టడం కంటే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## అడ్డాకులలో సీసీరోడ్డు పనులు ప్రారంభం




**అడ్డాకుల. మార్చి 22 (ప్రజా జ్యోతి)** అడ్డాకుల మండల కేంద్రంలోని ఒకటవ వార్డులో ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధుల నుండి 10 లక్షల రూపాయలతో సి.సి రోడ్డు పనులను శనివారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్యదర్శి సరస్వతి, డిసిసి కార్యదర్శి గంగుల విజయ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట శ్రీహరి, మాజీ ఎంపీటీసీ బీమన్న యాదవ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు పరుశరాములు, నాయకులు వేగనాథ్, క్యాసని శ్రీనివాసులు, జగదీష్, ప్రశాంత్ రెడ్డి, శేఖర్, రాములు, బుచ్చన్న, పౌలు, శ్రీనివాసులు గౌడ్ పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య





**నాగర్ కర్నూల్, మార్చి 22 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ నియోజకవర్గం లోని కోడేరు మండల కేంద్రంలో ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కోడేరు మండల కేంద్రానికి చెందిన బొమ్మగాల్ల మహేష్ అనే యువకుడు శుక్రవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో పోచమ్మ ఆలయం బావి దగ్గర ఉన్న చింత చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చెట్టుకు వేలాడుతున్న మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని కిందికి దించి కేసు నమోదు చేసారు ఆత్మహత్యకు గల కారణాల గురించి ఆరా తీస్తున్నారు వివరాలు తెలియాల్సి ఉంది.

## పోషక ఆహారం పట్ల శ్రద్ధ వహించండి

– ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ అధికారి జి.ప్రసాద్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చి22:** పోషక ఆహారం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ అధికారి ప్రసాద్ అన్నారు. శనివారం నారాయణ పేట్ జిల్లా మద్దూర్ మండలం మండలం ప్రభుత్వ సి ఎచ్ సిలో "ఆశీర్వాద స్మార్ట్ ఇండియా ప్రోగ్రాం"లో భాగంగా పోషణ్ మేళ' కార్యక్రమాన్ని నిర్వహించి వివిధ ఆరోగ్య స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని,వారి ఆరోగ్య పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. నేటి సమాజంలో మహిళలు కరాటే నేర్చుకుని ఉంటే వాళ్లని వాళ్లు రక్షించుకునే అవకాశం ఉంటుందన్నారు. సామాజిక వయోజన మహిళలకు, గర్భిణీ స్త్రీలు,కౌమార బాల బాలికలకు అయోడిన్ ఉపయోగాలను బలవద్ధకర మైన ఆహారపు అలవాట్ల గురించి అవగాహన కల్పించారు. అనంతరం వివిధ ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ శ్రీలత,సత్య ప్రకాష్ రెడ్డి,ఐ జి డి, డిస్టిక్ ఆఫీసర్ ప్రసాద్,ఐజిడి సభ్యులు కృష్ణ, నర్సింహా, శ్రీకాంత్ నర్సింహా, రాధా సూపర్ వైజర్ , టీచర్లు, ఆశా వర్కర్లు, మహిళలు పాల్గొన్నారు.

# ఫ్లైఓవర్లను వెంటనే నిర్మించాలంటూ సీపీఎం ఆధ్వర్యంలో పాదయాత్ర

మిర్యాలగూడ, మార్చి 22,( ప్రజాజ్యోతి ):
రోడ్డు ప్రమాదాలు నివారించేందు కు నార్కెట్పల్లి – అద్దంకి రహదారిపై మిర్యాలగూడ బైపాస్ లో ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని సిపిఎం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో పాదయాత్రనిర్వహించారు. బైపాస్ లోని వై జంక్షన్ నుంచి నందిపాడు చౌరస్తా మీదుగా టాకా రోడ్డు పొట్టి శ్రీరాములు , రాజీవ్ చౌరస్తాల మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకుపాదయాత్రనిర్వహించారు.ప్రజలుస్వచ్ఛందంగా పాదయాత్రకు మద్దతు తెలిపారు. ఫ్లైఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలని నినాదాలు చేశారు . సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కార్యాల యంలోని డిఏఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూమిర్యాలగూడ బైపాస్ రోడ్డులో ఫ్లైఓవర్ బ్రిడ్జిలు లేకపోవడం వల్ల నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఇప్పటికే అనేక మంది ప్రాణాలు కోల్పోయారని, ఎంతోమంది శాశ్వత అంగవైకల్యం పాలయ్యా రన్నారు . వై జంక్షన్, నందిపాడు చౌరస్తా, రవీంద్ర నగర్ క్రాస్ రోడ్, చింతపల్లి బైపాస్,ఈదుల గూడ ల వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు లేకపోవడం వల్ల అతివేగంగా వచ్చే వాహనా ల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. ప్రమాదాలను అరికట్టేందుకు ప్రస్తుత ప్రభుత్వం నాలుగు ఫ్లైఓవర్లు బ్రిడ్జిల నిర్మిస్తామని గత ఆరు నెలల క్రితం సంబంధిత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేత శంకుస్థా పన,



భూమి పూజ చేయిం చారని,ఆరు నెలలు దాటి నా ఇప్పటివరకు పనులు ప్రారంభంకాలేదని,మరోపక్క నిత్యం ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆయినా ప్రభుత్వం నుండి స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లైఓవర్ బ్రిడ్జిలను వెంటనే నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం కోసం ప్రభుత్వం తక్షణమే నిధులు మంజూరు చేయాలని వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. లేనిపక్షం లో ప్రజలను సమీకరించి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాల కోసం రిలే నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర కు ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం




భవిష్యత్తులో మరిన్ని ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, సత్యనారాయణరావు, గాదె పద్మ జిల్లా నాయకు లు రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, రాగిరెడ్డి మంగా రెడ్డి, పాదూరి శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, రేమిడల పరుశు రాములు, పి. వరలక్ష్మి, చౌగాని సీతారాములు, ఆయూబ్, ఎండి అంజాద్,అరుణ, దేశిరం నాయక్, రాంచంద్రు, కోటి రెడ్డి, దయానంద, గోవర్ధనా, ఊర్మిల, మున్ని, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

# సిటీ ఎలైట్ హైస్కూల్లో ఘనంగా టాలెంట్ ఉత్సవ్

**నాటికలు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించిన విద్యార్థిని,విద్యార్థులు**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 22(ప్రజాజ్యోతి):
విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకే సిటీ ఎలైట్ హై స్కూల్ లో టాలెంట్ ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ ఆర్.ప్రకాష్ రెడ్డి తెలిపారు.శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిటీ ఎలైట్ హైస్కూల్లో మొదటి







వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన టాలెంట్ ఉత్సవ్ లో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రతి ఒక్క విద్యార్థిలో ఏదో ఒక టాలెంట్ ఉంటుందని దాన్ని బయట వెలికి తీసేందుకు సరైన వేదిక ఉండదని అలాంటి వేదికను టాలెంట్ ఉత్సవ్ పేరుతో సిటీ ఎలైట్ స్కూల్ కల్పించిందన్నారు.ఈ టాలెంట్ ఉత్సవంలో విద్యార్థులు నాటికలు,డాన్సులు,మిమిక్రీ,సంగీత వాయిద్యాల ప్లేయింగ్ వంటి వాటిల్లో ఏవరికి వారు తమ ప్రతిభను ప్రదర్శించారని తెలిపారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని అలరించాయి.ఈ క్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్,సిటీ హై స్కూల్ ప్రిన్సిపల్ మురళి,పాఠశాల ఉ పాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండి

–సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు.

హుజూర్ నగర్ మార్చి 22 (ప్రజా జ్యోతి)
సూర్య పేట జిల్లా కేంద్రంలో జరుగు సిపిఐ జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కోరారు. శనివారం



పట్టణంలోని భారత కమ్యూనిస్టు పార్టీ హనుమాన్ లింగయ్య భవన్లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడారు. బాడీ సమావేశానికి ముఖ్య అతిథులుగా పల్లా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, నల్లగొండ జిల్లా సిపిఐ కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం , గన్న చంద్రశేఖర్ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొంటారని క్షేత్రస్థాయిలో పార్టీని ప్రస్తుత పరుచుకొని ప్రజా పోరాటాలు, ఉద్యమాలు చేయాలని కోరారు. ఈ జనరల్ బాడీ ప్రాముఖ్యతను గుర్తించి సకాలంలో అందరూ చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎల్లావుల రాములు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, మండల వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు మామిడి నరసయ్య, మీసాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పేద ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ

**రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలి**

**కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్నేని బాబు**

కోదాడ టౌన్, మార్చి 22 ( ప్రజా జ్యోతి):
రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్నేని బాబు తెలిపారు. శనివారం కోదాడ పట్టణంలో పేద ముస్లిం మహిళలకు సంఘ సభ్యులు, దాతలు నలజాల శ్రీనివాసరావు, ముత్తవరపు రామారావులతో కలిసి ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కుల మతాలకు అతీతంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే నేడు పేద ముస్లిం మహిళలకు చీరలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ముస్లింలకు అతి పెద్ద పండుగ అయిన రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. 100 మంది పేద ముస్లిం మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నలజాల శ్రీనివాసరావు, ముత్తువరపు రామారావు, లైటింగ్ ప్రసాద్, పోటు కోటేశ్వరరావు, సాతులూరి హనుమంతరావు, సాదినేని అప్పారావు, సామినేని శ్రీనివాసరావు, కమార్ సుల్తానా, గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి

–టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు.

హుజూర్ నగర్ మార్చి 22 (ప్రజా జ్యోతి)
సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలో జర్నలిస్ట్ కాంపాటి సందీప్ పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు దొంతగాని రాజా రమేష్, టీయూడబ్ల్యూజే 143 నియోజక వర్గ అధ్యక్షులు త్రిపురం



రమేష్ రెడ్డి, ఆత్మూరి వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి ఆర్డిఓ శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. హుజూర్నగర్ నియోజకవర్గ రాజ్ న్యూస్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ కంపాటి సందీప్ పై మఠంపల్లి తహసిల్దార్ అక్రమంగా కేసు పెట్టారని ఈ విషయంపై కలెక్టర్ బహిరంగ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. మఠంపల్లి తాహసిల్దార్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తులతో మండలంలోని భూముల వివరాలను స్కాన్ చేయించి అక్రమాలకు పాల్పడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు విధి నిర్వహణలో భాగంగా వీడియోలు తీసిన కంపాటి సందీప్ పై తాహసిల్దార్ అక్రమ కేసు పెట్టారని అన్నారు. ప్రైవేటు వ్యక్తుల చేత ప్రభుత్వ రికార్డులను స్కాన్ చేయించిన అధికారులు వారి ఉద్యోగాలు కాపాడుకునే క్రమంలో వీడియో తీసిన జర్నలిస్ట్ పై అక్రమ కేసు పెట్టారని ఆరోపించారు.ప్రైవేట్ వ్యక్తులు రెవెన్యూ కార్యాలయంలో ఎలా స్కాన్ చేస్తారని ప్రశ్నించారు. ఆ సమయంలో తాహసిల్దార్ లేకున్నా తాను



అక్కడే ఉన్నానని చెబుతూ తన విధులకు ఆటంకం కలిగించారని ఆరోపిస్తూ కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు.జిల్లా కలెక్టర్ ఈ విషయంపై బహిరంగంగా విచారణ చేయాలని కోరారు. అక్రమ కేసును వెంటనే తొలగించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శి పిల్లలమర్రి శ్రీనివాస్ జానీ పాషా, దినం కొండ శేషం రాజు, నాగుల్ మీరా,పాలేల్లి నరేష్, ఏరా బోలు వెంకట్ రెడ్డి, రమేష్, తండు వెంకన్న, తండు నరేష్, లక్ష్మణ్, దొంతగాని రమేష్,రుద్ర పంగు శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

హుజూర్ నగర్ మార్చి 22 (ప్రజా జ్యోతి)
మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి వారి



దేవాలయంలో శనివారం సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించినారు. స్వామివారికి మాన్యుసూక్తం మంత్రం తో అభిషేకం, సింధూరంతో అలంకరించి నాగవల్లీ దళాలతో సహస్త్రనామార్చన, స్వామివారికి పులిహోర దద్దోజనం ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. తదుపరి ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం మరియు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## శ్రీ సాయి దత్త ఆశ్రమంలో ఘనంగా సామూహిక శ్రీ అనగాష్టమి వ్రతములు

మిర్యాలగూడ, మార్చి 22,( ప్రజాజ్యోతి ):
మిర్యాలగూడ లో రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో శనివారం సామూహిక అనగాష్టమి వ్రతం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున దత్తాత్రేయ అభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. పట్టణం పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి అనగాష్ట వ్రతంలో పాల్గొ న్నారు. ఆలయ



కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్,కోశాధికారి మట్టయ్య,జానకి రాముడు, విక్రం, వాసు, అంజిబాబు, పద్మ భాగ్యలక్ష్మి, సీత, శారద, కళ్యాణి, భవాని, తదితరులు పాల్గొన్నారు.

# నిడమనూరులో ప్రశాంతంగా పది పరీక్షలు

ఎంఈవో రావూరి వెంకన్న

నిడమనూరు,మార్చి22(ప్రజాజ్యోతి):
ప్రశాంతంగా పది పరీక్షలు నిర్వహిస్తునట్లు నిడమానూరు ఎంఈవో రావూరి వెంకన్న నాయక్ అన్నారు. మార్చి 21న ప్రారంభమైఏప్రిల్ 04వతేదీ వరకు నిడమానూరు మండలంలో పదొవతరగతి పరీక్షలు జరుగనున్నట్లు ఎంఈవో లావూరి వెంకన్ననాయక్ తెలిపారు.ఈ సందర్భంగా మండల విధ్యాధికారి లావూరి వెంకన్న నాయక్ మాట్లాడుతూ పది పరీక్షలు మార్చి21 నుంచి ఏప్రిల్ 04వతేదీ వరకు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి . అదేవిధంగా ఇందులో భాగంగా శనివారం 22న హిందీ పరీక్షను ప్రశాంతంగా నిర్వహించినట్లు నిడమనూరు ఎంఈవో లావూరి వెంకన్న నాయక్ తెలిపారు. అదేవిధంగా నిడమనూరు మోడల్ స్కూల్, నిడమానూరు,ముకుదాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో నల్లగొండ ఫ్లెయింగ్ స్కాడ్ రమావత్ రామచంద్రయ్య తనిఖీ చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది పరీక్షలు ప్రశాంతం వాతావరణంలో జరుగుతున్నాయని పేర్కొన్నారు.మండలంలోని ముకుందాపురం జెడ్పిహెచ్ఎస్49మందికి గాను 49హజరైయ్యారు.అదేవిధంగా ఆదర్శపాఠశాలలో
168మంది హజరైయ్యారు.అదేవిధంగా నిడమనూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో 167మందికి గాను ఒక విద్యార్థి గైర్హాజరు కావడంతో మండలంలో పది పరీక్షలో ఒక్కవిద్యార్థి పరీక్షకు గైర్హాజరైనట్లు తెలిపారు.ఎస్ ఎస్ సి పరీక్షలను మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాట్లతో పాటు ముగ్గురు సూపరింటెండెంట్ లు,ముగ్గురు డిఫరెంట్ ఆఫీసర్ లు, ఇన్విజిలేటర్ లు పది పరీక్షా కేంద్రాలకు నియమించినట్లు నిడమనూరు ఎంఈవో లావూరి వెంకన్న నాయక్ తెలిపారు.అదేవిధంగా పది పరీక్షాలకు సీసీ కెమెరాలు అమర్చినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.అదేవిధంగా ఇన్విజిలేటర్ ఎవరు సెల్ ఫోన్లు తీసుకొని విధులకు హాజరు కాకూడదని ఎంఈవో లావూరి వెంకన్న నాయక్ సూచించారు. మండలంలో ఎస్ఎస్ సి పరీక్షలకు మొత్తం 384విద్యార్థులకు గాను383మంది హాజరైయ్యారు.మిగితా ఒకరు



గైర్హాజరు అదేవిధంగా విద్యార్థులు అర గంట ముందు పరీక్షా కేంద్రాలకు హాజరయ్యారు . అదేవిధంగా ఒక నిమిషం పరీక్షా సమయానికి అలస్యమైన పరీక్షా కేంద్రాలకు లోపలికి అనుమతి లేకపోవడంతో విద్యార్థుల సమయానికి పరీక్షకు హాజరైయ్యారు.అనంతరం మండల కేంద్రంలోని ఆదర్శపాఠశాలలో ,ముకుందాపురం జెడ్పిహెచ్ఎస్, నిడమనూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో పది పరీక్షా కేంద్రాల ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని పరీక్షా కేంద్రాల సూపర్ వైజర్ లకు మండల విధ్యాధికారి లావూరి వెంకన్న నాయక్ సూచించారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు మంచి నీటి సౌకర్యం ప్రాథమిక చికిత్స కొరకు డాక్టర్లను ప్రతి సెంటర్ వద్ద నియమించినట్లు తెలిపారు. వారివెంట చీఫ్ సూపరింటెండెంట్ లుడి. గౌతమ్,బి.నిర్మల ,కృష్ణయ్య, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్లు నాగిరెడ్డి, డి వెంకన్న,ఆర్ శ్రీనివాస్ లు ఉపాధ్యాయులు,తదితరులు,పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీకి పూర్వ వైభవం తేవడానికి కృషి చేయాలి

**ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది ఎర్రజెండా మాత్రమే**

**మద్దిరాల మండలం గోరంట్ల గ్రామంలో రిటైర్డ్ ఎంఈఓ తో సహా 10 కుటుంబాలు సిపిఎం లో చేరిక**

**సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**

తుంగతుర్తి, మార్చి 22,(ప్రజా జ్యోతి):
దేశంలో,రాష్ట్రంలో అధికారం చెలాయించిన అనేక పార్టీల విధానాలను చూసి విసుపోయి ప్రజల కోసం పనిచేసే ఏకైక జెండా ఎర్రజెండా మాత్రమే అని నమ్మి సిపిఎం పార్టీ ప్రజా సంఘాల్లో చేరడం హర్షించదగ్గ విషయమని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. శనివారం మద్దిరాల మండలం గోరంట్ల గ్రామంలో రిటైర్డ్ ఎంఈఓ బంధు కృష్ణయ్య సహా మరో 10 కుటుంబాలు సిపిఎం పార్టీలో చేరారు. వారిని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి పోలోజు సైదులు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ... దేశంలో,రాష్ట్రంలో అధికారం చెలాయించిన పార్టీలు ప్రజల బాగు కోసం సరైన విధానాలను రూపొందించడం లేదని అన్నారు. ఆయా



పార్టీల విధానాలు చూసి విసుపోయి ప్రజల కోసం పనిచేసే ఏకైక జెండా ఎర్రజెండానే అని నమ్మి పార్టీలో చేరడం సంతోష కరమని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం ధరలు,నిరుద్యోగం పెరుగుతున్న సందర్భంలో వాటికి ప్రత్యామ్నాయ సిద్ధాంతంగా మార్క్సిజం ఉందని అన్నారు. అందుకే ఇటీవలి కాలంలో శ్రీలంకలో జరిగిన ఎన్నికల్లో ఎర్రజెండా విజయకేతనం ఎగరవేసిందని తెలిపారు. దేశంలో సమకాలిన పరిస్థితుల కనుగుణంగా సిపిఎం ఆధ్వర్యంలో ప్రజల కోసం అనువైన విధానాలను రూపొందించి పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. గోరంట్ల గ్రామంలో పార్టీ కార్యకర్తలు సాయిధ పోరాట కాలం నుండి నేటి వరకు అనేక నిర్బంధాలను ఆటుపోట్లను ఎదుర్కొని ఎర్రజెండాను కాపాడటం అభినందనీయమని అన్నారు. దోపిడి వ్యవస్థను కూలదొయడం కోసం పేద మధ్యతరగతి వర్గాల ప్రజల ప్రయోజనాలు కాపాడటం కోసం పోరాటాలు నిర్వహించడంలో ఎర్రజెండా అగ్రభాగంలో ఉందని అన్నారు. ఎర్రజెండా ఔన్నత్యం, పోరాటాలు,త్యాగాలు తెలియని అనేకమంది ఇంకా సిపిఎం పార్టీ ఎక్కడుందని మాట్లాడుతున్నారని అలాంటి వారి నోటి మాటలు కట్టి పెట్టడం కోసం పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. తుంగతుర్తి నియోజకవర్గం లో భూస్వాములకు దొరలకు పెత్తందారులకు దడ పుట్టించే విధంగా పోరాటాలు నిర్వహించి పేదలకు వెట్టిచాకిరి నుండి విముక్తి చేయడం పేదలకు భూములు పంచిన చరిత్ర సిపిఎం పార్టీకే ఉందన్నారు. త్యాగాల చరిత్ర గలిగిన సిపిఎం పార్టీ అమరులైన భీమిరెడ్డి నరసింహారెడ్డి,మల్లు స్వరాజ్యం, మల్లు వెంకట నరసింహారెడ్డి, తొట్ల మల్సూరు, దీకొండ వెంకన్న, బద్దం సోమిరెడ్డి, లాంటి అమరుల ఆశయ బాటలో పయనిస్తూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. మేధావులు అభ్యుదయవాదులు విద్యావేత్తలు జరుగుతున్న రాజకీయ పరిణామాలను గమనించి మోసపూరిత వాగ్దానాలు ప్రకటనలు చేస్తున్న పార్టీలను విస్మరించి పేదల కోసం పనిచేస్తున్న సిపిఎం పార్టీని హక్కున చేర్చుకోవాలని అన్నారు.నిరంతరం పేద ప్రజల హక్కుల కోసం, కార్మిక కర్షక విద్యార్థి యువజన మహిళ సమస్యల పైన పోరాటాలు నిర్వహిస్తున్న ఎర్రజెండాను ఆదరించాలని పిలుపునిచ్చారు.రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై మరిన్ని పోరాటాలు నిర్వహించి జిల్లాలో పార్టీని బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు. పార్టీలో చేరిన వారిలో గోరంట్ల గ్రామానికి చెందిన పొట్టబత్తిని లక్ష్మీనారాయణ,దీకొండ రంగయ్య,తడకమల్ల హుస్సేన్,మరికంటి హుస్సేన్, మరిపెద్ది ముత్తయ్య,సైదుల మధుసూదన్ తోపాటు మరికొంతమంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్, రెడ్డి బుర్ర శ్రీనివాస్ సిపిఎం మండల కమిటీ సభ్యులు దికొండ రంగయ్య, బద్దం మల్లారెడ్డి గ్రామ శాఖ కార్యదర్శి కన్నె వీరన్న,నాయకులు దూదిగామ మల్సూర్,గంధసిరి ఎల్లయ్య, తాళ్లపల్లి చంద్రయ్య, మెరుగు దేవయ్య, రాసమల్ల ఆశాలు, రాసమల్ల శ్రీను,దికొండ వెంకన్న, దీకొండ సోమయ్య గంధసిరి వెంకన్న, టిక్య తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట, భిక్కనూర్‌లో ఐపీఎల్ బెట్టింగ్‌పై పోలీసుల ప్రత్యేక దృష్టి




**రాజంపేట మార్చి 22 (ప్రజా జ్యోతి)** నేడు ప్రారంభం కానున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ల నేపథ్యంలో అక్రమ బెట్టింగ్ కార్యకలాపాలను అరికట్టేందుకు భిక్కనూర్ సీఐ సంపత్ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, సూచనల మేరకు రాజంపేట, భిక్కనూర్, మండల పరిధిలో సాధారణ దుస్తుల్లో ఉన్న పోలీసులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్టు. సీఐ సంపత్ శనివారం తెలిపారు. ఐపీఎల్ బెట్టింగ్‌కు అలవాటు పడే వారిలో చాలా మంది తమ ఆర్థిక స్థితిని కోల్పోయి కుటుంబాలను సంక్షోభంలోకి నెట్టుకుంటున్నారని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలను అడ్డుకోవడం కోసం టెక్నికల్ టీం, స్పెషల్ టీంల సహాయంతో బెట్టింగ్ నిర్వహించే వారిని గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇటీవల కొన్ని ప్రభుత్వ నిషేధిత బెట్టింగ్ యాప్‌లను ఉపయోగిస్తూ, ఆన్లైన్ ద్వారా బెట్టింగ్‌కు పాల్పడుతున్న ఘటనలు వెలుగుచూశాయని, ఇలాంటి యాప్‌లను ప్రమోట్ చేసిన వారిపై ఇప్పటికే కేసులు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ యాప్‌లను వినియోగిస్తూ బెట్టింగ్‌కు పాల్పడే వారిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బెట్టింగ్ గురించి సమాచారం తెలిసిన వారు 100 నెంబర్‌కు లేదా భిక్కనూర్ సీఐ సంపత్ (ఫోన్: 8712686153) నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పోలీసులు హామీ ఇచ్చారు.

## పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన సీఐ



**రాజంపేట మార్చి 22 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని శనివారం బిక్కనూర్ సీఐ సంపత్ సందర్శించారు. పదో తరగతి పరీక్షల నేపథ్యంలో బందోబస్తును పరిశీలించారు. పరీక్ష కేంద్రాన్ని పరిశీలించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. అదనంగా, బందోబస్తు సిబ్బందికి పలు సూచనలు అందించారు. విద్యార్థులకు ఎలాంటి అవాంతరాలు కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు ఉండేలా చూడాలని సూచించారు. పరీక్షా కేంద్రం సమీపంలో అనవసరంగా తిరిగే వ్యక్తులపై పోలీసు దృష్టి ఉంటుందని హెచ్చరించారు. ఈ సందర్శన సందర్భంగా రాజంపేట ఎస్సై పుష్పరాజ్, ఇతర పోలీసు సిబ్బంది కూడా పాల్గొన్నారు.

### పాత కాంగ్రెస్ కార్యకర్తలను కలుపుకుపోవడానికి
## తాను సిద్ధమని పత్రిక సమావేశం
– తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీ కార్పొరేషన్ చైర్మన్ కాసుల



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 22.** తానుబాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న పాత కాంగ్రెస్ కార్యకర్తలను కలుపుకుపోవడానికి తాను ఎప్పుడు సిద్ధమని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. శనివారం బాన్సువాడ పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన ఎమ్మెల్యే పోచారంతో కలిసి పనిచేస్తున్నామన్నారు.

## ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్సీ కవిత రాక

**ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ మార్చ్ 22.** కామారెడ్డి జిల్లా, బాన్సువాడ కు ఈనెల 24న పట్టణంలోని పెద్ద మజీద్(జమ మజీద్)వద్ద బాన్సువాడ నియోజకవర్గ మైనారిటీ సోదరులకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు బీఆర్ఎస్ బాన్సువాడ నియోజకవర్గ మైనారిటీ సోదరులకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు బీఆర్ఎస్ నాయకుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జుబేర్ తెలిపారు.



ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విచ్చేస్తున్నారని ఈ కార్యక్రమానికి ముస్లిం సోదరులు హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

### జిల్లా విద్యాశాఖ అధికారుల నుంచి
## ఎలాంటి పర్మిషన్ లేని శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం!
– బాన్సువాడ మండల విద్యాధికారికి వినతిపత్రం అందచేసిన విద్యార్థి సంఘాల నాయకులు!





**(ప్రజా జ్యోతి) ఆర్ సి బాన్సువాడ మార్చి 22.** బాన్సువాడ పట్టణ కేంద్రంలో ఉన్న శ్రీ నారాయణ,శ్రీ చైతన్య ప్రైవేట్ స్కూల్ యాజమాన్యలు జిల్లా మరియు మండల విద్యాశాఖ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా జోరుగా ప్రచారాలు కొనసాగిస్తూ అడ్మిషన్లు తీసుకుంటున్నారని (A.I.S.B) (T.N.S.F) (BC.VS) విద్యార్థి సంఘాల నాయకులు బైరాపూర్ రవీందర్ గౌడ్,పుట్ట భాస్కర్,దత్తు (M.E.O) మండల విద్యాధికారి నాగేశ్వరరావుకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాన్సువాడ మండల కేంద్రంలో విద్యాశాఖ నుంచి ఎలాంటి పర్మిషన్ లేకుండానే శ్రీ నారాయణ శ్రీ చైతన్య ప్రైవేట్ స్కూళ్ళ పేరుతో అడ్మిషన్లు తీసుకుంటూ,జోరుగా ప్రచారాలు కొనసాగిస్తూ కరపత్రాలతో,హోల్డింగ్ లతో,ఫ్లెక్సీలతో విద్యార్థులనూ వారి తల్లి,దండ్రులను మబ్బుపెడుతూ మోసం చేస్తున్నారని వారు అన్నారు.మరియు ఇట్టి విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారికి ఫోన్ లో వివరణ కోరగా బాన్సువాడ మండల కేంద్రంలోని శ్రీ నారాయణ శ్రీ చైతన్య ప్రైవేట్ స్కూళ్ళకి ఎలాంటి పర్మిషన్ లేదని,మా విద్యాశాఖ కార్యాలయం నుండి ఆ రెండు ప్రైవేట్ స్కూళ్ళకి ఎటువంటి ధ్రువీకరణ ఇవ్వలేదని ఆయన చెప్పడం జరిగిందని వారు అన్నారు.అలాగే బాన్సువాడ మండల కేంద్రంలో ఉన్న కొన్ని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యలు ఈ విద్యా సంవత్సరం పూర్తి కాకముందే అడ్మిషన్లు తీసుకుంటున్నారని మరియు మరికొన్ని ప్రైవేట్ పాఠశాలలు ఇప్పటికే ప్రచారాలు మొదలుపెట్టరాని వాటిపై కూడా తక్షణమే బాన్సువాడ మండల విద్యాధికారి మరియు జిల్లా విద్యాధికారూలు జిల్లా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో మా (A.I.S.B) (T.N.S.F) (BC.VS) విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృత్తం చేస్తామని వారు తెలిపారు.

## అక్రమ ఇండ్ల నిర్మాణాలపై మున్సిపల్ కార్యాలయం ముట్టడి: బీజేపీ



**బాన్స్ వాడ టౌన్ ప్రజా జ్యోతి 22.** బాన్సువాడ పట్టణంలో అక్రమ ఇండ్లు, 10% భూములు, ఖాళీ స్థలాలకు ఇంటి ఇంటి నంబర్లపై సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం బిజెపి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముట్టడి చేసి కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా బాన్సువాడ పట్టణంలో అక్రమ ఇండ్లు ప్రభుత్వ భూములు కబ్జాపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించడం జరిగిందన్నారు. బాన్సువాడలో విలేకరులు గత కొన్నేళ్లుగా మూడు దఫాలు ప్రభుత్వ స్థలాలను బిపిఎల్ కోట కింద ఇళ్ల స్థలాలను తీసుకోవడం జరిగిందని, ప్రభుత్వం నుండి పొందిన ఇండ్ల స్థలాలను అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేస్తూ విక్రయిస్తున్నారన్నారు. మున్సిపల్ ఎదుట ధర్నా చేస్తున్న బిజెపి నాయకుల వద్దకు అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి వచ్చి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల్లో అక్రమ ఇళ్లపై చర్యలు తీసుకుంటానని అడిషనల్ కలెక్టర్ హామీ ఇవ్వడంతో బిజెపి నాయకులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్ రుద్రూర్ మండల అధ్యక్షులు హరి బీర్కూర్ మండల అధ్యక్షులు సాయి కిరణ్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ బిజెపి జిల్లా కార్యదర్శి శేఖర్ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి హనుమాన్లు ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీత బిజెపి నాయకులు కొనాల గంగారెడ్డి పాశం భాస్కర్ రెడ్డి సాయి సిద్ధార్థ సాయి ప్రసాద్ రామకృష్ణ సాయి రెడ్డి ఉమేష్ అంజయ్య దత్తు యోగి ప్రణయ్ సంతు పటేల్ శివకుమార్ లక్ష్మణ్ హనుమాన్లు పోల్కం గోపాల్ చామకూర సాయిలు సిద్ది బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## స్కానింగ్ కేంద్రాలపై నిఘా పెంచాలి




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 22.** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పి.సి.పి.ఎన్.డి.టి.( గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షా ) చట్టం అమలు కోసం జిల్లా మల్టి మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించబడినది. ఇట్టి సమావేశంలో జిలా జడ్జ్ మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాల్లో రికార్డు లు, రిజిష్టర్ ల నిర్వహణ పకడ్బందీగా ఉండేటట్లు చూడాలి మరియు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షా చట్టం లో గల నిబంధనలు అమలు జరిగేలా పర్యవేక్షించాలి మరియు ఈ చట్టం లోని నిబంధనలు పాటించని స్కానింగ్ కేంద్రాల పట్ల కఠిన వైఖరి తో తగు చర్యలు చేపట్టాలని సూచించారు.కలెక్టర్ మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాలను తరచుగా వైద్య శాఖ అధికారులు తనిఖీలు చేస్తూ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న స్కానింగ్ కేంద్రాల పై తీవ్రమైన చర్యలు చేపట్టాలని, నిబంధనలు పాటించని కేంద్రాల గుర్తింపు రద్దు చేయాలని సూచించారు . ఇట్టి సమావేశం అనంతరం జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ నిబంధనలు పాటించని ఆసుపత్రులకు అనుమతులు మంజూరు చేయకూడదు, ఏవైనా ఆసుపత్రులు రిజిస్ట్రేషన్ లేకుండా ఉంటే వెంటనే వారికి నోటీసులు జారీ చేయాలని తెలిపారు. ఆర్.ఎం.పి.వైద్యుల పట్ల నిఘా పెంచి అర్హత లేకుండా ఆసుపత్రులు నిర్వహిస్తున్న వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని,అర్హత గల వైద్యులు రాసిన మందులనే మెడికల్ షాప్ లలో ఇవ్వాలని మందుల చీటీ లేకుండా మందులు ఇస్తున్న మెడికల్ షాప్ ల పైన చర్యల కోసం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.. నిబంధనలు పాటించని ఆసుపత్రుల పైన స్కానింగ్ కేంద్రాల పైన చట్ట రీత్యా చర్య ల కోసం అవసరమైతే కేసులు పెట్టాలి సూచించారు.. ఈ సమావేశంలో జిల్లా కోర్టు జడ్జి వర ప్రసాద్, అడిషనల్ ఎస్.పి. వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.చంద్రశేఖర్, ప్రోగ్రాం అధికారులు.డా.శిరీష, డా.విద్య, డా.ప్రభు కిరణ్, ఇండియన్ మెడికల్ అసోసియేహన్ కార్యదర్శి డా.అరవింద్ , ఇంచార్జి డెమో వేణుగోపాల్ , ఆరోగ్య విస్తీర్ణ అధికారి చలపతి ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు..

## వర్షానికి నేలకొరిగిన మొక్కజొన్న పంటలు



**రాజంపేట మార్చి 22 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని తలమడ్ల, ఆరేపల్లి, బసవన్నపల్లి, అర్గొండ, గ్రామాలలో శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షానికి మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వర్షపు ప్రభావంతో పంటలు నేలకొరిగాయని సంబంధిత అధికారులు తెలిపారు. క్లస్టర్ ఏఈవోలు శనివారం నష్టాన్ని పరిశీలించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం, మండలంలో మొత్తం 26 ఎకరాల మొక్కజొన్న పంట నేలకొరిగినట్టు గుర్తించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన అధికారులు, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ.శ్రుతి, రాజంపేట మండల ఏఈవోలు, శిల్ప, స్వాతి, బాలకిషన్, స్థానిక రైతులు పాల్గొన్నారు. రైతులు తమ పంట నష్టానికి పరిహారం కోసం ప్రభుత్వాన్ని ఆశిస్తున్నట్టు తెలిపారు. అధికారుల నివేదిక ఆధారంగా ప్రభుత్వ సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటారని సమాచారం.



## బిబిపేటలో ఉపాధి హామీ పనులను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (బిబిపేట) మార్చి 22.** కామారెడ్డి జిల్లా బీబీ పేట మండలం శివారు రాంరెడ్డిపల్లి గ్రామంలో శనివారం ఉపాధి హామీ పనులను మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ పరిశీలించారు. ఉపాధి హామీ పనులలో కూలీల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. వేసవికాలంలో ఉపాధి హామీ కూలీలు తీసుకునే జాగ్రత్తలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కూలీలకు త్రాగునీటి సౌకర్యం, టెంటు వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా తీసుకోని జాగ్రత్తలపై వారికి వివరించారు. పనులలో కూలీల సంఖ్య పెంచి వారి సౌకర్యాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణ చంద్రోదయ కుమార్, ఉపాధి హామీ, సిబ్బంది పాల్గొన్నారు.

### 2025 వ సంవత్సరం బీర్కూర్
## గ్రామపంచాయతీ తైబజార్ నిర్వహించారు!
– మూడు లక్షల 95 వేల రూపాయలకు దక్కించుకున్న గంగరాజులు!



**(ప్రజా జ్యోతి) బీర్కూర్ మార్చ్ 22** కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన తై బజార్ వేలంపాటలో గ్రామస్తులు పాల్గొన్నారు. 2025 వ సంవత్సరం వేలంపాట పోతంగల్ గ్రామానికి చెందిన గంగరాజులు మూడు లక్షల 95 వేల రూపాయలకు వేలం పాట పాడి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తహసిల్దార్ లతా ,ఎంపీడీవో భాను ప్రకాష్, ఎం పి ఓ మహబూబ్, ఇన్చార్జ్ సెక్రెటరీ మోహన్, ప్రకాష్, నాయకులు ఆ వారీ గంగారాం, బస్వరాజ్ పటేల్, బిజెపి నాయకులు వడ్ల బసవరాజ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజంపేట మండలంలో అకాల వర్షం బీభత్సం
– పంటలు దెబ్బతిన్న రైతుల ఆవేదన



**రాజంపేట మార్చి 22 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో శుక్రవారం అకాల వర్షం కురిసింది. ఈ వర్షంతో పెద్ద ఎత్తున పంట నష్టం సంభవించింది. ముఖ్యంగా రైతులు సాగుచేసిన మొక్కజొన్న పంట పూర్తిగా నేలకొరిగింది. వర్షపు నీటిలో తడిసి, కొట్టుకుపోయిన పంటలను చూసి రైతులు తీవ్రంగా మనస్తాపం చెందుతున్నారు. పలు గ్రామాల్లో వర్షపు నీరు రహదారులను ఆక్రమించడంతో రోడ్లు జలమయమయ్యాయి. దాంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే గ్రామాలను పరిశీలించి, రైతులకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని రైతు సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

## మాచారెడ్డి పాల్వంచ మండలంలో అకాల వర్షం బీభత్సం
– పంటలు దెబ్బతిన్న రైతుల ఆవేదన



**మాచారెడ్డి -పాల్వంచ మార్చి 22 (ప్రజా జ్యోతి)** మాచారెడ్డి- పాల్వంచ మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో శుక్రవారం అకాల వర్షం కురిసింది. ఈ వర్షంతో పెద్ద ఎత్తున పంట నష్టం సంభవించింది. ముఖ్యంగా రైతులు సాగుచేసిన వరి పంట పూర్తిగా నేలకొరిగింది. వర్షపు నీటిలో తడిసి, కొట్టుకుపోయిన పంటలను చూసి రైతులు తీవ్రంగా మనస్తాపం చెందుతున్నారు. పలు గ్రామాల్లో వర్షపు నీరు రహదారులను ఆక్రమించడంతో రోడ్లు జలమయమయ్యాయి. దాంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే గ్రామాలను పరిశీలించి, రైతులకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని రైతు సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. కిసాన్ రైతు సంఘం ప్రెసిడెంట్ అంజలి రెడ్డి డిమాండ్ చేస్తున్నారు జి సాయి రెడ్డి ప్రసంగించారు.

## భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా ఉపాధ్యక్షుడు సాలుగారి సాయిరెడ్డి ఆత్మీయ సన్మానం



**మాచారెడ్డి పాల్వంచ మార్చి 22 ప్రజాజ్యోతి** భారతీయ కిసాన్ సంఘ్ సందర్భంగా గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణ చేసి కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీకి వచ్చి రైతుల యొక్క సమస్యలను మార్కెట్ కమిటీకి వివరించి వాటి పరిష్కారం కోసం సలహాలను ఇచ్చిన సాలుగారి సాయి రెడ్డి కి కామారెడ్డి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మినుకూరి బ్రహ్మానందరెడ్డి ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ప్రతి రైతు యొక్క కష్టసుఖాల్లో తోడుంటూ రైతుకు ఎలాంటి సమస్య వచ్చినా ముందుండి సలహాలు సూచనలు ఇస్తూ కరెంటు విషయంలో గానీ మార్కెటింగ్ సమస్యలలో గాని మద్దతు ధర విషయంలో గాని అన్ని సమస్యలను పరిష్కరించడంలో సాయి రెడ్డి అన్న కృషి ఎనలేనిది. ఎవరి స్వార్థం వాళ్లు చూసుకునే ఈ రోజుల్లో నిస్వార్థంగా సేవ చేసేవారు చాలా అరుదు. ఇలాంటి మంచి వ్యక్తిత్వం భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అనుభవిస్తూ రైతు సేవలోనే కాకుండా సామాజిక సేవలో ముందు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## పాదయాత్రకు జగదేవపూర్ బిఆర్ఎస్ నేతల సంఘీబావం

జగదేవపూర్:మార్చి22(ప్రజాజ్యోతి)
మాజీ ఎమ్మెల్యే చందర్ పాదయాత్రకు జగదేవపూర్ మండల బిఆర్ఎస్ నేతలు శనివారం సంఘీభావం తెలిపారు. గొదావరి కన్నీటి గోస పేరుతో పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చందర్



పాదయాత్ర చేపట్టారు. శనివారం గజ్వేల్ మీదుగా మర్కూక్ మండలం ఎర్రవల్లిలో మాజీ సీఎం కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకుంది. జగదేవపూర్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్లు ఉపేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కవిత, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, సీనియర్ నాయకులు సంతోష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు వ్యవసాయ క్షేత్రంలో మాజీ ఎమ్మెల్యే చందర్ పాదయాత్రకు సంఘీబావం ప్రకటించారు. శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చందర్ సాగునీరు కోసం పాదయాత్ర చేపట్టడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని రైతులకు తెలియచేసేందుకు పాదయాత్ర ఎంతో మేలు జరుగుతుందన్నారు.

## సీఎం ఆర్ యఫ్ సహాయ నిధి నిరుపేదలకు వరం

**- కొండపోచమ్మ మాజీ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి**

జగదేవపూర్:మార్చి22(ప్రజాజ్యోతి)
సీఎం ఆర్ యఫ్ సహాయ నిధి నిరుపేదలకు వరం అని కొండపోచమ్మ మాజీ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి అన్నారు. జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన రాచమల్ల రేణుక భర్త భూపతి రెడ్డి, బరిగే యాదగిరి భర్త చ%శీ%ద్రయ్య హాస్పిటల్ అధిక ఖర్చుల నిమిత్తము కొండపోచమ్మ మాజీ చైర్మన్



రాచమల్ల ఉపేందర్ రెడ్డి దృష్టి తీసుకుపోగా సీఎం ఆర్ యఫ్ దరఖాస్తు చేసుకోగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు చొరవతో సీఎం ఆర్ యఫ్ చెక్కు మంజూరు చేయించారు. లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను రాచమల్ల రేణుక కు రూ. 19,500 బరిగే యాదగిరి కు రూ. 15,500 కొండపోచమ్మ మాజీ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. వీరితో పాటుగా కొండాపూర్ మాజీ సర్పంచ్ తిగుళ్ల జహంగీర్, మాజీ ఉప సర్పంచ్ జూపల్లి భాస్కర్, బీ ఆర్ యస్ గ్రామ శాఖ అధ్యక్షులు జూపల్లి మధు, కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ ముక్కెర గీత నాగరాజు, బొల్లు ఐల్లయ్య యాదవ్ , కేశమైన మహేందర్ యాదవ్, గోదల శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు ను సన్మానించిన

రాయపోల్ మార్చి 22 ప్రజా జ్యోతి:
సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహిళ అధ్యక్షురాలు పబ్బ మాధవి అశోక్ లను శనివారం వారి స్వగృహంలో దుబ్బాక నియోజకవర్గ బిఆర్ఎస్ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్ సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ నిరుపేదల పెళ్లిలకు పుస్తె మట్టెలు దైవ కార్యక్రమాలు గ్రామంలోనైనా పరిసర ప్రాంతాల్లో ఎక్కడ జరిగిన



హాజరై తోచినంత సహాయం చేస్తున్నారు. ఇలాంటి వారికి ఆ భగవంతుడు నిండు నూరేళ్లు చల్లగా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వంచ జనార్ధన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పులుగారి అంజనేయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల వికాస ఆధ్వర్యంలో ప్రపంచనీటి దినోత్సవం

చిన్నకోడూర్ ,మార్చి 22(ప్రజా జ్యోతి):మండల పరిధి రామునిపట్ల, గోనేపల్లి జడ్.పి.హెచ్.ఎస్ ప్రాథమిక పాఠశాలలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినవోత్సవం. సందర్భంగా అవగాహన ర్యాలీ భావితరాలకు నీటి కొరత లేకుండా చేయాలని ప్రతి ఒక్కరు నీటి ప్రాముఖ్యతను గురించి తెలుసుకోవాలని అన్నారు నీటిని పొదుపుగా వాడుకోవాలి నిలువ పెంచాలన్నారు ఈ సందర్భంగా బాలవికాస కోఆర్డినేటర్స్ మాట్లాడుతూ నేటి ప్రాముఖ్యత గురించి తెలుసుకొని భవిష్యత్తులోనే బాధ్యత తరాలకు నీటి కొరత లేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు ఇంటి వద్ద నిర్మించుకోవాలి, పొలాల వద్ద , చెట్లను నాటి పర్యావరణ సమతుల్యత కాపాడాలని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్లు జేరిపోతుల శ్రీనివాస్, తాళ్లపల్లి సరూప ఎల్ల గౌడ్, జెడ్పిహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల బృందం, బాలవికాస కోఆర్డినేటర్లు, పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ అబద్దాలతో గద్దెనెక్కింది

### రైతులని అరిగోస పెడుతుంది

### మల్లన్న సన్నిధిలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల



కొమురవెల్లి,మార్చి 22,(ప్రజాజ్యోతి)
తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామిని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డితో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించింది ఆలయ అధికారులు అర్చకులు సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం మల్లన్నకు బోనాలు ముఖ మండపంలో పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకుని గర్భ గుడి లో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అధికారులు శాలువాతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు వారి వెంట ఆలయ ఈవో రామాంజనేయులు ఏఈఓ బుద్ధి శ్రీనివాస్ ఆలయ ప్రధాన అర్చకుడు మహదేవుని మల్లికార్జున్ అర్చకులు మహదేవుని రవి మహదేవుని మనోహర్ మహదేవుని వినయ్ మల్లికార్జున్ తదితరులు ఉన్నారు

అబద్దాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ:- రాష్ట్రంలో నెరవేరని గ్యారెంటీ లతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని రైతులను అరిగోస పెడుతుందని రాష్ట్రంలో నీటి కరువు వచ్చిందని దానితోపాటు రాష్ట్రం అప్పుల ఊబిలోకి వెళ్లిందని రేవంత్ అసమర్ధత వల్ల రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని మండిపడింది కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులకు 24 గంటల కరెంటుతో అన్ని ప్రాజెక్టులు నిండికుండలా ఉన్నాయని రేవంత్ రెడ్డి గద్దెనెక్కిన తర్వాత రాష్ట్ర మొత్తం నష్టాలల్లో మునిగిపోయిందని రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ దే అధికారమని ధీమా వ్యక్తం చేసింది

వినతి పత్రం అందజేసిన ఆటో డ్రైవర్లు:- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు కొముురవెల్లి మండల ఆటో యూనియన్ అధ్యక్షుడు సార్ల సురేష్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు ఆటో డ్రైవర్ల పరిస్థితి ఇబ్బందిగా మారిందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యను పరిష్కరిస్తామని తెలిపింది



ఈ కార్యక్రమంలో కొమరవెల్లి మండల అధ్యక్షుడు గీసా బిక్షపతి మాజీ జెడ్పిటిసి సిల్వేరి సిద్ధప్ప మాజీ సర్పంచులు పచ్చిమట్ల స్వామి భీమనపల్లి కరుణాకర్ టిఆర్ఎస్ నాయకులు సార్ల కిష్టయ్య గొల్లపల్లి కిష్టయ్య కొండా శ్రీధర్ ముత్యం నరసింహులు గౌడ్ గజ్జె వెంకటేష్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## సింగిల్‌గానే అధికారంలోకి వస్తాం

**- ప్రతి ఒకరు కేసీఆర్ లాగా తయారు కావాలి**
**- తెలంగాణ హక్కుల కోసం ఉద్యమం చేయాలి**
**- కాంగ్రెస్ అబద్దాలతో అధికారంలోకి వచ్చింది**
**- హామీలు అమలు చేయడంలో విఫలం**
**- ఏపిలో కూటమి లేకుంటే మళ్లీ జగన్ వచ్చేవారు**
**- బిఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్**

మర్కూక్ మార్చి 22(ప్రజాజ్యోతి)
వచ్చే ఎన్నికల్లో సింగిల్ గానే పోటీ చేస్తాం.. మళ్ళీ తెలంగాణలో అధికారంలోకి వస్తాం.. ప్రతి కార్యకర్త కెసిఆర్ లా తయారై తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి.. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బిఆర్ఎస్ మాత్రమే.. అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను అమలు చేయడంలో విఫలమైంది.. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుంది.. తెలంగాణ ప్రజల కోసం బిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని బిఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. గోదావరి కన్నీటి గోస తీర్చాలని కాళేశ్వరం నీళ్లను పంటపొలాలకు అందించాలని కోరుతూ రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేపట్టిన పాదయాత్ర శనివారం మర్కూక్ మండలం ఎర్రవల్లిలో కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకుంది. ముందుగా మాజీ ఎమ్మెల్యే కోరకంటి చందర్ పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ నేతలు కేసిఆర్ కు నాగలిని బహూకరించారు. అనంతరం కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేశామని గుర్తు చేశారు. పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని వివరించారు. ఆనాడు మోడి నా మెడపై కత్తిపెట్టిన తెలంగాణ కోసం నేను ఎక్కడ వెనుకడుగు వేయలేదని స్పష్టం చేశారు. తెలంగాణను ఆనాడు ఇందిరా గాంధీ మోసం చేసిందని విమర్శించారు. ఆనాడు బలవంతంగా తెలంగాణను ఆంధ్రలో కలిపారని ప్రత్యేక రాష్ట్రం కోసం మళ్లీ దశ తెలంగాణ ఉ



ద్యమాన్ని ప్రారంభించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత బిఆర్ఎస్ కే దక్కుతుందన్నారు. ఉద్యమాలు బిఆర్ఎస్ కు కొత్త కాదని ఈ నేలపై ఎవరు శాశ్వతం కాదని ప్రజా సమస్యల పరిష్కారమే బిఆర్ఎస్ ఎజెండగా పోరాటం చేస్తుందని తెలిపారు. పదేళ్ల తెలంగాణ బిఆర్ఎస్ పరిపాలనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసామని చెప్పారు. మ్యానిఫెస్టులో పెట్టని రైతుబంధు, కళ్యాణ్ లక్ష్మి పథకాలను తెలంగాణ ప్రజలకు రైతులకు అందించిన ఘనత బిఆర్ఎస్ కే దక్కిందన్నారు. అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ఒక్క హామీ కూడా అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుందని, సాగు, తాగునీరు లేక ప్రజానీకం రైతాంగం ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రైతుల పక్షాన బిఆర్ఎస్ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. మోసపోయిన తెలంగాణ కోసం బతికించుకోవడానికి ప్రతి ఒక్కరు కేసీఆర్ లా తయారు కావాలని కోరారు. రానున్న సాధారణ ఎన్నికల్లో బిఆర్ఎస్ సింగిల్ గానే పోటీ చేస్తుందని మళ్లీ అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.

కూటమి లేకుంటే జగన్ వచ్చేవారు ఏడాది క్రితం జరిగిన సాధారణ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో కూటమి లేకుంటే జగన్ అధికారంలోకి వచ్చేవారని కూటమి వల్లనే చంద్రబాబు గెలిచారని మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి పెట్టుకోవడం వల్ల జగన్ ఓటమి చెందారని లేకపోతే జగన్ రెండోసారి అధికారంలోకి వచ్చేవారని వ్యాఖ్యానించారు. ఏపిలో జగన్, తెలంగాణ బిఆర్ఎస్ ప్రతిపక్షంలో ఉన్నామని చెప్పారు. బెల్లం ఉన్న కాడికి ఈగలు వస్తాయని సిరి సంపదలు ఉన్న తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని ఆరోపించారు.

కొరుకంటిని అభినందించిన కేసీఆర్ గోదావరి గోస..కాళేశ్వరం నీళ్ల సాగుకు అందించాలని కోరుతూ రామగుండం మాజీ ఎమ్మెల్యే కొరుకంటి చందర్ రామగుండం టు ఎర్రవల్లి రెండు వందల మందితో పాదయాత్ర చేపట్టారు. వారం రోజులుగా పాదయాత్ర కొనసాగింది. రెండు వందల మంది 180 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించారు. కొరుకంటి పాదయాత్రకు సిద్దిపేట జిల్లాలో రోడ్డు గుండా బిఆర్ఎస్ నేతలు భారీ మద్దతు ప్రకటించి పాదయాత్రలో పాల్గొన్నారు. శనివారం కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి పాదయాత్ర చేరుకుని ముగిసింది. ఈ సందర్భంగా కేసీఆర్ కొరుకంటిని ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ సమస్యలను, గోదావరి గోసను, కాళేశ్వరం గురించి పాదయాత్రతో తెలంగాణ సప్త సమాజానికి తెలియజేయడం కర్తవ్యంగా భావించాలన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, పుట్ట మధు, మాజీ ఎఫ్ డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ లో అంకెలు పెంచుతున్నారు తప్ప ఖర్చు చేయడంలేదు

- చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపులేవి
- ఆటకెక్కిన అంబేద్కర్ అభయహస్తం పథకం
- డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్.

మెదక్ (ప్రజాజ్యోతి) మార్చి 22,
బడ్జెట్ లో అంకెలు పెంచుతున్నారు తప్ప..ఖర్చులుమాత్రం చేయడం లేదని దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్ )రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ విమర్శించారు. శనివారం మెదక్ లోని టిఎన్జీవో భవన్ లో (డి హెచ్ పి ఎస్) మెదక్ జిల్లా మూడో మహాసభ కు ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడారు. 2025- 26 ఆర్థిక సంవత్సరంలో రూ 3,04,965 కోట్ల రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ లో దళితుల సంక్షేమానికి రూ 40,231, 61 కోట్లు కేటాయించారని ఆరోపించారు.ప్రభుత్వం ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపు జరగలేదని అంబేద్కర్ అభయహస్తానికి ఏటా రూ 750 కోట్లు కేటాయిస్తామన్న వాగ్దానం నిలబెట్టుకోలేకపోయిందని విమర్శించారు. బడ్జెట్ ను సవరించి దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి వారి ప్రత్యక్ష ప్రయోజనాల కోసం ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు 18 శాతం ఉన్న దళితులకు ప్రతి ఏటా బడ్జెట్లో అంకెలు పెంచుతూ ఖర్చులు మాత్రం చేయడం లేదని ఆవేదనవ్యక్తం చేశారు 2024- 25 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన బడ్జెట్ లో నూటికి 30శాతం కూడా ఖర్చు చేయలేదన్నారు. 2023- 24 బడ్జెట్ లో రూ 13,617 కోట్లు ఖర్చు చేయలేదని ఆర్థిక మంత్రి శాసనసభలో ప్రకటించడం విడ్డురంగా ఉందన్నారు కాగితాల్లో అంకెలు పెద్ద మొత్తాలలో పెంచుతున్నారని అవి ఖర్చు చేయట్లేదన్నారు. ఈ ఏడాది ఖర్చు కానీ నిధులను సబ్ ప్లాన్ చట్టం ప్రకారంగా వచ్చే ఏడాది బడ్జెట్ లో ఖర్చు చేయాలన్నారు. సబ్ ప్లాన్ చాటిగం చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని చెప్పారు. దళితుల యొక్క ఆవాసాలు, విద్యా,వైద్యం,రహదారులు, త్రాగునీరు వంటి మౌలిక ప్రత్యక్ష ప్రయోజనాలపై దృష్టి సారించలేదని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 64 లక్షల జనాభా కలిగిన దళితులకు కనీస ప్రాథమిక అవసరాలు తీర్చే విధంగా బడ్జెట్ ను సవరించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ఏ బి సి గ్రూపులుగా విడగొట్టిన



ప్రభుత్వం, పెరిగిన దళిత జనాభా దామాషా ప్రకారంగా రిజర్వేషన్లు పెంచలేదని ఆరోపించారు. గత ఏడాది క్రిందట చేవెళ్ల డిక్లరేషన్ ప్రకటించిన ప్రభుత్వం ఏటా రూ 750 కోట్లు కేటాయిస్తామని, రూ 12 లక్షలు అంబేద్కర్ అభయహస్తం కింద కేటాయిస్తామన్న మాటకు ఈ బడ్జెట్ లో నయా పైస కేటాయించలేదన్నారు. మూడు కార్పొరేషన్లుగా విడగొట్టి దళితుల యొక్క మౌలిక అభివృద్ధికి కృషి చేస్తామన్న మాట నీటి మూటగా మారిందని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి 14 మాసాలు గడిచినప్పటికీ దళిత అభివృద్ధి శాఖకు ఎందుకు మంత్రిని నియమించలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళితుల అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలు పెండింగ్ లో ఉండటం సరికాదన్నారు. హాస్టల్ లో అద్దె భవనాల చెల్లింపులో జాప్యం జరుగుతుందన్నారు .ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం బాధితులకు సరైన సమయంలో చెల్లించడం లేదన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న దంపతుల ప్రోత్సాహకాలు కూడా ఏళ్ల తరబడి పెండింగ్లో ఉంటున్నాయని చెప్పారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలు 2016 నుంచి నేటి వరకు పెండింగ్ ఉండటం విచారకరమన్నారు. గత ఏడాది సుమారు పది శాఖలకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేసిన దాఖలాలు లేవన్నారు. పేదల భూ పంపిణీ ఊసే లేదన్నారు. దాడులకు గురవుతున్న వారికి నష్టపరిహారం తక్షణ సహాయం అందించడం లేదన్నారు.పునరావాసం కల్పించడం లేదని చెప్పారు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం హైపర్ కమిటీ సమావేశం జరగట్లేదని విమర్శించారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల పై నోడల్ ఆఫీసర్ ద్వారా ఆడిట్ చేయించాలని డిమాండ్ చేశారు.సబ్ ప్లాన్ నిధులలో జవాబు ద్వారా తనాన్ని పెంపొందించాలని ఎస్సీ ఎస్టీ శాఖల సంక్షేమ అభివృద్ధి పథకాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.బడ్జెట్ పై పునరాలోచన చేసి దళిత అభివృద్ధి శాఖకు మంత్రిని నియమించాలన్నారు. చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు సరిపడా నిధులు కేటాయించాలని అంబేద్కర్ అభయహస్తానికి ఏటా 750 కోట్ల రూపాయలు కేటాయిస్తామన్న మాట నిలబెట్టుకోవాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా మాజీ కార్యదర్శి ఆకిరెడ్డి రాజిరెడ్డి,ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పానుగంటి నందం, నూతన కౌన్సిల్ ఎన్నుకోవడం డి హెచ్ పిఎస్ జిల్లా నాయకులు బి సంతోష, సంగమేశ్వర్, కిషన్ శ్రీనివాస్, బిక్షపతి,వినయ్, ఎర్రదాసు లక్ష్మణ్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదలకు సీఎం సహాయ సహాయనిది వరం.

రాయపోల్ మార్చి 22 ప్రజా జ్యోతి.
నిరుపేదలకు సీఎం సహాయ నిధి పథకం ఎంతో వరం లాంటిదని బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు హనుమండ్ల రాజిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రానికి చెందిన సంఘం స్వరూప కు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు రూ. 10వేల



500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
మండల కేంద్రానికి చెందిన సంఘం స్వరూప ఇటీవల అనారోగ్య కారణంగా హాస్పిటల్ అయినటువంటి బిల్లులను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లడంతో వారు సీఎం సహాయ నిధి నుండి బాధిత కుటుంబానికి 10,500 రూపాయలు చెక్కును ఇప్పించడం జరిగిందన్నారు .ఇట్టి చెక్కును బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల యూత్ నాయకులు మదాసు మురళీ మైనార్టీ నాయకులు రఫీ తదితరులు పాల్గొన్నారు.

## గురువే.. జ్ఞాన దీపం

- తల్లిదండ్రులే దేవుళ్ళు
- సిద్దేశ్వరానందగిరి మహారాజ్

జహీరాబాద్, మార్చ్ 22( ప్రజా జ్యోతి న్యూస్ )
ఝురాసంగం గురువు లేనిదే విద్య లేదు. విద్య లేనిదే జ్ఞానం లేదు. అందుకే గురువే జ్ఞాన దీపమని, తల్లి దండ్రులు జన్మనిచ్చి ప్రత్యక్ష దేవుళ్ళు అయితే మనల్ని గురువులు విజ్ఞాన వంతులుగా



తీర్చిదిద్దడానికి వారు చేస్తున్న కృషి వెలగట్టలేనిదని బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ 1008 మహామండలేశ్వర్ డాక్టర్. మహంత్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ అన్నారు. మహామండలేశ్వర గా నియమితులైన సందర్భంగా శనివారం ఆశ్రమంలో 2017 -2020 వేద విద్యను అభ్యసించిన విద్యార్థులు పాదపూజ నిర్వహించి సన్మానించారు. ఈ సందర్భంగా సిద్దేశ్వరానందగిరి మహారాజ్ మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులను, విద్య నేర్పిన గురువు లను, రాష్ట్రాన్ని దేశాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. వేద విద్యను అభ్యసించిన విద్యార్థులు పురాతనమైన ఆలయాలను సందర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, వేద పాఠశాల ఆచార్యులు శివ శంకరయ్య స్వామి, అర్చకులు శ్రీపాద స్వామి, వేద పాఠశాల విద్యార్థులు భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి..

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మార్చ్ 22



ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం వెల్దుర్తి మండలం మంగళపర్తి గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సమయం 7 గంటల 30 నిమిషాలకు మంగళపర్తి గ్రామానికి చెందిన గద్దె దశరథ తండ్రి భూమయ్య 54 సం" తన పొలం వద్ద బోరు మోటర్ స్టార్టర్ని ఆఫ్ చేసే సమయంలో, ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి తన తండ్రి మృతి చెందాడని మృతుని కొడుకు గద్దె రఘు వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్దుర్తి ఎస్ఐ రాజు తెలిపారు.

## రెండో రోజు జిల్లాలో ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు నిర్వహణ

మెదక్ (ప్రజాజ్యోతి )మార్చి-22 ,2025 పదవ తరగతి పరీక్ష లు జరుగుతున్న సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల గురుకుల కళాశాల, మరియు పాఠశాల ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని శనివారం లికలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా చూసి..విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? ఎన్ని గంటలకు ప్రశ్న పత్రాలు కేంద్రానికి చేరుకున్నాయి, ఆ సమయంలో పోలీస్ ఎస్కార్ట్ ఉందా? తదితర వివరాలను చీఫ్ సూపరింటెండెంట్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తాగునీటి వసతి అందుబాటులో ఉందా? లేదా? అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ అధికారులకు సూచించారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం ఉండకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా, పక్కాగా పరీక్షలు జరిపించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల కళాశాల, పాఠశాల ప్రిన్సిపల్ స్వర్ణలత చీఫ్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.



## కానరాని మరమ్మత్తులు..తరచూ లీకేజీలు

జగిత్యాల టౌన్,మార్చి 22, (ప్రజాజ్యోతి)
ప్రజల గొంతు తడపాల్సిన తాగునీరు వృథాగా పోతోంది. జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డుల్లో తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా మారింది. తాగునీటి పైపులైన్లు ఎప్పుడు పగిలిపోతాయో, వాటికి ఎప్పుడు మరమ్మత్తులు చేస్తారో ఎవరికి తెలియని అయోమయ పరిస్థితి నెలకొన్నది. ఒకవేళ మరమ్మత్తులు చేసిన నామమాత్రంగానే చేస్తున్నారు,మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డుల్లో నెలల తరబడి తాగునీరు వృథాగాపోతున్న పట్టించుకునే వారే కరువయ్యారు. ప్రధానంగా వాటర్ ట్యాంకుల వద్ద పరిస్థితి అధ్వానంగా మారింది. పగిలిన పైపులైన్లకు కనీస మరమ్మతులు లేక నెలల తరబడి తాగునీరు వృథాగా పోతోంది. అనేక చోట్ల గేట్వాల్వ్లకు ఏళ్లతరబడి కనీస మరమ్మతులు లేక వాల్వు తిప్పగానే నీరంతా బయటకొచ్చి రోడ్లపై పారుతున్నది. పలుచోట్ల వాల్వ్ వద్ద నల్లాలు వచ్చే సమయంలో చెరువులు తలపిస్తున్నాయి. గాంధీనగర్ వద్ద పైపు పగిలి గత కొన్ని రోజుల నుండినీరు నెలపాలవుతున్నది. కానీ అధికారులకు ఏమాత్రం కనిపించడం లేదు, పరిశుభ్రమై తాగునీటిని ప్రజలకు సరఫరా చేయాల్సి అధికారులు తాగునీటి కలుషితంపై కనీస చర్యలు చేపట్టడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. నల్లా నీటి సరఫరా విషయంలో తగిన చర్యలు తీసుకొని తమ ఇక్కట్లు తీర్చాలని ప్రజలు వేడుకుంటున్నారు.



## నీరు వృధాగా పోకుండా ఉండాలంటే మీటర్లు బిగించాలి


హరీష్ జగిత్యాల.

గత పాలకులు 200 రూపాయలకే నల్ల కనెక్షన్ ఇవ్వడం మూలంగా నీటి విలువ తెలియడం లేదు. ఈ నీరు వృధా కాకుండా ఉండాలి అంటే ప్రతి ఒక నల్ల కనెక్షన్ కు మీటర్లు బిగిస్తే మున్సిపాలిటీకి ఆదాయము మరియు నీరు వృధా పోకుండా అరికట్టిన వారము అవుతాము.

## జగిత్యాల పట్టణ మున్సిపల్ కమిషనర్ గా స్పందన.

జగిత్యాల టౌన్,మార్చి 22, (ప్రజాజ్యోతి)
జగిత్యాల నూతన మున్సిపల్ కమిషనర్ గా స్పందన మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.ఇంచార్జి కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న చిరంజీవి స్థానంలో కమిషనర్ గా స్పందన నియమితులు కాగా శనివారం రోజు ఆమె బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ స్పందన కు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమిషనర్ స్పందన మాట్లాడుతూ పట్టణ పారిశుధ్యానికి పెద్దపీట వేస్తూ, పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందు ఉంచేందుకు కృషి చేస్తామన్నారు.



## కరీంనగర్ లో జరిగే సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

జగిత్యాల్ టౌన్,మార్చి22,(ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లా బి ఆర్ యస్ పార్టీ కార్యాలయంలో ఈ నెల 23న కేటీఆర్ పాల్గొను కరీంనగర్ లో జరుగు సన్నాహక సమావేశము గురించి జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అధ్యక్షతన జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి నియోజకవర్గం ముఖ్య నాయకులు,





కార్యకర్తల తో సమావేశం.ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్,మాజీ జడ్పీ చైర్మన్ శ్రీమతి దావ వసంత సురేష్, డీసీమ్స్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,మాజీ మార్కుఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి, మండలాల అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ లు, మాజీ ఎంపీపీ, ప్యాక్స్ చైర్మన్ లు మాజీ ఏఎంసి చైర్మన్లు మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీ లు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కేటీఆర్ ఈ నెల 23జరుగు సన్నాహక సమావేశాన్ని జగిత్యాల జిల్లా నుండి తరలివెల్లి విజయవంతం చేయాలనీ పేర్కొన్నారు. కేసీఆర్ పార్టీ స్థాపించి సిల్వర్ జూబ్లీ జరుపుకోబోతున్నాం.ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ సాధించారాని, ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టి ప్రజల గుండెల్లో నిలిచారని పేర్కొన్నారు.

## జగిత్యాల మండలం లోని హైదర్ పల్లి గ్రామంలో విషాదం



పడస వెంకటి అనే రైతుకు చెందిన సుమారు ఒక లక్ష రూపాయల విలువ గల గేదే గత రాత్రి పిడుగు పాటుకు మృతి.

## జ్యోతి హై స్కూల్ లో పిల్లలచే ఎల్ ఈ డి బల్బుల తయారీ

జగిత్యాల టౌన్,మార్చి 22, (ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీలో ఎల్.ఈ.డి బల్బులను తయారీ చేయడం నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ శ్రీ బియ్యల హరి చరణ్ రావు తెలిపారు.ఈ సందర్భం గా వారు మాట్లడుతూ తెలంగాణ ఇన్నోవేటర్, వైజ్ఞానిక తపస్వి, సెన్సార్ మల్లేశం ఆధ్వర్యంలో ఎల్ ఇ డి బల్బ్ లు విద్యార్థుల చే తయారు చేయించటం జరిగింది అని అన్నారు. అదే విధంగా మన గ్రామంలో మన జిల్లాలో, మన రాష్ట్రంలో, మనదేశంలో ప్రాడక్ట్ తయారవుతే యువతకు ఉపాధి కల్పన జరుగుతుందని ఉద్దేశంతో మేకిన్ ఇండియా, వోకల్ ఫర్ లోకల్ ప్రోడక్ట్ కు ప్రాధన్యత ఇవ్వాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు విద్యార్థులకు ప్రోడక్ట్ మేకింగ్ నేర్పిస్తే నిరుద్యోగ సమస్యతో బాధపడకుండా ఉపాధి కల్పించే స్థాయిలో ఎదుగుతారని ఉద్దేశంతో ఎలక్ట్రానిక్ ప్రోడక్ట్ మేకింగ్ వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగింది అని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ది యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ మిషన్ ఈ వర్క్ షాప్ కి స్ఫూర్తినిచ్చిందన్నారు.ఈ వర్క్ షాప్ మార్చి 21-24 తేదీలలో జరగనుండగా, మొదటిరోజు దాదాపు 376 మంది విద్యార్థులు స్వయంగా ఎల్ఈడి బల్బులను తయారు చేసుకొని వారికి ఇంటికి తీసుకువెళ్లడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమం చిన్నారులకు విద్యార్థి దశ నుండే వారికి వివిధ రంగాల్లో మెలుకువ నేర్పించడానికి ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, ఉపాధ్యాయ బృందం, ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .






## మామిడి రైతులను పరామర్శించిన మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత



జగిత్యాల అర్బన్,మార్చి 22, (ప్రజాజ్యోతి)
శనివారం రోజు సారంగాపూర్ మండలం లక్ష్మీదేవి పల్లె గ్రామంలో శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన మామిడి రైతులను పరామర్శించి ధైర్యం చెప్పిన జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ ప్రభుత్వంతో పాటు ప్రకృతి కూడా రైతులపై పగబట్టిందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతో ఒకవైపు సాగునీరు లేక ఎండిపోతున్న పంటలు మరోవైపు చెడగొట్టు వానలతో రైతులు నష్టపోయారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రైతు పక్షపాతి పార్టీ అని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రైతులకు ఇచిన్న మోసపూరిత హామీలు అమలయ్యే వరకు రైతుల పక్షాన పోరాడుతామని అన్నారు.నియోజకవర్గంలో పంట నష్టని అంచనా వేసి వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఒకవైపు రుణమాఫీ కాక రైతుబంధు రాక పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని అన్నారు.
ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తెలురాజు,పార్టీ సీనియర్ నాయకులు సాగి సత్యం రావు కొలుముల రమణ,జగిత్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మాజీ మెంబర్ ఎండబెట్లప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ చిన్న జయంతి బ్రహ్మోస్తవాల ఏర్పాటులను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

- ప్రసిద్ధ పుణ్య క్షేత్రం కొండగట్టు చిన్న జయంతి ఉత్సవాల ఏర్పాట్ల సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ లు
- ఆలయ అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలెక్టర్, ఎస్పీ సమావేశం..
- ౹హనుమాన్ జయంతి ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా తరలివచ్చే భక్తులకు సరైన వసతులు కల్పనపై సమీక్ష

జగిత్యాల బ్యూరో, మార్చి22, ప్రజాజ్యోతి:
జగిత్యాల జిల్లాలోని కొండగట్టు లో జరిగే 11 ఏప్రిల్ 2025 నుండి 13 ఏప్రిల్ 2025 వరకు జరిగే చిన్న హనుమాన్ జయంతి బ్రహ్మోత్సవ ఏర్పాట్లును పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.
కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి చిన్న హనుమాన్ జయంతి బ్రహ్మోత్సవాలు సందర్భంగా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ .జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. 11 ఏప్రిల్ 2025 తేదీ నుండి 13 ఏప్రిల్ 2025 వరకు జరిగే చిన్న హనుమాన్ జయంతి ఏర్పాట్లు పై కలెక్టర్ స్వయంగా అధికారులతో కలిసి భక్తులకు స్నానమాచరించే పరిసరాలను పరిశీలించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఇబ్బంది కలగకుండా లైట్స్, చలవ పందిర్లు ఏర్పాటు చేయాలని అన్నారు.
త్రాగునీరు, మొబైల్ టాయిలెట్స్ , ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.ఆలయ ప్రాంగణం ఆలయ పరిసరాలలో నిత్యం శానిటేషన్ నిర్వహించాలని తెలిపారు.భక్తులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు లను సిద్ధం చేయాలని ఆయా శాఖ అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జగిత్యాల్ ఆర్డీవో డిపిఓ మదన్ మోహన్ డీఎస్పీ రఘు సీఐ ఎస్ఐ ఎమ్మార్వోలు ఎంపీడీవోలు టెంపుల్ ఈఓ మున్సిపల్ అధికారి , మిషన్ భగీరథ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి అరకొర నిధులు

### రాష్ట్రంలో మెరుగైన విద్య కోసం సర్కారు ఆలోచించడం లేదు

### ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెంట అంజయ్య

ముస్తాబాద్ మార్చి 22(ప్రజాజ్యోతి)
రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేటాయించబడిన నిధులు అరకొరగా ఉన్నాయన్నారు రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు పెంట అంజయ్య.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తన వార్షిక బడ్జెట్లో విద్యారంగానికి సరిపడా నిధులు కేటాయించకపోవడం శోచనీయం అన్నారు.ఈ బడ్జెట్ విద్యావ్యవస్థను చాలా తీవ్ర నిరాశకు గురి చేసినట్టుగా ఉదన్నారు.రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసంగా 15 శాతం నిధులు కేటాయిస్తారని అనుకున్నామన్నారు.కానీ రాష్ట్ర ప్రభుత్వం కేవలం 7.57 శాతం నిధులు కేటాయించి చేతులు దులుపుకుందని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే విద్యా రంగం చాలా వెనుకబడి ఉదన్నారు.ఇలాంటి పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ద్వారా విద్యావ్యవస్థ మరింతగా కుంటుపడేలా ఉదన్నారు.అంతేకాకుండా మేధావి వర్గాన్ని తయారు చేసే పరిశ్రమలుగా,కర్మాగారాలుగా భావించబడే యూనివర్సిటీలకి సహితం రాష్ట్ర ప్రభుత్వం తమ బడ్జెట్ లో కేవలం 500 కోట్లు మాత్రమే కేటాయించబడటం సిగ్గుచేటన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో నిధులు లేక విలవిలాడే పరిస్థితిలో ప్రభుత్వం ఉందా అంటూ? అయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన విద్యావ్యవస్థ.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయినా గాడిలో పెడుతుందని ఆశించిన విద్యారంగానికి మళ్ళీ మొండి చేయే దక్కిందన్నారు.ఈ విషయంలో ప్రస్తుత ప్రభుత్వ నిర్ణయాలు గత ప్రభుత్వాన్ని అనుసరించనట్లుగా ఉడటం విచారంగా ఉందన్నారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు.విద్యారంగానికి తగినన్ని నిధులు కేటాయించి విద్యారంగంలో తెలంగాణని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టాలని ఆశించారు.రానున్న రోజులలో రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి తగిన నిధులు కేటాయించి,విద్యావ్యవస్థ బాగుపడే విధంగా కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఖ



## ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని వికసిత భారత్ యూత్ పార్లమెంట్ స్టేట్ లెవెల్ కి ఎన్నిక

కరీంనగర్ బ్యూరో, మార్చి 22, (ప్రజాజ్యోతి)
స్థానిక ఆల్ఫోర్స్ మహిళ డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన బీకాం తృతీయ సంవత్సరం విద్యార్థిని కుమారి. కనక్ ముందడ వికసిత భారత్ యూత్ పార్లమెంట్ స్టేట్ లెవెల్ కాంపిటీషన్స్ కొరకు ఎన్నిక అయ్యారని కళాశాల కరస్పాండెంట్ శ్రీ వీ రవీందర్ రెడ్డి తెలిపారు.స్థానిక ఎస్ ఆర్ ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న వికసిత భారత్ యూత్ పార్లమెంటు సెలక్షన్స్ నిర్వహించారు. ఈ సంబంధిత కార్యక్రమం కోసం 350 మంది అభ్యర్ధన చేసుకున్నారని దానిలో 150 మంది విద్యార్థులను ఎంపిక చేయగా గత రెండు రోజులుగా ఎస్ఆర్ఆర్ కాలేజీలో నిర్వహించిన పాటవ పరీక్షలలో కేవలం పది మంది విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేశారు. వారిలో కుమారి కనక్ ముందడ ఎంపిక అవడం తమ కళాశాలకు గర్వకారణమని ఆ విద్యార్థినికి పుష్పగుచ్ఛంతో శుభాభినందనలు తెలియజేశారు.హైదరాబాదులో మార్చి 26న జరగబోయే రాష్ట్రస్థాయి యూత్ పార్లమెంటుకు వెళుతున్న సందర్భంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందము హర్షాతిరేకం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీ వి రవీందర్ రెడ్డితో పాటు ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్స్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, అధ్యాపక బృందం, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.



## ప్రతి నీటి చుక్కనూ ఒడిసిపట్టాలి

కరీంనగర్ బ్యూరో, మార్చి 22, (ప్రజాజ్యోతి)
ప్రతి వర్షం నీటి చుక్కను ఒడిసి పట్టాలని, నీటి వృధాను పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.తిమ్మాపూర్ మండలంలోని ఎల్ ఎం డి కాలనీలో గల మిషన్ భగీరథ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం "ప్రపంచ నీటి దినోత్సవం" నిర్వహించారు. మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో, యూనిసెఫ్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ మనుగడకు నీటి లభ్యత కోసం వెతకాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని అన్నారు. వర్షాధార నీటిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైనా ఉందని అన్నారు. మురుగునీరు వెళ్లేందుకు ఇంటిలో పకడ్బందీ ఏర్పాట్లు చేసుకుంటున్నట్టుగానే ప్రతి ఇంట్లో వర్షాధార నీటిని నిల్వ చేసే ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా మరిన్ని చెక్ డ్యాములు, ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన, విలువైన తాగునీరుని సరఫరా చేస్తున్నామని, ఈ నీటిని వృధా చేయరాదని సూచించారు. మిషన్ భగీరథ సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాల్లో ప్రజల ముందే నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని అన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా అసిస్టెంట్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ తాగు నీటి సరఫరా సజావుగా సాగేలా చూడాలని అన్నారు. మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలో ఎక్కడైనా లోపాలు ఉంటే గుర్తించి సరిచేయాలని అన్నారు. నీటి వృధాను అరికట్టేందుకు గ్రామ కార్యదర్శులు ప్రతి ఇంటిలోని నల్లాకు ఆన్ ఆఫ్ ఉండేలా గ్రామస్తులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఓవర్ హెడ్ ట్యాంకులు, సరఫరా చేసే పైపుల నుండి నీరు వృధా కాకుండా చూడాలని, ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని ఆదేశించారు. వేసవి దృశ్య చివరి ఇంటి వరకు తాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా నీటిని వృధా చేయరాదని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్.ఇ కే.రాములు. ఇ.ఇలు అంజన్ రావు, రామ్ కుమార్, ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులు పాల్గొన్నారు.



## మే 19 లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలి

ఎద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజాజ్యోతి), మార్చి -22: ఈ నెల 19, 2025 లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద ఉన్నత చదువులకై అందించే ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఉప సంచాలకులు ఎస్సీ అభివృద్ధి శాఖ , బి.వినోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 సంవత్సరానికి గాను అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు (ఏదైనా 4 సంవత్సరాల డిగ్రీ చదివిన/చివరి సంవత్సరం చదువుతున్న) వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని,అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, జర్మనీ జపాన్, సింగపూర్, సౌత్ కొరియా, మొదలగు దేశాలలో ఉన్నత చదువు చదివేందుకు వెళ్ళేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి గల పెద్దపల్లి జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులు %ష్ట్రజూం:%/వశ్రీఖఅ-స్తుఖఖవజూఖంంఎఎస్త్రశీజ.ఱఅ% ద్వారా మే 19 లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఉప సంచాలకులు ఎస్సీ అభివృద్ధి శాఖ , బి.వినోద్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.
-

## పదవ తరగతి పరీక్షల కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, మార్చి 22, (ప్రజాజ్యోతి)
పదవ తరగతి పరీక్షల కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కరీంనగర్ ముఖరంపురలోని ప్రభుత్వ పురాతన పాఠశాల, వాణినికేతన్ పాఠశాల, మంకమ్మతోటలోని ధన్గర్ వాడి ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కల్పించిన మౌళిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు.ఎలాంటి మాల్ ప్రాక్టీసుకు అవకాశం ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వాచీలు, కాలిక్యులేటర్లు అనుమతించొద్దని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులతో పాటు, సిబ్బందిని నిశిత పరిశీలన అనంతరమే అనుమతించాలని తెలిపారు.
పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు.



## చలివేంద్రం ఏర్పాటు

టేకులపల్లి, మార్చి22, ప్రజాజ్యోతి : వేసవి తీవ్రత దృష్ట్యా మండలంలోని ప్రెగ్గళ్ళ పాడు పంచాయతీలో శనివారం




చలివేంద్రం ఏర్పాటు చేశారు. ప్రెగ్గళ్ళపాడు ప్రధాన సెంటర్లో మాజీ సర్పంచ్ రమాదేవి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రయాణికులకు చల్లని తాగునీరు అందించారు. ఆమె మాట్లాడుతూ రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకోని ప్రజలు ఇబ్బందులు పడకుండా చలివేంద్రం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. బాటసారులు, ప్రయాణికులు వీటిని ఉపయోగించుకోవాలని వారు సూచించారు.

## మానవీయ దృక్పథంతో పనిచేసే అధికారి శిక్షణా సహాయ కలెక్టర్

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
### వరదల సమయంలో అద్భుతమైన పని తీరు
### ఖమ్మం జిల్లాలో అద్భుతమైన సేవలు
### శిక్షణా సహాయ కలెక్టర్ వీడ్కోలు, సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

విధుల నిర్వహణలో మానవీయ దృక్పథం చూపించే అధికారి శిక్షణా సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శిక్షణా సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ వీడ్కోలు, సన్మానసభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి ప్రతి ఒక్క సివిల్ సర్వెంట్ 9 నెలల నుంచి 12 నెలల వరకు శిక్షణా కలెక్టర్ గా పని చేస్తారని అన్నారు. సివిల్స్ పరీక్షల్లో ఎంపికైన తర్వాత మొదటి రోజు ట్రైనీ కలెక్టర్ గా వచ్చినప్పుడు తనకు చాలా భయం వేసిందని కలెక్టర్ తన జ్ఞాపకాలను గుర్తు చేశారు. సెప్టెంబర్ నెలలో భారీ వరదల సమయంలో ప్రజలకు ఆహారం, త్రాగునీరు సరఫరా చేయడంలో ట్రైనీ కలెక్టర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. ట్రైనీ కలెక్టర్ గా మోడల్ అంగన్ వాడి కేంద్రాల ఏర్పాటు, 10 ప్రభుత్వ పాఠశాలల్లో గార్డెనింగ్ ఏర్పాటు, 200 మంది పిల్లలకు ఉపయోగపడేలా కోడింగ్ ల్యాబ్ ఏర్పాటు, లైబ్రరీ నిర్మాణం, మహిళా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో కంప్యూటర్ల శిక్షణ, ఐఐటీ ల్యాబ్ ఏర్పాటు, పిల్లలకు ఐఐటీ శిక్షణ అందించడం వంటి కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించారని కలెక్టర్ ప్రశంసించారు. ప్రజలతో మమేకమయ్యే తీరు, పిల్లలతో మాట్లాడటం చాలా సార్లు గమనించామని, ప్రజలకు సహాయం చేయాలనే దృక్పథం ట్రైనీ కలెక్టర్ లో అధికంగా ఉందని కలెక్టర్ అన్నారు. వాస్తవిక పరిస్థితులను అర్థం చేసుకుంటూ నైపుణ్యతతో నిర్ణయాలు తీసుకోవడం చాలా మంచి లక్షణం అని, ట్రైనీ కలెక్టర్ కు ఇది అధికంగా ఉందని అన్నారు. ఖమ్మం జిల్లా ట్రైనీ కలెక్టర్ గా సంవత్సర కాలంలో అద్భుతమైన సేవలు అందించినందుకు కలెక్టర్ ధన్యవాదాలు తెలియజేశారు. అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది గురించి ఆలోచించి వారికి అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ ఐఏఎస్ శిక్షణలో భాగంగా ట్రైనీ కలెక్టర్ గా విధులు నిర్వహించాల్సి ఉంటుందని, ఇందులో భాగంగా మృణాల్ శ్రేష్ట మన జిల్లాకు వచ్చి ట్రైనీ కలెక్టర్ గా పని చేశారని తెలిపారు. పబ్లిక్ లైఫ్ లో పని చేస్తున్నప్పుడు పాటించాల్సిన విధి, విధానాలు శిక్షణ అధికారిగా మనం నేర్చుకుంటామని అన్నారు. ప్రతి అధికారి నూతన అంశాలను రెగ్యులర్ గా నేర్చుకోవాల్సి ఉంటుందని, అప్పుడే మన కెరీయర్ లో మంచి పురోగతి సాధ్యం అవుతుందని అన్నారు. శిక్షణా కలెక్టర్ గా




పని చేస్తున్న సమయంలో ఒక పని అప్పగిస్తే నాణ్యతతో ఆ పనిని మృణాల్ శ్రేష్ట పూర్తి చేశారని అన్నారు. అంగన్వాడీ, స్కూల్స్, ఆసుపత్రులలో శిక్షణ కలెక్టర్ గా తీసుకున్న నూతన నిర్ణయాలు సఫలీకృతం అయ్యాయని అన్నారు. కార్యక్రమంలో లిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజలను అర్థం చేసుకునే విధానం శిక్షణ కలెక్టర్ కు చాలా బాగా ఉందని అన్నారు. ప్రస్తుతం నియమ నిబంధనలతో పాటుగా ప్రజలకు మీరు ఎలా చేయాలో అని ఆలోచన దృక్పథంతో విధులు నిర్వహించాల్సి ఉ ంటుందని అన్నారు. ఈ సందర్భంగా శిక్షణా కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ మాట్లాడుతూలి గత ఎనిమిది నెలల కాలంలో ఖమ్మం జిల్లాలో ట్రైనీ కలెక్టర్ గా చేయడం తన అదృష్టమని అన్నారు. పరిపాలనలో మానవ దృక్పథం ఎలా చూపించాలి, ప్రజలతో ఎలా ఇంటారాక్ట్ కావాలి, ప్రభుత్వ అధికారులు సిబ్బంది నుంచి అవసరమైన పని ఎలా చేయించు కోవాలి, ప్రజలకు మెరుగైన వసతులు కల్పనకు ఎలా కృషి చేయాలి వంటి అనేక అంశాలను జిల్లా కలెక్టర్, ఖమ్మం ఉన్నతాధికారుల, ప్రభుత్వ సిబ్బంది నుంచి నేర్చుకోవడం జరిగిందని అన్నారు. ఖమ్మం నగరంలో అవసరమైన చోట, బస్ స్టాప్ ల వద్ద ఒక స్త్రీ టీ స్టాల్ ను కూడా ఏర్పాటు చేసి మహిళలకు ఉపాధి కల్పించే అవకాశం జిల్లా కలెక్టర్ సృష్టించారని అన్నారు. కలెక్టరేట్ లో దివ్యాంగులకు ఉచిత భోజన సౌకర్యం కల్పన వంటి కార్యక్రమాలను మానవీయ కోణంతో అమలు చేశారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని యువతకు కెరియర్ గైడెన్స్ అందించే దిశగా వివిధ కార్యక్రమాలను చేపట్టామని, జిల్లా అధికారులు కూడా ఉ త్సాహవంతంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు కెరియర్లో మనకు ఉన్న ఆప్షన్స్ పై అవగాహన కల్పించారని అన్నారు. ఖమ్మం జిల్లాలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి 40 మంది పిల్లలు ఐఐటి ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి సీట్లు పొందారని, ఈ సంఖ్య భవిష్యత్తులో మరింత పెరుగు తుందని అన్నారు. పిల్లలకు ఆంగ్ల భాష పరిజ్ఞానం పెంచడం కోసం ఇంగ్లీష్ ల్యాబ్ లను ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనను గైడ్ చేశారని అన్నారు. చరిత్రలో ఎప్పుడు లేని విధంగా 40 అడుగుల మేర వరద వచ్చిందని, ఆ సమయంలో ఎక్కడా కూడా ఇతరుల మీద ఒత్తిడి పెట్టకుండా రెండు, మూడు రోజులలో సాధారణ పరిస్థితి వచ్చే విధంగా చేశారని అన్నారు. లిక్రికెట్ క్రీడలో కెప్టెన్ గా ధోని విజయం సాధించినప్పుడు టీం కృషి వల్ల సాధ్యమైందని చెప్పి, ఓటమి చెందినప్పుడు మాత్రం సొంతంగా బాధ్యత తీసుకున్నారని, అదేవిధంగా మన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పనిచేస్తున్నారని తెలిపారు. కలెక్టర్ మార్గదర్శకాలతో ఖమ్మం జిల్లాలో మొదటి స్కిల్ హబ్ ఆవిష్కృతానికి సిద్ధం చేసుకున్నామని అన్నారు. సమయం ఉన్నప్పుడు మోడల్ అంగన్వాడి కేంద్రం, స్కిల్ హబ్ ను సందర్శించాలని ఆయన అధికారులను కోరారు. టీజీఓ సెక్రటరీ సత్యనారాయణ మాట్లాడుతూ,లి రఘునాథపాలెం మండలంలో ఎన్నికల సమయంలో ఎంసిసి నిర్వహణ పర్యవేక్షణలో కలిసి పనిచేయడం చాలా మంచి అనుభవం అని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులతో ఓపికతో ఇంటరాక్ట్ అవుతూ వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ, రఘునాథపాలెం మండలంలో గ్రామ పంచాయతీలు పాలన అంశంలో రెగ్యులర్ గా తనిఖీలు చేసి మంచి పారిశుద్ధ్యం ఉండేలా పర్యవేక్షించారని అన్నారు. అనంతరం శిక్షణ కలెక్టర్ ను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు, ఉన్నతాధికారులు సన్మానించారు. ఈ వీడ్కోలు సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిఆర్వో ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, కలెక్టరేట్ లోని జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మండుటెండల్లో చల్లని నేస్తాలు!

- -భానుడి ప్రతాపం
- -జంకుతున్న జనం
- -వేసవి తాపం తీర్చే కొబ్బరిబొండాలు
- -కూలర్లు, ఏసీలకు పెరిగిన గిరాకీ
- -జిల్లాలో వెలిసిన జ్యూస్ స్టాల్స్
- -మొదలైన చిరు వ్యాపారుల సీజన్
- -రోజురోజుకు పెరుగుతున్న గిరాకి

ఇల్లందు, మార్చి 22, ప్రజాజ్యోతి : అందరూ మండుటెండను చూసి భయపడతారు. అబ్బో ఈ వేసవి ఎలా గడుస్తుందంటూ బెంబేలెత్తిపోతారు. కానీ ఈ ఏడాదికోసారి వచ్చే వేసవి కోసం చిరువ్యాపారులు ఎదురు చూస్తారు. మండే



వేసవి వారికి నాలుగు కాసులు అందించే కాలం. వారే వేసవి తాపానికి చల్లని మందులు ఇచ్చే శీతల పానీయాలు, పండ్ల రసాల వ్యాపారులు, రంజన్ ల అమ్మకం దారులు. గత కొన్ని రోజులుగా వేసవి తాపం రోజురోజుకు పెరుగుతుంది. మీరేం భయపడకండి. మేమున్నామంటూ కొబ్బరి బోండాలు, తర్బూజాలు పలకరిస్తున్నాయి. గత కొన్ని రోజుల నుండి ఎండ తీవ్రత పెరిగిన కొద్దీ పండ్ల రసాలు, కొబ్బరి బొండాలు, శీతలపానీయాలు, తర్బూజాలకు గిరాకీ పెరుగుతుంది.

జిల్లాలోని అన్ని పట్టణాల్లోని ప్రధాన కూడళ్లలో జ్యూస్ స్టాళ్ళ దుకాణాలు వెలిశాయి. ప్రతి ఏడాది మాదిరిగానే బెంగుళూరు రాజమండ్రి ల నుంచి కొబ్బరిబొండాలు, కాగజ్ నగర్, హైదరాబాద్ ప్రాంతాల నుండి తర్బుజాలు అమ్మడానికి వస్తుంటాయి. ఎండ తీవ్రతను



తట్టుకునేందుకు పండ్ల రసాలు, తర్బూజాలు, కొబ్బరి బొండాలతో సేద తీరుతున్నారు. ప్రజలు చల్లదనాన్నిచ్చే వాటర్ మిలన్ ల కొనుగోళ్లపై ఆసక్తి కనబరుస్తున్నారు. ఏంటి ఫ్రిజ్ గా పేరొందిన ఆదిలాబాద్ రంజన్ ల వ్యాపారం జోరందుకుంది. వ్యాపారం మార్చిలోనే ఊపందుకోవడంతో పండ్ల రసాలు, తర్బూజాలు, కొబ్బరి బొండాల వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన కూడళ్లలో వెలసిన జ్యూస్ స్టాల్ లలో ఆపిల్, పైనాపిల్, గ్రేప్స్, సపోట, బనాన, క్యారెట్, వాటర్ మిలన్, స్ట్రాబెరీ తదితర పండ్ల రసాలు లభ్యమవుతున్నాయి.

### ఉదయం నుంచే భానుడి భగభగ

ఉదయం నుంచే భానుడి భగభగ మండుతూ తన ప్రతాపం చూపుతున్నాడు. సాధారణంగా ఏప్రిల్ లో కనిపించే శీతల పానీయాల దుకాణాలు మార్చిలోనే కోకొల్లలుగా వెలిశాయి. ఎండ వేడి నుండి



తట్టుకునేందుకు ప్రజలు ఏసీలు, కూలర్ల కొనుగోళ్లపై ఆసక్తి కనబరుస్తున్నారు. ఫలానా దుకాణం అని లేకుండా అడుగడుగునా కూలర్లు విక్రయిస్తున్నారు.

### పెరిగిన ఏసి, కూలర్ల గిరాకీ

ఎలక్ట్రానిక్ దుకాణాల్లో ఏసీల గిరాకీ బాగానే పెరిగింది.



నిన్న మొన్నటి వరకూ ఏసీలపై రాయితీలు ఇచ్చిన కంపెనీలు ప్రజల అవసరాలను గమనించి ధరలు పెరగడమే కాకుండా క్యాష్ ఆన్ డెలివరీ అంటున్నారు. లేనియెడల ఫైనాన్స్ లపై కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు. ఎండ నుండి తట్టుకునేందుకు ప్రజల జీవన శైలిలో కూడా మార్పు వచ్చింది. వర్షాకాలంలో కనిపించే గొడుగులు పగటిపూట ప్రజల చేతుల్లో దర్శనమిచ్చే పరిస్థితి నెలకొంది. బ్రాండెడ్ కూలర్ల ధరలు చుక్కలనంటడంతో నాగ్ పూర్ కూలర్లపై ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారు. మధ్యతరగతి ప్రజలు ఫ్రిజ్ ల కొనుగోళ్లపై ఆసక్తి చూపుతున్నారు.

### వాటర్ మిలాన్ ల అమ్మకాల జోరు

చల్లదనాన్ని ఇచ్చే వాటర్ మిలాన్ ల అమ్మకాలు జోరందుకున్నాయి. ప్రధాన కూడళ్ల వద్ద వెలసిన శీతలపానీయాల దుకాణాలు కళకళలాడుతున్నాయి. ఎండ వేడి నుండి తట్టుకునేందుకు ప్రజలు కొబ్బరిబోండాలను సేవించేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఏది ఏమైనా ఎండవేడిమి ఇప్పుడే ఇలా ఉంటే ఏప్రిల్, మే నెల సంగతి ఎలా ఉంటుందోనని ప్రజలు జంకుతున్నారు.

## కష్టం విలువ తెలిసిన రైతు బిడ్డ కలెక్టర్ జితిష్ వి పాటిల్

### ఉపాధి హామీ కూలీలతో కలిసి పని చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

పాల్వంచ (రూరల్), మార్చ్ 22 ప్రజా జ్యోతి: పాల్వంచ మండలం జగన్నాధపురం గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి పొందుతున్న పని వాళ్లను శనివారం



జిల్లా కలెక్టర్ సందర్శించి వారితో పని చేయడం దాన్నిబట్టి పలువురు కష్టం విలువ తెలిసిన రైతు బిడ్డ కలెక్టర్ జితిష్ వి పాటిల్ అన్నారు. బోరు ఉన్న ప్రతి రైతు ఫారం పాండు (నీటి కుంట) తీసుకోవాలని దీనికి రైతు కు ఎటువంటి ఖర్చు లేకుండా ఉపాధి హామీ కూలీల ద్వారా తీపించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. పాల్వంచ మండలంలోని జగన్నాధపురం గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం ద్వారా చేస్తున్న ఫారం పాండు పనిని పరిశీలించారు. కూలీలతో కలిసి పని చేసినప్పుడే వారి కష్టం విలువ తెలుస్తుందని మీతో కలిసి నేను పని చేస్తాను అని కూలీలతో కలిసి పని చేయడం జరిగింది. ఫారం పాండు చుట్టూ మునగ, సొరకాయ పాదులు పెట్టాలని సూచించారు. నీరు అవకాశం



ఉన్న రైతులు మునగ సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని తద్వారా అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఫారం పండు పనిని నీరు వచ్చి ఆగే అవకాశం ఉన్న మంచి లొకేషన్ లో గుర్తించారని సాంకేతిక సహాయకులు ఉద్యోగి శ్రీను నీ అభినందించారు. అనంతరం ఇళ్లలో తీసుకుంటున్న మ్యాజిక్ సోక్ పిట్ పనులను పరిశీలించి వారితో కలిసి పని చేశారు. మూడు రోజులలో పూర్తిచేసి తనకు ఫోటో పెట్టాలని తెలిపారు. వీటికి ప్రభుత్వం ద్వారా 6800/- రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఇంటిలో దీనిని నిర్మించుకోవాలని తెలిపారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ డీసీపీ

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి

పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాదరావు పరిశీలించారు.

ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని 97 పరీక్ష కేంద్రాలలో కొనసాగుతున్న పరీక్షలను పురస్కారించుకొని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బందోబస్తు పరిశీలించేందుకు ఈరోజు నగరంలోని పలు పరీక్ష కేంద్రాలను సందర్శించి







బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి తగిన సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 %దీఛీూా% అమలులో వున్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాల పరిసరాలలో ఇంటర్నెట్ సెంటర్లు , జిరాక్స్ సెంటర్లు, స్టేషనరీ షాపులు ఆయా సమయాలలో మూసివేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించకుండా పోలీస్ పెట్రోలింగ్, పటిష్టమైన బందోబస్తు పర్యవేక్షణ వుండాలని సూచించారు.

## గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను విడుదల చేయాలి

### -సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్

భద్రాచలం టౌన్, మర్చి 22, ప్రజాజ్యోతి : భద్రాచలం గ్రామపంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని



సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించని నేపథ్యంలో పట్టణంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన విస్తృత స్థాయి జనరల్ బాడీ సమావేశంలో ఏజే రమేష్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు రాక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఇచ్చే అరకొర జీతాలు కూడా సమయానికి రాకపోవడం వల్ల అనేక చోట్ల అప్పులు చేసి ఇప్పుడు అప్పులు కూడా పుట్టే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికుల సమస్యలపై అధికారులు ప్రభుత్వం జోక్యం చేసుకొని వారి వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ పెండింగ్ వేతనాలు విడుదల తోపాటు గ్రామపంచాయతీ కార్మికుల కనీస వేతనం 26,000 ఇవ్వాలని వారికి పని భద్రత కల్పించాలని అర్హులైన వారందరికీ మంజూరు చేయాలని పెన్షన్లు మంజూరు చేయాలని ఏజె రమేష్ కోరారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు పంచాయతీ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమం పథకాలన్నీ కూడా వర్తింప చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25వ తారీఖున హైదరాబాదులో ఇందిరాపార్క్ దగ్గర జరిగే ధర్నాని జయప్రదం చేయాలని రమేష్ పిలుపునిచ్చారు. ఈ వేతనాలు విడుదల చేయకపోతే ఏప్రిల్ 2వ తేదీ నుంచి అనివార్యంగా కార్మికులు సమ్మెలోకి వెళ్ళవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి వారి వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు కాపుల రవి అధ్యక్షత వహించగా పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు, చందు, శ్రీనివాస్, చెన్నకేశవులు , సాయి , ప్రేమ్ కుమార్, లక్ష్మణ్ , వరరాజు , మనోజ్ రెడ్డి , రజనీకాంత్, కత్తి శీను, ఆదినారాయణ ,కృష్ణ ,భాను ,విజయ ,పీ రమ్మ, అనసూయ, తదితర కార్మికులు పాల్గొన్నారు.



## గోపె చిన్న ముత్తయ్య మాదిగ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ రాష్ట్ర మండల నాయకులు

కూసుమంచి మార్చి 22 ప్రజా జ్యోతి

కూసుమంచి మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గోపె రవి



మాదిగ తండ్రి గోపి చిన్న ముత్తయ్య మాదిగ భౌతికకాయాన్ని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ మండల జిల్లా నాయకులు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ మాట్లాడుతూ గోపె చిన్న ముత్తయ్య మాదిగ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ మండల జిల్లా కమిటీల ద్వారా సంపూర్ణంగా తెలియజేస్తున్నామని ప్రకటించినరు గోపి చిన్న ముత్తయ్యకు భార్య ఇద్దరు కుమారులు ఒక కూతురు కలరు ఎమ్మార్పీఎస్ కూసుమంచి మండల కమిటీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గోపె రవి ఈ కుటుంబం నుంచి మండల స్థాయిలో జాతికి సేవలందిస్తూ తన వంతుగా చురుకైన పాత్రను పోషించడం హర్షించదగ్గ విషయమని ఈ సందర్భంగా ఆనందరావు మాదిగ తెలియజేసినారు. ఈకార్యక్రమంలో ఎంఎస్పి రాష్ట్ర నాయకులు పగిడి కత్తుల యాదయ్య మాదిగ, ఎం ఎస్ పి నియోజకవర్గ నాయకులు కొమ్ముగోశయ మాదిగ, ఎంఎస్పి కూసుమంచి మండల ఇంచార్జ్ పులిపాటి వెంకన్న మాదిగ, నేలకొండపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మాదాసి వెంకన్న మాదిగ, కిషోర్ మాదిగ, చెరుకుపల్లి రాజు మాదిగ, వీరస్వామి మాదిగ, చెరుకుపల్లి భద్రయ్య మాదిగ, మలుసూరు మాదిగ కనకం అనిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## స్టాలింగ్ మీటింగ్‌లో పాల్గొన్న అందరికీ అవినీతి చరిత్ర

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రాల సమావేశంపై స్పందించారు. స్టాలిన్ మీటింగ్‌లో ఉన్నది అందరూ దొంగలే అంటూ కామెంట్స్ చేశారు. లిక్కర్ స్కామ్, ల్యాండ్ స్కామ్ ముఠాలు మీటింగ్



పెట్టుకున్నాయని దుయ్యబట్టారు. మీటింగ్‌లో పాల్గొన్న పార్టీలకు అవినీతి చరిత్ర ఉందన్నారు. కేసీఆర్ కుటుంబానికి నోటీస్ ఎందుకు ఇవ్వవు రేవంత్ అని ప్రశ్నించారు. డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభమే కాలేదని తెలిపారు. తమిళనాడులో డీఎంకే వెయ్యి కోట్ల లిక్కర్ స్కామ్ చేసిందని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏర్పడి 15 నెలలు అయినా రైతులను పట్టించుకోవడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

మొదటిపేజీ తరువాయి..

అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఏర్పాట్లకి సంబంధించి రోజువారి సమీక్షను ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ-వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ రోజువారి సమీక్ష చేస్తారని తెలిపారు.సమావేశంలో మంత్రి



పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, దావత్ ఏ ఇఫ్తార్ కు కూడా ఘనంగా ఏర్పాట్లు- చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ మా ప్రభుత్వం దావత్ ఏ ఇఫ్తార్ ను ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

### మంత్రి కోమటిరెడ్డిపై బీఆర్ఎస్ హక్కుల నోటీస్

మొదటిపేజీ తరువాయి..

స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. సభను తప్పు దోవ పట్టిస్తున్నారు అని చెప్పారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై తక్షణమే చర్య తీసుకోవాలని స్పీకర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు.

### హైద్రాబాద్ మెట్రో బెట్టింగ్ యాప్ ప్రమోషన్ సంగతేంటి?

**అలాంటి వారు చేస్తే.. మేమంతా నమ్ముతాం కదా**
**అయినా బెట్టింగ్ యాప్‌లో పాల్గొనడం తప్పే**
**తప్పు తెలుసుకుని యాడ్ డబ్బులు కూడా ఇచ్చేశా**
**అనన్య నాగళ్ల వెల్లడి**

హైదరాబాద్,మార్చి22(ప్రజాజ్యోతి): బెట్టింగ్ యాప్ వివాదం రెండు తెలుగు రాష్ట్రాలను కుదిపేస్తున్న క్రమంలో..ఈ విషయంలో తెలంగాణ పోలీసులు పలువురిపై కేసు నమోదు చేశారు. ఇందులో నటులు రానా దగ్గుబాటితో పాటు- ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, శ్రీముఖి, శోభా శెట్టి తదితర నటు-లపై కేసు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్‌లు చట్టవిరుద్ధంగా నడుస్తుండటంతో వీటిని ప్రమోట్ చేయడం వల్ల సామాన్య ప్రజలు మోసపోతున్నారని పోలీసులు పేర్కొన్నారు. ఈ యాప్‌లలో పాల్గొనడం వల్ల ఆర్థిక నష్టంతో పాటు మానసిక ఒత్తిడి, కుటుంబ సమస్యలు తలెత్తుతాయని హెచ్చరిస్తున్నారు. కాగా ప్రస్తుతం ఈ కేసుకు సంబంధించి విచారణ కొనసాగుతోంది. ఇదిలావుంటే బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు సినీ ప్రముఖులపై నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు. నటి అనన్య నాగళ్లను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు సోషల్ మీడియాలో తిట్టడం మొదలుపెట్టారు. అయితే తనపై వస్తున్న విమర్శలపై స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది అనన్య. బెట్టింగ్ యాప్స్ ప్రభుత్వమే ప్రమోట్ చేస్తుంటే మాకేలా తెలుస్తుంది అంటూ ప్రశ్నించింది. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో ప్రమోట్ చేస్తున్న వన్ ఎక్స్ బెట్టింగ్ యాప్ ఫోటోను పంచుకుంది. ప్రభుత్వానికి చెందిన సంస్థ హైదరాబాద్ మెట్రో బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేస్తుంటే అవి చట్టవిరుద్ధంగా ప్రమోట్ చేయబడుతున్నాయని మనం ఎలా తెలుసుకోవాలి అంటూ అనన్య ఇన్‌స్టాలో రాసుకొచ్చింది.మరోవైపు తాను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు క్షమాపణలు తెలిపింది అనన్య. 'దయచేసి నన్ను క్షమించండి. నేను తెలిసి తప్పు చేయలేదు. అందరూ టాప్ సెలబ్రిటీలు చేస్తున్నారు కాబట్టి తప్పు కాదని అనుకున్నాను. ఇప్పటినుంచి చాలా జాగ్రత్తగా బాధ్యతగా ఉంటాను. మళ్లీ ఇలాంటి పొరపాటు జరగకుండా చూస్తాను. అప్పట్లో ఆలోచన లేకుండా, అవగాహన లేని స్థితిలో ఈ పని చేశాను. ఒక వీడియో స్టోరీ పోస్ట్ చేసినందుకు వాళ్లు రూ.1,20,000 చెల్లించారు. అప్పుడు నేను దాన్ని కేవలం గేమింగ్ యాప్‌గా, ఒక సాధారణ యాడ్‌గా మాత్రమే చూశాను. కానీ అది బెట్టింగ్ యాప్ అని, దీని వెనుక ఇన్ని సమస్యలు ఉంటాయని అప్పట్లో గ్రహించలేకపోయాను. తర్వాత వాళ్లు ఇచ్చిన డబ్బును కూడా వెనక్కి ఇచ్చేశాను అంటూ అనన్య చెప్పుకొచ్చింది.

### ఇద్దరు వ్యాపారులమోసం చేసిన కేటుగాడు

హైదరాబాద్,మార్చి22(ప్రజాజ్యోతి): ఇద్దరు వ్యాపారుల దృష్టి మరల్చిన కేటుగాడు ఏకంగా అర కిలో బంగారం, 18 వేల అమెరికన్ (యూఎస్) డాలర్లు ఎత్తుకెళ్లాడు. ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ నార్సింగి ప్రాంతానికి చెందిన చంద్రశేఖర్ ఆన్‌లైన్‌లో గోల్డ్ బిజినెస్ వ్యాపారం చేస్తుంటారు. నల్లగండ్లకు చెందిన రఫీ మనీ ఎక్స్ఛేంజ్ వ్యాపారం చేస్తుంటారు. అయితే వారిద్దరికీ స్టీఫెన్ అనే పేరుతో ఓ వ్యక్తి శుక్రవారం ఫోన్ చేశాడు. బంగారం, అమెరికన్ డాలర్లు కొంటానని చెప్పాడు. గచ్చిబౌలి సెంట్రో మాల్‌లో కలుద్దామని వారిని అక్కడికి రప్పించాడు. బాధితులను మాల్ లోపల ఓ రూమ్‌కి తీసుకెళ్లాడు కేటుగాడు. అనంతరం వారి నుంచి గోల్డ్ బిస్కట్లు, డాలర్లు తీసుకున్నాడు. వారిద్దరినీ అక్కడే ఉండమని, తాను వెళ్లి ఒక్క నిమిషంలో నగదు తెస్తానని చెప్పాడు. స్టీఫెన్ మాటలు నమ్మిన బాధితులిద్దరూ అక్కడే కూర్చుండిపోయారు. ఎంతకీ రాకపోవడంతో మాల్ మొత్తం వెతికారు. అయినా స్టీఫెన్ జాడ మాత్రం తెలియలేదు. దీంతో మోసపోయామని గుర్తించిన చంద్రశేఖర్, రఫీ.. గచ్చిబౌలి పోలీసులను ఆశ్రయించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి స్టీఫెన్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయితే నిందితుడి వివరాలను పోలీసులు ఆరా తీస్తున్నారు. సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా అతను ఎవరనే విషయాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్టీఫెన్ పాత నేరస్థుడా లేదా కొత్తగా మోసాలు మొదలుపెట్టాడా? అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

# కరుగుతున్న నల్లగుట్ట..






## బ్లాస్టింగ్లతో ప్రజలు బెంబేలు

- నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్లు.. పెద్ద మొత్తంలో తవ్వకాలు
- బ్లాస్టింగ్లు వల్ల భయభ్రాంతులతో జీవనం సాగిస్తున్న ఆ ప్రాంత ప్రజలు
- ప్రజల ఇబ్బందులను పట్టించుకోని అధికారులు

**నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని మాగనూరు మండలంలోని నల్లగట్టు మారెమ్మవ్వ గుడి దగ్గర ఉన్న గుట్ట రోజురోజుకు మైనింగ్ మాఫియా చేతిలో రూపురేఖలు కోల్పోతుంది. అనుమతులు కొన్ని ఉంటే తవ్వకాలు పెద్ద మొత్తంలో చేస్తూ గుట్టను తవ్వుతూ మైనింగ్ బకాసురులు గుట్టను కాజేస్తున్నారు. మైనింగ్ మాఫియా యాజమాన్యం పెద్ద పెద్ద బండరాలను పగలగొట్టేందుకు నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్లు చేస్తున్నారు. మైనింగ్ మాఫియా జరిపే బ్లాస్టింగ్ల వల్ల గుట్ట సమీపంలో ఉన్న ఆయా గ్రామాల ప్రజలు రైతులు ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయభ్రాంతులకు గురవుతున్నారు.**

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చ్ 22 (ప్రజా జ్యోతి): నల్లగట్టు సమీపంలో ఉన్న పొలాలలో రైతులు తమ పొలాలలో పనులు చేసుకునేందుకు కూడా భయపడుతున్నారు. పొలంలో పనులు చేస్తుండగా బ్లాస్టింగ్ జరిగితే తమపై రాళ్లు వచ్చి పడతాయో అన్న భయంతో పనులు చేసేందుకు కూలీలు కూడా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మైనింగ్ మాఫియా జరిపే బ్లాస్టింగ్ వల్ల విపరీతమైన దుమ్ము తమ పంట పొలాలను కప్పి వేస్తుందని దానివల్ల దిగుబడి తగ్గడంతో పెట్టిన పెట్టుబడి రాక అప్పుల పాలవుతున్నామని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇది ఇలా ఉంటే ప్రతి మంగళవారం రోజు మాగనూర్ మండల కేంద్ర సమీపంలోని ఉన్న గుట్ట మరియు 167 జాతీయ రహదారి పక్కన వెలిసినటువంటి శ్రీశ్రీ నల్లగట్టు మారెమ్మ అమ్మవారికి వేలాదిగా భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకుని వెళ్తూ ఉంటారు. ఇదే క్రమంలో గుట్ట సమీపంలో మైనింగ్ మాఫియా జరిపేటటువంటి బ్లాస్టింగ్ ల వల్ల అమ్మవారిని కొలిచేందుకు వచ్చే భక్తులు, ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నామని నల్లగట్టు సమీపంలో ఇంత జరుగుతున్న రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ ఇట్టి మైనింగ్ మాఫియా పై మైనింగ్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఆ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. మైనింగ్ అధికారుల సూచనలు ఎన్ని ఉన్నా తమను ఎవరు అడుగుతారులే అనే ధీమాతో మైనింగ్ మాఫియా అనేక రసాయనాలను ఉపయోగించి విచ్చలవిడిగా బ్లాస్టింగ్ జరిపి ఎవరు ఏమి చేయరు మమల్ని అని విచ్చలవిడిగా యాజమాన్యం వారు బ్లాస్టింగ్ చేస్తూ



గుట్టను పూర్తిగా ధ్వంసం చేసి గుట్ట నుండి వచ్చేటటువంటి కంకర, రాయిని వివిధ ప్రాంతాలకు తరలించి కాసులు మూటకట్టుకుంటున్నారని మైనింగ్ మాఫియా జరిపేటటువంటి బ్లాస్టింగ్ ల వల్ల నల్లగట్టు రోజురోజుకు రూపురేఖలు మారిపోతున్నాయని పర్యావరణ ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మైనింగ్ వారి సలహాలు సూచనలు ఎన్నో ఉన్నా వారి ఆదేశాలను బేకరతూ చేస్తూ రెచ్చిపోతున్నారు. కృష్ణా మండలం అనగా కర్ణాటక తెలంగాణ సరిహద్దు ప్రాంతం అయినటువంటి ప్రదేశం అందులో ఇక్కడ ఎన్నో చరిత్రకమైనటువంటి అనవాళ్లు ఉన్నాయి, అందులో ఈ నల్లగుట్ట ఒకటి ఈ మైనింగ్ మాఫియాను ఆపకపోతే భవిష్యతరాలకు ఈ నల్లగట్టును ఫోటోలలో చూపాల్సిందే తప్ప ప్రత్యక్షంగా కనబడదని పర్యావరణ ప్రేమికులు, ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### నల్లగట్టు ధ్వంసం కాకుండా చూడండి..

మైనింగ్ దందాను అడ్డుకోవాల్సిన మైనింగ్, రెవెన్యూ ఆఫీసర్లు పట్టించుకోకపోవడంతో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతుండగా, గుట్టలు కరిగిపోతున్నాయి. నల్లగట్టు మారెమ్మవ్వ గుడి సమీపంలో రాయిని పగ్గలగొట్టడం కోసం చేసే బ్లాస్టింగ్తో పరిసరాల మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న మాగనూర్ చుట్టుపక్కల ఉన్నటువంటి పలు గ్రామాలలో ఇంట్లో వస్తువులు భూకంపం వచ్చినట్లు కదులుతున్నట్లు స్థానికులు తెలిపారు.

బ్లాస్టింగ్తో భూగర్భ జలాలు తరిగి పోవటంతో పాటు వేసిన బోరుమోటార్ల నుంచి నీళ్లు రావడం లేదని బ్లాస్టింగ్ శబ్దాలతో నిద్రపట్టడం లేదని, దీనికి తోడు ఇళ్ల గోడలకు నెర్రలు వస్తున్నాయని వాపోతున్నారు. పెద్దపెద్ద బండరాలను కొట్టేందుకు నల్లగట్టు సమీపంలో క్రషర్లలో బ్లాస్టింగ్ల కారణంగా వచ్చే దుమ్మూ, ధూళితో మరింత ఇబ్బంది మారిందని, అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నా కూడా పట్టించుకునే నాథుడే కరువయ్యారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మైనింగ్ అధికారులు ఆ నల్లగట్టు చుట్టూ ప్రభుత్వ అనుమతుల ద్వారా ఎన్ని క్వారీలు,ఎన్ని క్రషర్లు ఉన్నాయి వాటిపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

### బ్లాస్టింగ్ల వల్ల పంట పొలాలు పాడవుతున్నాయి

మా గ్రామ సమీపంలో ఉన్నటువంటి గుట్ట వద్ద క్రషర్లలో యాజమాన్యం



గుట్టను పగలగొట్టేందుకు నిర్వహిస్తున్న బ్లాస్టింగ్ ల వల్ల వచ్చే దుమ్ము, ధూళితో పాటు బ్లాస్టింగ్ జరిగే సమయంలో చిన్నచిన్న రాలు పంట పొలాల్లో వచ్చి పడుతున్నడం వల్ల దిగుబడి తగ్గి పంటలు పాడవుతుంటే మరోపక్క మా పంట పొలాలలో పని చేసేందుకు కూలీలు కూడా రావడంలేదని దీంతో ఈ ప్రాంత రైతులు తీవ్ర నష్టపోతున్నారని, మా ఇళ్లు బీటలుగా వారుతున్నాయి ఇప్పటికైనా అధికారులు వీటిపై చర్యలు తీసుకోవాలన్నారు.

-రాము,నల్లగట్టు

### మైనింగ్ మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయండి

తరచు మాగనూరు మండలం నల్లగట్టు మారెమ్మవ్వ గుడి సమీపంలో గుట్ట వద్ద జరిపే



బ్లాస్టింగ్ ల వల్ల అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటూ నరకయాతనమైన జీవనం కొనసాగిస్తున్నారు. కావున ఇప్పటికైనా మైనింగ్ అధికారులు ప్రజలు పడుతున్న ఇబ్బందులపై దృష్టి సారించి ఇష్టానుసారంగా మైనింగ్ మాఫియా జరిపే బ్లాస్టింగ్లపై చర్యలు తీసుకొని మైనింగ్ మాఫియాకు అడ్డుకట్ట వేయాలన్నారు.

- రామలింగం, రుద్రసముద్రం

## రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం. గత ప్రభుత్వ ఆనవాయితీనే కోనసాగింపు

టేకులపల్లి, మార్చి22, ప్రజాజ్యోతి : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బయ్య అభిమన్యు అభ్యంతరం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అభిమన్యు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.57% ఇది గత బడ్జెట్లో కేటాయించిన బడ్జెట్ కంటే స్వల్పంగా(0.2%) పెంచిందని వారు ఆరోపించారు. గత బడ్జెట్లో విద్యారంగానికి 21,292 కోట్ల రూపాయలు కేటాయించి ఇప్పుడు ప్రస్తుతం 23,108 కోట్లు కేటాయించారు అని విద్యారంగాన్ని చిన్నచూపు చూస్తున్నారని వారు ఆరోపించారు. విద్యారంగానికి ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్య ఏ మాత్రం అభివృద్ధి కాదని ఎస్ఎఫ్ఐ వారు ఆరోపించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టినట్లు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పి ఇంత స్వల్ప బడ్జెట్ ప్రవేశ పెట్టడంపై రాష్ట్ర రాజకీయ మేటు పోతుంది ప్రభుత్వాలు విడిపోతాయని ఎస్ఎఫ్ఐ ప్రశ్నిస్తుందని వారు తెలిపారు. ప్రతి రెండు గ్రామాలకు ఒక గురుకులం అని అన్నారు. దాని గురించి చర్చే లేదు. యూనివర్శిటీల అభివృద్ధి రాష్ట్రంలో 450 కోట్లతో ఎలా సాధ్యం అవుతుంది అని వారు ఆరోపించారు. వీటిలో 100 కోట్లు ఉస్మానియా యూనివర్సిటీకి , 550 కోట్లు మహిళా యూనివర్సిటీ కాకతీయ 50కోట్లు, డా బి ఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ (25 కోట్లు), పొట్టి శ్రీ రాములు తెలుగు యూనివర్సిటీ, తెలంగాణ, మహాత్మగాంధీ, శాతవాహన , పాలమూరు యూనివర్సిటీలకు 35 కోట్లు చొప్పున కేటాయించి తెలంగాణ విద్యా రంగాన్ని అవమాన పరుస్తుందని వారు



భావించారు. ఈ నిధులతో యూనివర్సిటీల నిర్వహణ మినహా అభివృద్ధికి యూనివర్సిటీలు నోచుకోవు అని వారు విమర్శించారు.

**ప్రజా ప్రభుత్వం అంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ ఈ నిధులతో ఎలా విద్యను అభివృద్ధి చేస్తుందో తెలపాలి**

రాష్ట్రంలో గత బిఆర్ఎస్ పాలనలో యూనివర్శిటీలు దెబ్బతిన్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మెస్, భవనాలు ఖాళీల భర్తీ, మౌళిక సదుపాయాలు కల్పిస్తామని ప్రతి యూనివర్శిటీకి అభివృద్ధికి నిధులు ఇస్తామని చెప్పారు. ఉస్మానియాకు 1000కోట్లు మహిళ యూనివర్శిటీ అభివృద్ధి కోసం. 1000 కోట్లు నిధులు నిర్వహణ కోసం బాసర ఐఐఐటి అభివృద్ధి, అలాగే ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లా కేంద్రాలలో నూతన యూనివర్శిటీలు కోసం కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ యూనివర్శిటీలు అభివృద్ధి కోసం మొత్తం ఈ బడ్జెట్లో 450కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుంది. రాష్ట్రంలో ఉన్న 11 రాష్ట్ర యూనివర్శిటీలకు కనీసం నిర్వహణకు కూడా నిధులురావు. ఒక్క ఉస్మానియా యూనిర్శిటీకే 350 కోట్లు పైగా నిర్వహణకు అవసరం. కాకతీయ, మహాత్మాగాంధీ, తెలంగాణ, శాతవాహన, జెఎన్టీయుహెచ్, ఫైన్ ఆర్ట్స్, మహిళా యూనివర్శిటీ, అగ్రికల్చర్ యూనివర్శిటీ, వెటర్నరీ, అగ్రికల్చర్ లాంటి వాటికి నిధులు శూన్యం అని ఇలా అసంపూర్తిగా నిధులు కేటాయిస్తే జీవితంలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే ఉండదని వారు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ప్రకారం బాసర ఐఐఐటిల లాగా మరో రెండు కేటాయిస్తామని చెప్పి వాటిని ఇంతవరకు వాటి ప్రస్థావన లేదు అని అన్నారు.పాఠశాల విద్యారంగ లో ఖాళీలు భర్తీ, మధ్యాహ్న భోజనం నిధులు, ఏకలవ్య పాఠశాలలు, నూతన భవనాలు, లైబ్రరీలు, మూత్రశాలలు, మౌళిక సదుపాయాలు కోసం ఈ నిధులు సరిపోవని ఎస్ఎఫ్ఐ ఆరోపిస్తుంది . గురుకులాలు నిర్మాణం కోసం కూడా కనీస నిధులు లేవు. ఇప్పటికే రాష్ట్రంలో 662 పైగా గురుకులాలకు స్వంత భవనాలు లేవని, ఉన్న గురుకులాలు కూడా సరైన మౌళిక సదుపాయాలు లేవు. స్వయంగా భట్టి విక్రమార్క ప్రకటించారు. కానీ వీటి అభివృద్ధి కోసం మాత్రం ఎలాంటి నిధులు ఇవ్వలేదు.40% డైట్ ఛార్జీలు పెంచామని ఘనంగా చెబుతున్న ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో మాత్రం అసలు ఈ మెనూ అమలు చేయడం లేదని అన్నారు. ఈబడ్జెట్లో గత ఆరేళ్ళ నుండి పెండింగ్ ఉన్న స్కాలర్ షిప్స్ , ఫీజు రీయంబర్స్ మెంట్స్ 8,258 వేల కోట్ల పైగా పెండింగ్ లో ఉన్నాయి. వాటికి విడుదల కోసం నిధులు కేటాయించలేదు. ఈ ప్రభుత్వం గత ప్రభుత్వం లాగా కాకుండా 15 % పైగా నిధులు విద్యారంగానికి కేటాయిస్తామని చెప్పి 7.57% నిధులు మాత్రమే కేటాయించారు. విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీ కూడా ఎలాంటి చర్చ లేదు. తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికి నిధులను పెంచి ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### అమెరికా చట్టాలకు కట్టుబడి ఉండండి

మొదటిపేజీ తరువాయి..

అమెరికా బహిష్కరణ వేటు- వేసిన విషయం తెలిసిందే. అంతకుముందు మరో విద్యార్థిని రంజిని శ్రీనివాసన్‌ను కూడా బహిష్కరించింది. ఈ నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ఈ మేరకు అమెరికాలోని భారతీయ విద్యార్థులకు కేంద్రం కీలక సూచనలు చేసింది. యూఎస్‌లోని భారతీయ విద్యార్థులు అక్కడ ప్రభుత్వ చట్టాలకు కట్టుబడి ఉండాలని సూచించింది. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అమెరికాలోని భారత ఎంబసీ, కాన్సులేట్ కార్యాలయాలను సంప్రదించాలని సూచించింది. ఎంబసీ, కాన్సులేట్ కార్యాలయాలు విద్యార్థులు సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. వీసాలు, వలస విధానాలపై నిర్ణయాలు పూర్తిగా ఆయా దేశాల విచక్షణాధికారానికి సంబంధించినవిగా పేర్కొంది. వాటిని పాటించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని స్పష్టం చేసింది.

### మెట్రోరైల్ సమయం పొడిగింపు

మొదటిపేజీ తరువాయి..

బయలుదేరి 1:10 నిమిషాలకు గమ్యం చేరుకోనుంది. అయితే ఇక్కడో ట్విస్ట్ ఉంది. నాగోల్, ఉప్పల్ స్టేడియం, ఎన్‌జీఆర్ఐ స్టేషన్‌లలో మాత్రమే ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. దీంతో ఉప్పల్ స్టేడియంలో జరిగే ఐపీఎల్ మ్యాచులు వీక్షించేవారికి.. ఆ మార్గాల గుండా ప్రయాణించేవారికి ఈ సౌకర్యం ఉపయోగకరం. మార్చి 22న నుంచి - 2025 సీజన్ స్టార్ట్ అవుతున్న క్రమంలో మెట్రో ఈ సౌకర్యాన్ని కల్పించింది. మార్చి 22 నుంచి ఈ ఐపీఎల్ సీజన్ ముగిసేవరకు ఆ స్టేషన్స్ గుండా లాస్ట్ ట్రైన్స్.. రాత్రి 12.15 గంటలకు స్టార్ట్ అయ్యి.. 1.10 గంటలకు గమ్యస్థానాలకు చేరుకుంటాయని మెట్రో యాజమాన్యం వెల్లడించింది. భారత్‌లో బిగ్ క్రికెట్ ఫెస్టివల్ "ఐపీఎల్-2025" మార్చి 22 నుంచే స్టార్ట్ అవుతోంది. ఫస్ట్ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ జట్లు తలపడుతున్నాయి. తెలంగాణలోని ఐపీఎల్ అభిమానులకు ఈసారి మాములు బోనాంజా కాదు.. ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియం ఈ సీజన్‌లో మొత్తం 9 మ్యాచ్‌లకు ఆతిథ్యమిస్తోంది. హైదరాబాద్‌లో జరగనున్న 9 మ్యాచుల్లో 7 లీగ్ మ్యాచ్‌లు కాగా.. ప్లేఆఫ్స్ మ్యాచ్‌లు 2 ఉన్నాయి. ఉప్పల్‌లో ఈ ఆదివారం జరిగే తొలి మ్యాచ్‌లో హోమ్ టీమ్ సన్‌రైజర్స్.. రాజస్థాన్ రాయల్స్‌తో తలపడుతుంది. తొలి మ్యాచ్ మధ్యాహ్నం ప్రారంభమవుతుండగా.. హైదరాబాద్‌లో జరిగే మిగిలిన మ్యాచ్‌లన్నీ రాత్రి 7.30 గంటలకు స్టార్టవుతాయి.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967